www.andhrajyothy.com viziayanagaram


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 విజయనగరం

బుధవారం 23 ఆగస్టు 2017



మూతపడిన ఎల్.కోట స్టేట్ బ్యాంక్

వార్తలు లోపలి పేజీల్లో

సమ్మె సక్సెస్!

- జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల నిరసన
- మూతపడిన బ్యాంకులు
- నిలిచిన రూ.90కోట్ల లావాదేవీలు

చిగురించిన ఆశ

- నిరుద్యోగ భృతిపై మంత్రివర్గంలో చర్చ?
- సాయం కోసం యువత ఎదురుచూపు
- పేరు నమోదుకు ఉపాధి కార్యాలయానికి బారులు
- జిల్లాలో రిజిస్టరైన నిరుద్యోగులు 88.15 వేల మంది

నిరుద్యోగ భృతి.. నిరుద్యోగుల్లో ఇప్పుడు హాట్ టాపిక్. గ్రామాల్లో రచ్చబండల వద్ద విన్నా.. గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులను పలకరించినా.. ఉపాధి కార్యాలయం వద్ద చూసినా అందరూ దీని గురించే మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీకి ఇటీవల కదలిక తెచ్చే ప్రయత్నం చేయడంతో ఇప్పుడంతా నిరుద్యోగ భృతి వైపు చర్చ మళ్లింది. ఎంత చెల్లిస్తారు? ఎవరికి ఇస్తారు? అని నిరుద్యోగులు ఆరా తీసుకుంటున్నారు. మరోవైపు ఇంతవరకు ఉపాధి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోని వారు కూడా రిజిస్ట్రేషన్ కోసం బారులు తీరుతున్నారు.

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

14లో



ఉపాధి కార్యాలయం బయట బారులు తీరిన నిరుద్యోగులు

పెళ్లి కాదనే..

మనస్తాపంతో దివ్యాంగ యువతి ఆత్మహత్య

(శృంగవరపుకోట రూరల్)

మండలంలోని కాపుసోంపురం గ్రామానికి చెందిన దివ్యాంగ యువతి వల్లంశెట్టి దేవి(20) తనకు వచ్చిన పెళ్లి సంబంధాలు అంగవైకల్యం కారణంగా తప్పిపోతున్నాయనే మానసిక వేదనతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ మారూఫ్ తెలిపిన వివరాలిలా వున్నాయి. కాపుసోంపురంకి చెందిన వల్లంశెట్టి సత్తిబాబు, త్రినాథమ్మలకు ముగ్గురు కుమార్తెలు. వీరిలో రెండో కుమార్తె దేవికి పుట్టుకతోనే అంగవైకల్యం. ఆ భావనతో తానెప్పుడూ కనిపించేది కాదు. ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదివేది. టీటీసీ పూర్తిచేసింది. ఖాళీగా ఉండేందుకు ఇష్టపడక విశాఖ డెయిరీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తోంది. పెళ్లి చేయాలని నిర్ణయించిన తల్లిదండ్రులు కొద్దిరోజులుగా ఆమెకు సంబంధాలు - మిగతా 14లో



మృతిచెందిన దేవి

మరో అడుగు

- గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని దక్కించుకున్న ఎయిర్‌పోర్టు అథారిటీ
- పర్యావరణ అనుమతులూ మంజూరు
- విమానాశ్రయం వద్దే 600 ఎకరాల్లో పరిశ్రమల కేంద్రం
- ప్రయోగశాల.. వినోద కార్యక్రమాల ఏర్పాటుకు అనుమతులు

(విజయనగరం - ఆంధ్రజ్యోతి)


భోగాపురం ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించి కీలక అడుగు పడింది. నిర్మాణ బాధ్యతలను ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా దక్కించుకుంది అనేక సంస్థలు పోటీపడినప్పటికీ ఆ సంస్థకే అవకాశం దక్కింది. జీఎంఆర్ కూడా పోటీ పడింది. లాభాల్లో 30.2శాతం వాటాను ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ముందుకొచ్చింది. 21.6 శాతం మాత్రమే ఇస్తామని జీఎంఆర్ చెప్పింది. దీంతో ఈ బిడ్‌ను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని 204 ఎకరాల్లో చేపట్టనున్నారు. 3.8 కిలోమీటర్ల భారీ రన్‌వే ద్వారా అంతర్జాతీయ ఎయిర్‌పోర్టును నిర్మించనున్నారు. భారీ కార్గో - మిగతా 14లో



విమానాశ్రయం ప్రతిపాదిత స్థలం

సవరభాషకు.. ఆదరణ ఏదీ..!

- కనుమరుగవుతున్న గిరిజన భాషలు
- ప్రభుత్వ ప్రోత్సాహం లేదంటున్న గిరిజనులు
- ఆవేదనలో భాషాభిమానులు


కనుమరుగవుతున్న సవర లిపి


'అక్షరబ్రహ్మ'కు పూజలు చేస్తున్న గిరిజనులు

గుమ్మలక్ష్మీపురం : ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వివిధ తెగలకు చెందిన గిరిజనుల మాతృభాష రోజురోజుకు కనుమరుగవుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ భాషను పట్టించుకొనే నాథుడే లేకుండాపోయాడు. దీంతో పాటు వీరి ఆచార వ్యవహారాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని గిరిజన తెగల పెద్దలు ఆందోళన చెందుతున్నారు. ఉత్తరాంధ్రలోని పార్వతీపురం, సీతంపేట, పాడేరు, రంపచోడవరం, ఏజెన్సీ ప్రాంతాల్లో సవర, జాతాపు, గదబ, కొండదొర, బుగత, వాల్మీకి తెలగలకు చెందిన గిరిజనులు నివసిస్తున్నారు. సవర, జాతాపు తెగ గిరిజనులు ఆంధ్రా, ఒడిశాలో ప్రాంతాల్లో ఎక్కువ మంది ఉన్నారు. వేర్వేరు రాష్ట్రాల్లో నివశిస్తున్నా వీరి భాష మాత్రం ఒక్కటే. ఈ తెగకు చెందిన గిరిజనులు సవర భాష మాట్లాడతారు. ఈ భాషకు లిపి కూడా ఉంది. అయితే ఒడిశా రాష్ట్రం మాత్రం సవర లిపిని ప్రోత్సహిస్తూ వాచకాలు తయారీ, ప్రింటింగ్ ప్రెస్‌లు ఏర్పాటు చేసింది. మన రాష్ట్రంలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. సవర తెగ విద్యార్థులకు తెలుగు నేర్పేందుకు ప్రాథమిక స్థాయిలో వాచకాలు మాత్రం తయారు చేశారు.

జాతాపు తెగ పరిస్థితి ఇంతే..

మారుమూల కొండల్లో నివసిస్తున్న జాతాపు తెగ పరిస్థితి కూడా ఇలానే ఉంది. వీరికంటూ ఒక భాష ఉంది. కానీ లిపి లేదు. కొందరు మాత్రమే ఈ భాషలో మాట్లాడుతున్నారు. అలాగే వీరి సంస్కృతి, సంప్రదాయాలు కనుమరగువుతున్నాయి. అంతరించిపోతున్న గిరిజన తెగల భాషలు, లిపిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు కోరుతున్నారు. గత ఏడాది రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రవి ప్రకాష్ 'గిరిజన భాషలు, పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రా యూనివర్సిటీలో మేధావులతో చర్చించారు. ఆ చర్చలు అక్కడితో నిలిచిపోయాయి. ట్రైబుల్ కల్చర్ అండ్ రీసెర్చ్ సెంటర్ రాష్ట్రంలో ఉన్నా ఏ మాత్రం విధులు నిర్వహించడం లేదన్న ఆరోపణలు కూడా గిరిజనుల నుంచి వినిపిస్తున్నాయి. గిరిజన సంక్షేమశాఖ, మైసూర్‌లోని భారతీయ భాషల పరిరక్షణ సంస్థ సంయుక్తంగా గిరిజన తెగల భాషలు, లిపి, సంస్కృతి, సంప్రదాయాలకు కృషి చేయాలని గిరిజనులు కోరుతున్నారు. గిరిజన భాషల పరిరక్షణకు కృషి చేస్తున్న 'అక్షర బ్రహ్మ' (ఒడిశా) వంటి సంస్థలను ప్రోత్సహించాలని గిరిజనులు అంటున్నారు.

ప్రోత్సాహమేది...




ఒడిశా రాష్ట్రంలో సవర లిపిని ప్రోత్సహిస్తున్నారు. గిరిజనుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వివిధ రకాల పుస్తకాలు సవర లిపిలో ముద్రించారు. మన రాష్ట్రంలో ఆ పరిస్థితి కానరావడం లేదు. గిరిజన తెగలు మాట్లాడే భాషలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.

- మండంగి రమణ, సవర తెగ నాయకుడు

కట్టిపడేస్తున్న... ప్రకృతి అందాలు

- ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తున్న తాడికొండ జలపాతం, సిల్వర్ జూబ్లీ పార్క్
- అభివృద్ధికి నోచుకోని పర్యాటక ప్రాంతాలు


తాడికొండ సమీపంలోని జలపాతం

కురుపాం రూరల్ : కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలు ప్రకతి అందాలకు పెట్టింది పేరు. ఈ ప్రాం తాల్లో చూడదగ్గ పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. చుట్టూ ఎత్తైన కొండలు, నాపరాళ్లు, ఏడాది పొడవునా పారే జలపాతాలు, దొంతి కొండలు, పార్కులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పర్యాటకులను సంభ్రమాశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇన్ని ఉన్నా ఈ ప్రాంతం మాత్రం అభివృద్ధికి ఆమడదూరంలలో నిలిచిపోయింది. సరైన వసతులు లేకపోవడంతో రాను రాను పర్యాటకుల సంఖ్య తగ్గిపోతోంది. ప్రభుత్వ పరంగా వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో ప్రకృతి అందాలు వీక్షించే అదృష్టాన్ని ప్రకృతి ప్రేమికులు కోల్పోతున్నారు. ఎగువ తాడికొండలో ఉండే జలపాతం, జారుడు రాయి పర్యాటలకును ఆకర్షిస్తున్నాయి. ప్రధాన రహదారికి అనుకొని ఉన్న ఈ జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సి ఉంది. అలాగే మంగళాపురం జలపాతం, గోర్జిపాడు నాపరాయి, సొబ్బ కొండలు, కింద నుంచి పారే నాగరగెడ్డ అందాలు, మొండెఖల్ సమీపంలోని దొంతికొండలు, కురుపాం సమీపంలోని గుమ్మడిగెడ్డ, వట్టిగెడ్డ రిజర్వాయర్, సిల్వర్ జూబ్లీ పార్క్ ఇలా.. చెప్పుకుంటూ పోతే చాలా ప్రదేశాలు ఉన్నాయి. ప్రకృతి ప్రేమికుల కళ్లకు బంధం వేస్తాయి. అయితే ఏ ఒక్క ప్రాంతాన్నీ పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రయత్నాలు జరగకపోవడం ప్రకృతి ప్రేమికులకు విస్మయపరుస్తోంది. పాలకులు చొరవ చూపి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు.


ప్రకృతి ప్రేమకుల్ని ఆహ్వానిస్తున్న సిల్వర్ జూబ్లీ పార్క్

పొలంలో కలుపు.. దిగుబడికి ముప్పు



సాగులో మొక్కల కన్నా ముందుగానే మొలకెత్తడం... ఎలాంటి విపత్కర పరిస్థితినైనా తట్టుకోని నిలబడడం... ఎక్కువ విత్తనాలను ఉత్పత్తి చేసుకోవడం కలుపు మొక్కల సొంతం. ప్రధాన పంట విత్తనాలు వేసిన నాటి నుంచి పంటకాలంలో కనీసం 40 నుంచి 60 రోజుల వరకు కలుపు నిర్మూలన చేపట్టక పోతే దిగుబడిలో 40 శాతం వరకు నష్టపోవాల్సి వస్తుందని మండల వ్యవసాయాధికారి ఎల్. రాజశేఖర్ అంటున్నారు. ప్రతి రైతు దీనిపై ప్రత్యేక దృష్టిసారిస్తే, అధిక లాభాలు సాధించవచ్చని ఆయన అంటున్నారు. ప్రధాన పంట సాగులో కలుపు నిర్మూలన, జాగ్రత్తలపై ఆంధ్రజ్యోతి అందిస్తున్న కథనం.

- నివారణకు అనేక మార్గాలు
- జాగ్రత్తలు పాటిస్తే అధిక లాభాలు
- వ్యవసాయాధికారుల సలహాలు తప్పనిసరి


మెంటాడ : ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తోంది.. ఇటీవల కురిసిన అరకొర వర్షాలకు పొలాలు దమ్ము పట్టి ఊభాలు వేశారు మన రైతన్నలు. మెట్టు పంటలైన మొక్కజొన్న, అపరాలు, పత్తి వంటి వివిధ రకాల పంటలు కూడా శాఖీయ దశలోనే ఉన్నాయి. ఏ పంటైనా అధిక దిగుబడి సాధించాలంటే సాగులోని అవరోధకాలను అధిగమించాలి. ఇవి మూడు రకాలు. కలుపు మొక్కల బెడద, తెగుళ్లు, హానికర పురుగులు. దీనిలో ప్రధానంగా కలుపు వల్ల కలిగే నష్టం ఒకప్పుడు 33శాతం, అయితే ఇప్పుడు అది 40శాతానికి పెరిగిందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

వరి...

మన రాష్ట్రంలో ప్రధాన పంట వరి. వర్షాలు, కాలువలు, బోర్‌వెల్‌పై ఆధారపడి ఖరీఫ్‌లో వరి సాగు చేస్తుంటారు. వరిని పొడినూరి చేసి వెదజల్లే విధానం, దమ్ముపట్టిన పొలంలో వెదజల్లుట, నాట్లు వేయడం, డ్రమ్‌సీడర్, శ్రీ వరిసాగు పద్ధతిల్లో వరిని సాగు చేసుకోవచ్చు. వెదజల్లడం, డ్రమ్‌సీడర్, శ్రీవరి విధానంలో కలుపు సమస్య అధికంగా ఉంటుంది. విత్తు నాటిన తర్వాత 40 నుంచి 60 రోజుల్లో కనీసం రెండు దఫాల కలుపు తీయాల్సి ఉంటుంది. కూలీ ఖర్చు అధికమవుతున్న ఈ రోజుల్లో అందుబాటులో ఉన్న కలుపు మందులను వినియోగించి కలుపు నిర్మూన చేపట్టవచ్చు. అయితే కలుపు మందు వాడకంలో మాత్రం జాగ్రత్తలు తప్పనిసరి. సరైన మోతాదులో, దశలవారీగా ఈ మందులను వినియోగించాలి.

కలుపు మందులు..

శ్రీవరి పద్ధతి, వరుసలలో వరినాట్లు వేసినట్టయితే కోనోవీడర్ సహాయంతో కలుపు తీసుకోవచ్చు. సంప్రదాయ పద్ధతిలో నాట్లు వేసే వరి పొలానికి ఇది సాధ్యపడదు. కూలీల కొరత అధికంగా ఉండడంతో ప్రత్యామ్నాయంగా కలుపు మందులను వినియోగించవచ్చు. ● పెండిమిథాలిన్ మందును ఎకరాకు 1.2లీటర్లు నాటిని 7,8 రోజుల సమయంలో నీరు పలుచుగా ఉంచి వాడుకోవాలి. ● నాటిన 3-5 రోజుల్లో గడ్డి జాతి మొక్కలు అధికంగా ఉంటే పిటిలాక్లోర్ అరలీటరు లేదా బ్యూటాక్లోర్ 1.5 లీటర్లు 25 కిలోల ఇసుకలో కలిపి చల్లాలి. ఈ సమయంలో పొలంలో నీరు తక్కువగా ఉంచాలి. ● 35-50గ్రా ఆక్సాడయార్జిల్ ముందును 1లీ నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని 25 కిలోల పొడి ఇసుకలో కలిపి చల్లినా మంచి ఫలితం ఉంటుంది. ● గుళికల రూపంలో సమర్థవంతంగా పనిచేసే కలుపు మందులు కూడా లభ్యంగా ఉన్నాయి.


యంత్రంతో కలుపు తీస్తున్న దృశ్యం

మొక్క జొన్నలో..

విత్తిన 2-3 రోజులలోపు అట్రాజిన్ మందు ఎకరానికి 800గ్రా 200లీ టర్ల నీటిలో కలిపి తగినంత తేమ ఉంచి పిచికారి చేస్తే వెడల్పాటి, గడ్డిజాతి కలుపు అరికట్టవచ్చు. ● విత్తిన 30 రోజులు తర్వాత అయితే 2,4 సోడియం సాల్ట్ 500గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితం వస్తుంది. అలాగే మొక్కకి మొక్కకి మధ్య దూరం పెంచి అంతరపంటగా అపరాలు వేసుకుంటే కలుపు సమస్య ఉండదు. భూసారం వృద్ధి చెందడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చు. అలాగే 20-25 రోజుకు టెంబోట్రియాన్ 125 మిల్లీ లీటర్లు తీసుకుని తగినంత నీటిలో కలిపి పిచికారి చేస్తే కలుపును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు.

చెరకులో :

చెరుకులో కలుపు మందులు పిచికారీ చేసేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. లేదంటే మనకు హాని కలిగే ప్రమాదం ఉంది. నాటిన నుంచి 90 రోజుల వరకు మొక్కలకు కలుపు బెడద ఉండకుండా జాగ్రత్త వహించాలి. మొక్కల నాటిన వెంటనే అట్రాజిన్ ఎకరానికి 2కిలోల చొప్పున లేదా మెట్రిబుజిన్ 600గ్రాములు మందను 450లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ● వెడల్పాటి కలపు ఎక్కువగా ఉంటే 2,4 డి-సోడియం సాల్ట్ 2కిలోలు పిచికారీ చేసే మంచి ఫలితం వస్తుంది.

జాగ్రత్తలు :

● పవర్ స్ప్రేయర్‌తో పిచికారీ చేయకూడదు. ● కలుపు మందును ముందు నుంచి వెనుకకు పిచికారి చేసుకుంటూ రావాలి. ● పంటలకు ప్రత్యేకంగా రూపొందించిన కలుపు మందును తగిన సమయంలో మాత్రమే వినియోగించాలి. ● వ్యవసాయాధికారి సూచనలు, సలహాలు పాటించాలి. ● కలపు మందును పురుగు, తెగుళ్ల మందులతో కలిపి పిచికారీ చేయకూడదు. ● పొలంలో తగినంత తేమ ఉండేటట్లు ఎప్పుటికప్పుడు చూసుకోవాలి.

వీడని ఉత్కంఠ

● శిశువుల మార్పుపై సందిగ్ధం
● డీఎన్‌ఏ పరీక్ష కోసం నిరీక్షణ
● ఆ ఆసుపత్రిపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు

విజయనగరం రింగురోడ్డు: ఉత్కంఠ వీడలేదు.. విజయనగరం పట్టణంలోని కాంప్లెక్స్ పక్కన వున్న ప్రైవేటు ఆసుపత్రి (పీవీఆర్)లో శిశువుల మార్పుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. సోమవారం ఆసుపత్రిలో అరగంట తేడాలో ఇద్దరు మహిళలకు పుట్టిన శిశువులను ఒకరికి బదులు మరొకరికి అప్పగించడం.. 13 గంటలు తరువాత డాక్టరు గుర్తించి ఈ బిడ్డ మీది కాదు.. వేరేవారికి పుట్టినది.. మార్చుకోమని సలహా ఇవ్వడంతో కథ అడ్డం తిరిగింది.. ఆ బిడ్డను అప్పగించేందుకు ఆ తండ్రి ససేమిరా అన్నాడు.. అవతలి వ్యక్తి కూడా అభ్యంతరం వ్యక్తం చేశాడు.. దీంతో ఈ నోట.. ఆ నోటా.. ఊరంతా ప్రచారం సాగింది. వివాదం పెరిగి పెద్దదైంది.. జిల్లా వైద్యాధికారుల దృష్టికి వెళ్లింది.. దీంతో జిల్లా ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు.. వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పూనంమాలకొండయ్య దృష్టికి సమస్య వెళ్లింది.. దీంతో ఆసుపత్రి సిబ్బంది ఇరకాటంలో పడ్డారు.. మరోవైపు ప్రైవేటు ఆసుపత్రుల సంఘం కూడా రంగంలోకి దిగింది. తప్పెవరిదో తేల్చేందుకు సిద్ధమైంది.. అయితే ఈ ఆసుపత్రిపై గతంలో కూడా కొన్ని ఆరోపణలు వచ్చాయి.. అవసరం వున్నా, లేకున్నా, సీజేరియన్ చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.. వేల కొలదీ ఫీజులు చెల్లించినా.. అక్కడ బాలింతలు, గర్భిణిలకు నిర్లక్ష్య సమాధానమే లభిస్తుంది.. సరే ఇదంతా ఒక ఎత్తైతే, తాజాగా జరిగిన సంఘటన పీవీఆర్ ఆసుపత్రి సిబ్బందిని గుక్క తిప్పుకోకుండా చేస్తున్నాయి..



ఆసుపత్రిలో విచారిస్తున్న డీఎంహెచ్‌వో పద్మజ

పీవీఆర్ ఆసుపత్రిలో పూల్‌బాగ్ కాలనీకి చెందిన బొడ్డు అపర్ణ లక్ష్మీ అనే గర్భిణి ఈ నెల 19న ప్రసవం కోసం చేరారు. అదే విధంగా విజయనగరం మండలం చెల్లూరు ప్రాంతానికి చెందిన మాధురి అనే గర్భిణి కూడా ఇదే ఆసుపత్రిలో చేరారు. ఈ నెల 20 మధ్యాహ్నం 12.40 గంటలకు మాధురికి ఆపరేషన్ చేయగా ఆడపిల్లకు జన్మనిచ్చింది. 12.55 గంటలకు అపర్ణకు శిశువు పుట్టినట్టు ట్యాగ్ వేసి అపర్ణ తల్లిదండ్రులు, బంధువులకు అప్పగించారు. అలాగే 1.15 గంటలకు అపర్ణకు సీజేరియ న్ చేయగా, ఆమెకు ఆడపిల్ల జన్మించింది. 1.30 గంటల ప్రాంతంలో ఆ శిశువును మాధురి బంధువులకు అప్పగించారు. అ యితే, మాధురి భర్తకు అనుమానం కలిగి ముందు తన భార్యకు సిజేరియన్ చేశారు. ముందు వాళ్లకు ఎలా శిశువును ఇచ్చార ని డాక్టర్లను ప్రశ్నించారు. అనుమానం వ చ్చిన వైద్య సిబ్బంది సీసీ పుటేజీ పరిశీలించి రాత్రి రెండు గంటల సమయంలో పొరపాటు జరిగిందని అపర్ణకు వైద్యురాలు సుధాకుమారి చెప్పి శిశువులను మార్చడానికి ప్రయత్నిస్తుండగా, అమె తరపు బంధువులు అడ్డుకున్నారు. ఈలోగా అపర్ణ భర్త వెంకటేశ్వరరావుకు ఫోన్ ద్వారా తెలిపారు. ఆయన డీఎన్‌ఏ పరీక్ష నిర్ధారణ తరువాత శిశువులను మార్చాలని వైద్యురాలికి స్పష్టం చేశారు. విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖకు, డీఎంఎచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. వెంటనే డీఎంహెచ్‌వో సి.పద్మజ హుటాహుటీన ఆసుపత్రికి వచ్చి విచారణ జరిపారు. అపర్ణ భర్త డిమాండ్ మేరకు డీఎన్‌ఏ పరీక్ష నిర్వహించి, ఎవరి బిడ్డ వారికి అందజేస్తామని ఆమె స్పష్టం చేశారు.



డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించాల్సిన శిశువులు

తేలని ముఠా కార్మికుల సమస్య

సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరిక

కొత్తవలస: కొత్తవలసలో ముఠాకార్మికులకు, కొత్తవలస వర్తక సంఘానికి మధ్య జరిగిన చర్చలు అర్థంతరంగానే ముగిశాయి. తమ సమస్యలు పరిష్కారించాలంటూ ముఠాకార్మికులు, తీర్చలేమని వర్తక సంఘం ప్రకటించారు. కొత్తవలసలో ముఠాకార్మికులు వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. చర్చలు విఫలం కావడంతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీంతో కొత్తవలస వ్యాపార సముదాయాలకు వచ్చే లోడింగ్, అన్‌లోడింగ్ పనులను వర్తకులే చేసుకుంటున్నారు. బిల్డర్ ముర్యాకి వెంకట అప్పారావు (నాని) ఆధ్వర్యంలో కొత్తవలస వర్తక సంఘం, ముఠాకార్మికుల మధ్య సోమవారం ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు చర్చలు జరిగినా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఇస్తున్న పీసు రేటును 90 శాతం పెంచాలన్న ముఠాకార్మికుల డిమాండ్‌ను వర్తక సంఘం తోసి పుచ్చింది. కనీసం 60 శాతమైనా పెంచాలన్నా అంగీకరించలేదు. 2016 నుంచి అమలు చేయాలన్న డిమాండ్‌కు అర్థం లేదన్నారు. ఏడాదిగా ఏయే దుకాణాలకు ఏయే సరుకులు ఎంతెంత వచ్చాయి? వాటికి సంబంధించి ధరలు కట్టి ఇవ్వాలంటే జరిగే పని కాదని వర్తకసంఘం తెలిపింది. పీసు రేటును పెంచగలం తప్ప ముఠాకార్మికుల డిమాండ్ ప్రకారం చేయలేమని చేతులు ఎత్తేశారు. దీంతో మంగళవారం నుంచి ఒక దుకాణం వద్ద సరుకులు వేరే దుకాణ యజమానులు వచ్చి లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేస్తే అడ్డుకుంటామని ముఠాకార్మికులు హెచ్చరించారు. ముఠాకార్మికుల దౌర్జన్యం రోజురోజుకు ఎక్కువవుతోందని వర్తక సంఘం ఆరోపిస్తోంది. ఈచర్చల్లో సీఐటీయు నాయకులు డేగల అప్పలరాజు, వర్తక సంఘం అధ్యక్షుడు ముర్యాకి సన్యాశిరావు(తాత) పాల్గొన్నారు.

బాలింత మృతిపై ఏజేసీ దర్యాప్తు



దర్యాప్తు చేస్తున్న ఏజేసీ, తదితరులు

కురుపాం: ఇటీవల దండుసూర గ్రామానికి చెందిన బాలింత తోయక అనసూయ మృతిపై జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావు దర్యాప్తు నిర్వహించారు. మంగళవారం కురుపాం సీహెచ్‌సీ లో డీఎంహెచ్‌వో పద్మజ, డాక్టర్ జి.ఉషశ్రీ, పార్వతీపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.నాగభూషణరావు దర్యాప్తు నిర్వహించారు. జూలై 24న కురుపాం మండలం దండుసూరకి చెందిన అనసూయ సకాలంలో 108 అంబులెన్స్ రాకపోవడం, వైద్య సేవలు సక్రమంగా అందక మగబిడ్డను జన్మనిచ్చి అపస్మారక స్థితికి చేరడంతో కురుపాం ఆసుపత్రి వైద్యులు పార్వతీపురం ఆసుపత్రికి రిఫర్ చేసి అంబులెన్స్ ఎక్కించిన వెంటనే మృతి చెందిందన్నారు. దీనిపై అధికారులు స్పందించి 108 సిబ్బందిని సస్పెండ్ చేశారు. ఈ కేసును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సుమోటోగా స్వీకరించింది. అనసూయ భర్త తోయక కృష్ణ, ఆశావర్కర్ తోయక మంగమ్మ, మాదలంగి పీహెచ్‌సీ వైద్యాధికారి రాఘవేంద్రరావు, చినమేరంగి సీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్, 108 సిబ్బంది, అంగన్‌వాడీ, ఏఎన్‌ఎంలను విచారించారు. ఈ సందర్భంగా ఏజేసీ మాట్లాడుతూ కొంతవరకు 108 సిబ్బంది తప్పున్నా వైద్య సేవలపరంగా ఎందుకు ఇలా జరిగిందన్న విషయాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎంఎం రవికుమార్‌రెడ్డి, సీహెచ్‌సీ వైద్యాధికారి గౌరీశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరెండర్


కలెక్టరేట్: నెల్లిమర్ల ఏపీ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ జీవీ రమాదేవిని సంస్థకు సరెండర్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎ.నీలిమ ఇటీవల జర్వంతో మృతి చెందింది. దీనిపై విచారించిన కలెక్టర్ ప్రిన్సిపాల్‌ను సరెండర్ చేశారని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జిల్లా కో ఆర్డినేటర్ బి.చంద్రవతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇన్‌చార్జి బాధ్యతలను పాఠశాల సివిక్స్ లెక్చరర్ శ్రీదేవికి అప్పగిస్తూ ఆదేశాలిచ్చారన్నారు. పాఠశాలలో పార్ట్ టైం ఆరోగ్య పర్యవేక్షకురాలు, హౌస్ టీచర్‌గా పని చేస్తున్న విష్ణుప్రియను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

చీటింగ్ కేసులో ఒకరికి ఏడాది జైలు

విజయనగరం క్రైం: పట్టణంలోని టూటౌన్ పరిధిలో చీటింగ్ కేస్‌కు పాల్పడిన వ్యక్తికి మంగళవారం ఏడాది జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని టూటౌన్ ఎస్‌ఐ అశోక్ కుమార్ విలేఖరులకు తెలిపారు. గౌడవీధికి చెందిన రొంగలి ముత్యాలరావు దాసన్నపేట నాగవంశపువీధికి చెందిన ఎల్.సూర్యనారాయణ వద్ద అవసరాల నిమిత్తం రూ.50 వేలు తీసుకుని తిరిగి చెల్లించకుండా మోసగించాడని, ఎల్.సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2015లో కేసు నమోదయిందని తెలిపారు. అప్పటి ఎస్‌ఐ శ్రీరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి కోర్టులో ప్రవేశపెట్టగా విచారణ అనంత రం రొంగలిరామారావు చీటింగ్‌కు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో మంగళవారం న్యాయమూర్తి ఈ తీర్పును వెలువరించారని ఎస్‌ఐ అశోక్‌కుమార్ తెలిపారు.

చెరువులో పడి బాలుడి దుర్మరణం

జియ్యమ్మవలస: తుంబలి పంచాయతీ గంగమ్మపేట చెందిన ఆవాల రామకృష్ణ (14) చెరువులో పడి మృతి చెందాడు. ఇతడి తల్లిదండ్రులు చనిపోవడంతో తాతయాస గంగయ్యతో ఉంటున్నాడు. రామకృష్ణకు ఫిట్స్ ఉంది. మంగళవారం బహిర్భూమికి వెళ్లి ఫిట్స్‌తో చెరువులో పడి చనిపోయాడని తాత తెలిపారు. ఎస్‌ఐ వి.పాపారావు గ్రామానికి చేరుకునే సరికే దహన సంస్కారాలు పూర్తి చేశారు.



రామకృష్ణ మృతదేహం

స్వచ్ఛభారత్‌కు సహకరించండి

పార్వతీపురం టౌన్: స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో బొబ్బిలి తాండ్రపాపారాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయప్రసాద్, కౌన్సిలర్లు బి.సీతారామ్, ఎం.సత్యనారాయణ, కె.వాసుదేవరావు పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న చైర్‌పర్సన్

పట్టణాభివృద్ధిలో భాగస్వాములుకండి

● మున్సిపల్ సమావేశంలో సభ్యుల సూచన

పార్వతీపురం టౌన్: పట్టణాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని బెలగాం ప్రధాన రహదారిలోని ఎస్సీ కార్పొరేషన్ భవనం కూలడానికి సిద్ధంగా ఉందని వెంటనే దారిరి కూల్చి కొత్త భవన నిర్మించాలని 13, 14వ వార్డుల కౌన్సిలర్లు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు చైర్ పర్సన్‌ని కోరారు. దీనికి ఎమ్మెల్యే చిరంజీవులు సమా.


మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

దానమిస్తూ త్వరలోనే ఆ సమస్య పరిష్కారం అవుతుందని సమాధానమిచ్చారు. మున్సిపాల్టీలో కేసుల కోసం లీగల్ లాయర్‌కు వేలకు వేలు ఫీజుల కింద చెల్లించడం సరికాదని 2వ వార్డు కౌన్సిలర్ బార్నాల సీతారాం అన్నారు. అవసరమైన వాటికి నిధులు ఖర్చు చేయకుండా అనవసరమైన వాటికి ఖర్చు చేయడం దారుణమని సీతారాం విమర్శలు గుప్పించారు. ప్రతి నెలా 28వ తేదీన సాధారణ సమావేశాన్ని నిర్వ హించడానికి సభ్యులు తీర్మానించారని, కానీ కొన్ని సమావేశాలను ముందుగానే నిర్వహించడం వెనుక ఆంతర్యమేమిటని 24వ వార్డు కౌన్సిలర్ మంత్రి రవి కుమార్ చైర్‌పర్సన్‌ను ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాలగా జూలై, ఆగస్టు నెలల్లో పట్టణ ప్రజ లంతా బురద నీటిని తాగాల్సి వస్తుందని ప్రతిపక్ష పాలకవర్గ సభ్యులు రవికుమార్, శ్రీనివాసరావు ఆరో పించారు. దీనికి ఎమ్మెల్సీ జగదీష్ జవాబిస్తూ శుద్ధ నీటిని అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్టు చెప్పా రు. మున్సిపల్ అధికారులు ప్రజలకు జవాబు దారీతనాన్ని కలిగి ఉండాలని సభ్యులు కోరారు. మున్సి పల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు సమాధానమిస్తూ ఇక నుంచి ప్రతి విభాగం అధికారి ప్రజలకు జవాబు చెప్పే విధంగా ఉంటారని హామీ ఇచ్చారు. పట్టణాన్ని పచ్చదనం పట్టణంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గ సభ్యులంతా సహకారం అందింజేయాలని చైర్‌పర్సన్ కోరారు.

అరకు ఎంపీపై విమర్శలు

అరకు ఎంపీ కొత్తపల్లి గీత మున్సిపాల్టీకి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం బాధాకరమని మున్సిపల్ వైస్‌చైర్మన్ జయప్రకాష్ నారాయణ, అధికార, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు విమర్శలు గుప్పించారు. ఇంతలో ఎంపీ నియోజకవర్గ ప్రతినిధి, 13వ వార్డు కౌన్సిలర్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికార, ప్రతిపక్ష వైసీపీ పాలకవర్గ సభ్యులు ఎంపీ గీతను విమర్శించే హక్కు లేదన్నారు. దీంతో శ్రీనివాసరావు, అధికార పాలకవర్గ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకానొక సమయంలో కౌన్సిలర్ శ్రీనివాసరావు, కేంద్ర మంత్రి అశోక్‌గజపతితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడంతో ఒక్కసారిగా అధికార పార్టీ సభ్యులు వాదనకు దిగారు. ఎంపీ గీత ద్వారా మున్సిపాల్టీకి నిధులు ఇప్పించగలవా అంటూ అధికార పార్టీ పాలకవర్గ సభ్యులు సవాల్ విసిరారు.

కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్యం

● ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం/టౌన్: కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే బి.చిరంజీవులు చెప్పారు. మంగళవారం ఆసుపత్రిలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలకు 102, 104, 108 వాహనాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. ఆసుపత్రిలో అదనపు గదుల నిర్మాణాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. ఆసుపత్రిలో సియామ్, ఆర్థోపెడిక్, డయాలసిస్, ఐసీయూ, వంటి వైద్య సదుపాయాలను కల్పించినట్టు చెప్పారు. ఇన్‌పేషెంట్‌లకు అత్యవసర వైద్య సేవలను అందించేందుకు వైద్యులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. సోలార్ పద్ధతి ద్వారా గిరిజన గ్రామాలకు తాగునీటి స రఫరా చేస్తున్నట్టు ఎమ్మెల్యే చిరం జీవులు తెలిపారు. పార్వతీపురం మండలంలోని మెల్లికవల సలో రూ. 6 లక్షలు విలువ చేసే సోలార్ సిస్టమ్ ద్వా రా తాగునీటిని త్వరలో అందించనున్నట్టు చెప్పారు. తొక్కుడువలస, దోనిగెడ్డవలస, వెలగవలస, శీకాయ వలస, ఏగిరెడ్డివలస, కొత్తగెంజిగెడ్డ, కొత్త లిడికివలస, కొత్తబుదురువాడ, సామలవలస, కొత్తఅ డారు గ్రామా లకు రూ. 6 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యా యని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దొగ్గ మోహన్, పార్వతీపురం మండల యువజన నాయకులు జాగాన రవిశంకర్, కొమరాడ పీహెచ్‌సీ చైర్మన్ పల్లి శంకరరావు, టీడీపీ నాయకులు మిరియాల ప్రకా శరావు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రోగులకు పండ్లు పంపిణీ

పార్వతీపురం టౌన్: స్థానిక ఆసుపత్రిలో సినీ నటుడు చిరంజీవి జన్మదినాన్ని పురష్కరించుకొని పట్టణ చిరంజీవి అభిమానుల సంఘ నాయకులు మజ్జి కృష్ణమోహన్, రెడ్డి రవికుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమాన సంఘ నాయకులు మాట్లాడుతూ మెగా స్టార్ అభిమానులు సేవా దృక్పథాన్ని అలవరుచుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘ నాయకులు ఆర్.రాంబాబు, జి. కృష్ణ, కె.చంద్రశేఖర్, నానాజీ, వి.వాసు, కె.అప్పన్న, ఆర్.సురేష్ పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం వరకు బుక్ చేసుకున్న కురుపాం మండలం, గరుగుబిల్లి మండలం, పార్వతీపురం మండలం గోపాలపురం, పట్టణ వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయ దలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ --------- జయ జానకీ నాయక
సౌందర్య ------- నేనే రాజు నేనే మంత్రి

ఎక్కడ చెత్త అక్కడే..!

● పట్టణమంతా దుర్వాసన

పార్వతీపురం టౌన్: పట్టణ వీధుల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. మున్సిపాల్టీకి చెందిన 73 మంది ఒప్పంద పారిశుధ్య కార్మికులు సమస్యలు చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లడంతో ఆయా వార్డుల్లో చెత్త, వ్యర్థాలు నిండిపోయాయి. మంగళవారం మున్సిపాల్టీకి చెందిన 42 మంది శాశ్వత పారిశుధ్య కార్మికులు 30 వార్డుల్లో చెత్తను తరలించేందుకు నానా యాతన పడ్డారు. అయినప్పటికీ కొన్ని వార్డుల్లో వ్యర్థాలు తీసే వారు లేకపోయారు. ప్రధాన రహదారితో పాటు వీధుల్లో సోమవారం సాయంత్రం నుంచి చెత్త దుర్వాసన రావడంతో ప్రజలు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మున్సిపాల్టీలోని వైకేఎం, కొత్తబెలగాం, జనశక్తి కాలనీల్లో గత రెండు రోజులగా పారిశుధ్య నిర్వహణ లేకపోవడంతో నివాసితులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒప్పంద కార్మికులు మరో రెండు రోజుల పాటు చలో విజయవాడ కార్యక్రమంలో ఉండడం వల్ల శాశ్వత పారిశుధ్య కార్మికులపై పనిభారం పడడమే కాకుండా మున్సిపల్ ప్రజారోగ్యశాఖ అధికారులకు తలనొప్పిగా మారనుంది.


వీధుల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలు

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన పీవో సతీమణి సుప్రీత

పార్వతీపురం: నర్సిపురంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ సతీమణి సుప్రీత మంగళవారం సందర్శించారు. పిల్లలతో కొంతసేపు సుప్రీత ముచ్చటించారు. పిల్లలతో పాటలు, ఆటలు ఆడుతూ వారికి మంచి మంచి కథలు, జంతువులు, పక్షుల పేర్లు చెబుతూ ఉత్సాహపరిచారు. అలాగే తెలుగు అక్షరాలు, రంగులు, ఆకారాలు, ఆంగ్లంలోని పదాలను పిల్లలతో చెప్పించారు. పిల్లలకు, గర్భిణిలు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో విజయగౌరి పాల్గొన్నారు.



పిల్లలతో ముచ్చటిస్తున్న సుప్రీత

నల్ల బెల్లం ధ్వంసం

పార్వతీపురం టౌన్: సారా తయారీకి ఉపయోగించే 2,268 కేజీల నల్ల బెల్లాన్ని ధ్వంసం చేసినట్టు ఎక్సైజ్ సీఐ ఎస్.వి జయ్‌కుమార్ తెలిపారు. పార్వతీపురం పట్టణ శివారులో రాళ్లగెడ్డ వద్ద మంగళవారం నల్ల బెల్లం బస్తాలను నీటిలో కలిపేసిన అనంతరం సీఐ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వీరఘట్టాం మండలం సందుబడి నుంచి ఒడిశా రాష్ట్రానికి వ్యానులో 2,268 కేజీల నల్ల బెల్లం అక్రమంగా రవాణా అవుతుందన్నారు. గరుగుబిల్లి మండలం ఖడ్గవలస సముదాయం వద్ద వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. బెల్లాన్ని రవాణా చేస్తున్న కురుపాంకు చెందిన పొట్నూరు మధుసూదనరావుతో పాటు వ్యాన్ డ్రైవర్ కె.కృష్ణకుమార్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు చెప్పారు. బెల్లాన్ని రాళ్లగెడ్డలో పారవేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీరంగందొర, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.


గెడ్డలో నల్ల బెల్లాన్ని కలిపేస్తున్న దృశ్యం

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

బలిజిపేట: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారిని రక్షించేందుకు చేయూత ఇద్దామని తహసీల్దార్ బీవీ లక్ష్మి కోరారు. మంగళవారం కార్యాలయంలో సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీలో అందరూ సభ్యులుగా చేరాలని రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సహాయం చేయాలన్నారు. సమావేశంలో సీఎస్‌డీటీ రాజేంద్ర, హెచ్‌డీటీ రమేష్, సిబ్బంది, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పార్వతీపురం టౌన్: పట్టణంలో ఆంజనేయ స్వామి ఆలయంలో సినీనటుడు చిరంజీవి జన్మదినాన్ని పురష్కరించుకొని పట్టణ చిరంజీవి అభిమానులు పూజలు చేశారు. పట్టణ చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు పైలా శ్రీనివాసరావు, నాయకులు ముంగర గంగరాజు, శుభలేక శ్రీను, చందక రవికుమార్‌లు పూజల అనంతరం అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కలను సంరక్షించండి

కొమరాడ: గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా నాటుతున్న మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యురాలు వప్పంగి లావణ్యల అన్నారు. మంగళవారం వెలుగు సిబ్బందితో రేగులపాడు వద్ద రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. వెలుగు ఏపీఎం ఈ. వెంకటకిశోర్ మాట్లాడుతూ ప్రతీ పంచాయతీలో రహదారులకు ఇరువైపులా మంగళవారం నుంచి ఎవెన్యూ ప్లాంటేషన్ చేపడుతున్నట్టు తెలిపారు.

దగ్గర నాట్లు వేసుకోవాలి

మరిపివలస (సీతానగరం): ముదిరిన వరినారుతో నాట్లు దగ్గర దగ్గరగా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం. ఉమామహేశ్వరనాయుడు తెలిపారు. మంగళవారం మరిపివలస, సూరంపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరిన వరినారుతో నాట్లు వేస్తున్న పంట పొలాలను పరిశీలించారు. వరి నారు చివర్లు కత్తిరించాలన్నారు. ఎరువులను పెంచి వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, రైతులు, ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న ఏవో ఉమామహేశ్వరనాయుడు

వినాయక ఉత్సవాలకు సన్నాహాలు

గరుగుబిల్లి: మండలంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు యువత ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా రహదారులకు ఆనుకుని ప్రత్యేక మండపాలు నిర్వహణకు చర్యలు చేపడుతున్నారు. ఆకర్షనీయంగా సన్నాహాలు చేస్తున్నారు. చవితిని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు దృష్టి సారిస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలో మండపాల ని ర్వహణ పనులు ప్రారంభమయ్యాయి.



సిద్ధమవుతున్న మండపం

మిమ్స్‌లో వైద్య శిబిరం

తాడికొండ (గుమ్మలక్ష్మీపురం): తాడికొండలో విజయనగరం మిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మిమ్స్ వైద్య నిపుణులు యశ్వంత్, తదితర వైద్యులు పాల్గొని సుమారు 300 మంది రోగులకు పరీక్షించారు. వీరిలో కొందరు రోగులను గుర్తించి పూర్తిస్థాయి వైద్య సేవల కోసం మిమ్స్‌కు తరలిస్తున్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్య మిత్ర సురేష్ పాల్గొన్నారు.

1300 హెక్టార్లలో వరి నాట్లు

గుమ్మలక్ష్మీపురం: మండలంలో ఈ ఏడాది 1300 హెక్టార్లలో వరి నాట్లు పూర్తయ్యాయని మండల వ్యవసాయాధికారి పి.శంకరరావు తెలిపారు. వారం రోజుల్లో మరో 300 హెక్టార్లలో వరి నాట్లు పడతాయన్నారు. ఈ ఏడాది గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో వర్షపాతం బాగుందన్నారు. మరో 130 హెక్టార్లలో చోడి, జొన్న, పత్తి, తదితర మెట్ట పంటలు వేసినట్టు తెలిపారు. గిరిజన రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంభిస్తూ అధిక దిగుబడులకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఏజెన్సీలో ఎరువుల వాడకం తగ్గుతుందని, సేంద్రి ఎరువుల వాడకంపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కొమరాడ: మండలంలో నాగావళి ఆవల ఉన్న మాదలంగి గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై కొమరాడ ఎస్ఐ దినకర్ దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ దాడుల్లో రూ. 1820 నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ చెప్పారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని సూచించారు.

ప్రైవేటు వ్యక్తులకు బ్యాంకు వాటాలు సహించం

● జాతీయ బ్యాంకుల ఉద్యోగుల ధర్నా ● ప్రభుత్వ విధానాలు ప్రమాదకరం

పార్వతీపురం టౌన్: ప్రభుత్వ రంగంలో బ్యాంకుల వాటాలను అప్పనంగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడితే ఊరుకొనేది లేదని ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘ లోకల్ కార్యదర్శి కె.రామారావు హెచ్చరించారు. ఇప్పటికే బ్యాంకుల విధానాల్లో మార్పులు తేవడంతో ఖాతదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మధ్య తరగతి ఖాతాదారులపై ఈ మధ్య కాలంలో వివిధ రకాలుగా చార్జీలు వసూలు చేయడం వారు పడుతున్న కష్టాలు కేంద్ర ప్రభుత్వానికి తెలియడం లేదన్నారు. బ్యాంకుల విలీనంతో ఉద్యోగులే కాక, ఖాతాదారులు నానా పాట్లు పడుతున్నారన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను సంరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వమే కూల్చేందుకు ప్రయత్నించడం అన్యాయమన్నారు. బ్యాంకింగ్ రంగం లేకపోతే నేడు ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని గుర్తుంచుకోవాలన్నారు. బ్యాంకులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించకపోతే భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్‌బీఐ ప్రధానశాఖ నుంచి బెలగాం గెడ్డవీధి వరకు, అక్కడ నుంచి పాతబస్టాండ్ వరకు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకరంగా నినాదాలు చేస్తూ మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు ఆర్.శ్రీనివాసరావు, వై.పరమేశ్వరరావు, హిందుకుమార్, వంశీ నారాయణ, కిరణ్‌కుమార్, టి.జోజి పాల్గొన్నారు.



ఎస్‌బీఐ ప్రధానశాఖ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

స్తంభించిన లావాదేవీలు

బ్యాంకు ఉద్యోగుల గేటు ధర్నా వల్ల పట్టణంలోని ఎస్‌బీఐ ప్రధానశాఖతో పాటు ఎస్‌బీఐ (ఏడీబీ), ఎస్‌బీఐ (బజార్ బ్రాంచ్), కెనరా బ్యాంకు, తదితర బ్యాంకులు మూత పడడంతో సుమారు కోటి రూపాయల వరకు లావాదేవీలో స్తంభించాయి. డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పార్వతీపురంతో పాటు వివిధ మండలాల్లో ఉన్న ఎస్‌బీఐ, కెనరాబ్యాంకు తదితర బ్యాంకుల ఉద్యోగులు గేటు ధర్నాలు చేయడంతో ఖాతాదారులకు ఇబ్బందులు తప్పలేదు.

ఆధ్యాత్మిక మార్గమే జీవితానికి సాఫల్యం

● శారదా పీఠాధిపతి అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ

పార్వతీపురం టౌన్: ఆధ్యాత్మిక మార్గమే.. ప్రతి ఒక్కరి జీవన మార్గం కావాలని శ్రీకాకుళం జిల్లా పాలఖండ్యాం శారదా పీఠాధిపతి అంపోలు రుద్రకో టేశ్వరశర్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీసర్వ మంగళాదేవి పీఠం ప్రాంగణంలో హోమ స హస్ర చండీయాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహస్ర చండీ యాగం నిర్వహకులు బ్రహ్మశ్రీ ముర పాక కాళిదాసుశర్మ, యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డి మంగళ వాయిద్యాలతో రుద్రకోటేశర్మకు స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా కోటేశ్వరశర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో హోమ సహస్ర చండీ యాగం నిర్వ హించడం మన ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. అ నంతరం అమ్మవారి అభిషేకాలు, సహస్ర నామార్చ నలు, చండీ సప్తసతీ పారాయణాలు, అరుణ, సౌర, త్రిచ పూర్వక సూర్య నమస్కారాల్లో శర్మ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సుదర్శన పారాయణా లు, శ్రీచక్రనవావరణార్చనలు, సాయంత్రం నుంచి సహస్ర లింగార్చన, శతరుద్రీయం హోమాలు, అష్టదిగ్బలి, నీరాజన మంత్ర పుష్పాలు రుత్వికులు నిర్వహించారు. శ్రీసర్వమంగళాదేవి పీఠాధిపతి కాళిదాసుశర్మ, యజ్ఞకర్త రాజీవ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు రుద్ర కోటేశ్వరశర్మతో పాటు ప్రముఖ వేదగణిత పండితులు నేరేళ్ల నారాయణమూర్తిని దుశ్శాలువలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.



రుద్రకోటేశ్వరశర్మ, నారాయణమూర్తిలను సన్మానిస్తున్న కాళిదాసుశర్మ

విద్యుదాఘాతానికి ఎద్దు మృతి

బలిజిపేట: చిలకలపల్లిలో మంగళవారం పొలంలో దమ్ము చేస్తుండగా విద్యుదాఘాతానికి ఎద్దు మృతిచెందింది. గ్రామానికి చెందిన సంకు వెంకటరమణ పొలంలో దమ్ము చేస్తుండగా పొలంలో ఉన్న విద్యుత్ స్తంభం స్టేవైర్‌కు విద్యుత్ సరఫరా అయి ఎద్దుకు తగిలింది. దీంతో అక్కడక్కడే ఎద్దు మరణించింది. రూ. 53 వేలతో ఎద్దుల జత కొనుగోలు చేశానని వెంకటరమణ లబోదిబోమంటున్నాడు. విద్యుత్ సరఫరా స్టేవైర్‌కు అవుతుందని గతంలో విద్యుత్ సిబ్బందికి తెలిపిన నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రమాదం సంభవించిందని ఆరోపించారు.



విద్యుత్ షాక్‌తో మృతిచెందిన ఎద్దు

ఫ్లైఓవర్ నిర్మాణానికి సహకరించండి

పార్వతీపురం టౌన్: పట్టణంలోని బైపాస్ రహదారి నుంచి కొత్తవలస శివారు వరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్‌కిఅందరి సహకారం అవసరమని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని వ్యాపార వర్గాలు, కార్మిక వర్గాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం ఫ్లైఓవర్‌తో పాటు ప్రారంభమైన సీతానగరం, బొబ్బిలి ఫ్లైఓవర్లు పూర్తయి రెండేళ్లు కావస్తుందన్నారు. ఈ ఫ్లైఓవర్ పూర్తి చేసుకోవడానికి కొన్ని సాంకేతిక కారణాలు అడ్డంకిగా నిలిచాయన్నారు. ఇప్పటికి అడ్డంకులు తొలగాయన్నారు. ఇక నుంచి బెలగాం గెడ్డవీధి నుంచి రాయగడ రహదారి శివారు వరకు ప్రధాన రహదారిలో అన్ని వాహనాలు రాకపోకలు సాగిస్తాయని అందుకు చిరువ్యాపారులు సహకరించాలన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులు, వ్యాపారులు, చిల్లర వ్యాపారులు అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ డి.శ్రీదేవి, వైస్‌ఛైర్మన్ బి.జయప్రకాష్ నారాయణ, కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, తహసీల్దార్ రఫీ, సీఐ రాంబాబు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

గుమ్మలక్ష్మీపురం: జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్స నిర్వహించారు. ఈ సదస్సులో ప్రకృతి వైపరిత్యాలు, రహదారి ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రథమ చికిత్స తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సమన్వయకర్త సుధాకర్, యువజన సంక్షేమశాఖ క్షేత్ర కో ఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఒడిశా

మాధవకుముందాన్‌కు ఘన నివాళి

రాయగడ: రాయగడ వ్యాపారుల సంఘ అధ్యక్షుడు, దివంగత మాధవరావు కుముందాన్‌కు కళింగవైశ్య సంఘ ఆధ్వర్యం లో ఘన నివాళులర్పించారు. శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందిన విషయం విదితమే. ఈసందర్భంగా రాయగడ కళింగవైశ్య సంఘ ఆధ్వర్యంలో మంగళవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. మాధవ రావు మృతి వ్యాపారులకు తీరని లోటని వక్తలు కొనియాడారు. వైశ్యసంఘ అధ్యక్షుడు ఇప్పిలి సన్యాసిరాజు అధ్యక్షతన జరిగిన సంతాపసభలో కార్యదర్శి కింతలిరాజు, కన్వీనర్ వెంకట్రావ్(గురుస్వామి)కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కార్యక్రమం ప్రారంభం


మాట్లాడుతున్న రస్మిరంజిన్ బారిక్

పర్లాకిమిడి: పర్లాకిమిడిలోని ఆంధ్రా బ్యాంకు శిక్షణ కేంద్రంలో ఒడిశా ఆదివాసీ పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రొగ్రాం మేనేజర్ రస్మిరంజిన్‌బారిక్ మాట్లాడుతూ గజపతి జిల్లాలో సెరంగో ప్రాంతంలో 3,200 కుటుంబాలకు, చంద్రగిరి ప్రాంతంలో 4,500 కుటుంబాలకు మొదటిదశలో అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12 జిల్లాల్లో ఈ పథకం అమలుచేస్తుండగా, ఇందులో గజపతి జిల్లా ఒకటన్నారు. ఎనిమిదేళ్లపాటు ఈ పథకం కొనసాగుతుందని, ఏడాదికోసారి రాష్ట్రానికి రూ.100 కోట్లు మంజూరవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు ప్రశాంత్‌కుమార్‌దాస్, రవీంద్రలెంక, ప్రశాంత్‌కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

పర్లాకిమిడిలో న్యాయవాదులకు శిక్షణ

పర్లాకిమిడి: స్థానిక జిల్లా జడ్జి కోర్టులో రిమేండ్ అడ్వకేట్స్ సాధికరణ తరుపున జిల్లా లీగల్ సర్వీసు ఆధ్వర్యంలో న్యాయవాదులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా గజపతి జిల్లా జడ్జి దుర్గాశంకర్‌మిశ్రో వివిధ చట్టాలు, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌పై వివరించారు. జిల్లా న్యాయసలహాకార్యదర్శి ప్రగ్యోతిరౌతో, రిజిస్ట్రార్ సర్వేశ్వరదాస్, అదనపు జిల్లా జడ్జి వేణుధరపాత్రో న్యాయవాదుల కర్తవ్యాలపై తెలియజేశారు.

మూతపడిన బ్యాంకులు

● సమ్మెతో ఖాతాదారులకు అవస్థలు
● స్తంభించిన లావాదేవీలు


రాయగడలో నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

రాయగడ/పర్లాకిమిడి: ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, సమస్యలు పరిష్కరించడంతోపాటు బ్యాంకుల విలీనం, సంస్కరణలకు వ్యతిరేంగా మంగళవారం దేశ వ్యాప్తంగా ఆల్‌ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్, నేషనల్ ఆర్గనైజర్స్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ పిలుపు మేరకు రాయగడ, గజపతి జిల్లాలో సమ్మె వల్ల గుమ్మా, మోహన తదితర సమితుల్లో కూడా బ్యాంకులు మూతపడ్డాయి. దీంతో ప్రభుత్వరంగ బ్యాంకుల ఖాతాదారులు అవస్థలకు గురయ్యారు. సమ్మె వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు లావాదేవీలు స్తంభించిపో యాయి. రాయగడలో భారతీయస్టేట్‌బ్యాంకు ప్రధాన మార్గం వద్ద పలుబ్యాంకుల ఉద్యోగులు నిరసన తెలిపారు. సమ్మెలో యాక్సిస్, హెచ్‌డీ ఎఫ్‌సీ, ఐసీఐసీఐ తదితర ప్రైవేటు బ్యాంకులు పాల్గొనలేదు. ఈసందర్భంగా బ్యాంకు ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరేలా చేస్తున్న బ్యాంకుల విలీనాన్ని మానుకోవాలని డిమాండ్‌చేశారు.

యువతకు గోపినాథ రచనలు ఆదర్శం


మాట్లాడుతున్న రమేష్‌చంద్రమాలిక్

పర్లాకిమిడి: పండిత గోపినాథ రచనలు ఎంతో మాధుర్యమైనవని,అవి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రముఖసాహితీవేత్త రమేష్చంద్రమాలిక్ తెలిపారు. పర్లాకిమి డిలోని ఉత్కళహితోసిని సమాజ్ భవనంలో జరిగిన గోపినాథనంద జయంతిలో మాట్లాడుతూ ఒడిశా సాహిత్యంలో భాష, వ్యాకరణం వంటి అంశాలపై తనదైన శైలిలో ఆయన రచన సాగిందని తెలిపారు. పండిత గోపినాథనందొ రచనలే కాకుండా నాటకరచయితగా రాణించారన్నారు. కార్యక్రమంలో పూర్ణచంద్రమహాపాత్రో, కులమణి, బలరామ్‌మజ్జి తదితరులు పాల్గొన్నారు.

20 మంది దంపతులకు వైద్య పరీక్షలు

పర్లాకిమిడి: పర్లాకిమిడిలోని రవి నర్సింగ్‌హోంలో 20మంది దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సంతానం లేని దంపతులకు అత్యున్నత చికిత్స విధానంలో భువనేశ్వర్‌కు చెందిన సంతాన సాఫల్యం కేంద్రం సౌజన్యంతో మంగళవారం వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపికతేయన్‌పాడి రోగులకు సంతాన సాఫల్యంపై పలు సూచనలు చేశారు. శిబిరంలో డాక్టర్ కనానికపండా, డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ ఆర్‌ఆర్ రవి పాల్గొన్నారు.

గుసానిలో చిరంజీవి జన్మదినం

పర్లాకిమిడి: గజపతి జిల్లాలో చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని మంగళవారం అభిమానులు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుసాని సమితి కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిపారు. రోగులకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేపశారు. కాశీనగర్, పర్లాకిమిడిలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

గంజాయి స్వాధీనం

పర్లాకిమిడి: అడవ పోలీసుస్టేషన్ సమీపంలో బరంపురం వైపు వెళ్తున్న ఓ బస్సును పోలీసులు తనిఖీలు నిర్వహించి 21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో గం జాయి రవాణా జోరుగా జరుగుతుండడంతో జిల్లా అంతటా పోలీసులు నిఘా పెంచారు.

'ఉపాధి' రికార్డులను పక్కాగా నిర్వహించండి

● పనుల వివరాలను ఎంబుక్‌లలో నమోదు చేయండి
● ఏపీడీలు జాబ్‌చార్టు ప్రకారం విధులు చేపట్టాలి
● పనుల వద్ద డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయండి
● కలెక్టర్ వివేక్‌యాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం కలెక్టరేట్: జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న పనులు రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఉపాధి హామీ ఏపీడీలు, ఏపీవోలు, క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులు, ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్‌లను జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జాతీయ ఉపాధి హామీ కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి ఉపాధి హామీ పనులు కింద చేపట్టిన రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నదని తెలిపారు. ఈమేరకు జిల్లా, మండల, గ్రామ పంచాయతీ స్థాయిల్లో సంబంధిత అధికారులు రికార్డులను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు చెల్లించే వేతనాల రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో వివిధ పనులు కింద చేపట్టిన ఉపాధి హామీ పనులను ఖర్చుల వివరాలు తదితర అంశాలను ధ్రువీకరణతో ఎంబుక్‌ల్లో నమోదు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంతో చేపట్టిన పనులు వద్ద డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులను జియో ట్యాగింగ్, ఆన్‌లైన్‌లో పనులు అప్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ ఏపీడీలకు జాబ్ చార్టుపై అవగాహన లేనందున కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్వామా పీడీ జాబ్‌చార్టును వీరికి కమ్యూనికేట్ చేయాలని, జాబ్‌చార్టు ప్రకారం విధులు నిర్వహించాలని ఏపీడీలను ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు తెర్లాం, సీతానగరం, బలిజపేట, మెరకముడిదాం, మండలాలల్లో సగటు వేతనం తక్కువ ఉండడంపై ఆయన ఆరా తీశారు. పంట సంజీవని, ఫారంపండ్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, వ్యక్తిగత మరుగుదొడ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, క్రీడా స్థలాలు, శ్మశాన వాటికలు తదితర ఉపాధి హామీ పనులను నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై కలెక్టర్ మండలాలవారీగా సమీక్షించారు. ఉపాధి హామీ పథకం కింద మరుగుదొడ్ల నిర్మాణానికి అడ్వాన్సులు తీసుకుని పనులు చేపట్టని సంస్థలు, ఏజెన్సీలకు నోటీసులు జారీ చేసి, పోలీసులకు ఫిర్యాదు చేసి, క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఏపీడీలు, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, ఎఫ్‌టీవోలు, క్షేత్రసహాయకులు, ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్‌లు, ఉపాధి హామీ, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన అధికారులు

పంచాయతీకి అందుబాటులో ఉండే
ఈవోనే నియమించండి

● నిరసన తెలియజేసిన ధర్మవరం ప్రజలు


పంచాయతీ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న ప్రజలు

శృంగవరపుకోట రూరల్: ధర్మవరం పంచాయతీ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే పంచాయతీ ఈవోను నియమించాలని కోరుతూ గ్రామస్థులు మంగళవారం పంచాయతీ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ తమ పంచాయతీకి అధికారులు ఎవరినో ఇన్‌చార్జిగా నియమించారని చెప్పడం తప్ప.. తాము ఏనాడు ఈ ఈవోను చూడలేదన్నారు. కనీసం తమకు అవసరమైన ధ్రువ పత్రాలు అందక ప్రతినిత్యం ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మండలంలో రెండో మేజర్ పంచాయతీని పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని వాపోయారు. పంచా యతీలో పారిశుధ్యం లోపించిందని, గతంలో ఒకసారి అతిసారం ప్రబలి పలువురు మరణించారని మరోసారి ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా చూడాలని వేడుకున్నారు. ఇక్కడకు ఈవోగా వస్తున్న ఆయన తమ పట్ల సక్రమంగా వ్యవహరించడం లేదని పలువురు వాపోయారు. గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్న వ్యక్తినే నియమించాలని కోరారు.

పార్కింగ్ చేసిన లారీ అపహరణ

విజయనగరం క్రైం: పట్టణ శివారు ప్రాంతం విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరుణా జ్యూట్‌మిల్ వద్ద సోమవారం రాత్రి పార్కింగ్ చేసి ఉన్న లారీ అపహరణకు గురైనట్లు రూరల్ ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. బ్యాంక్ కాలనీకి చెందిన లారీడ్రైవర్ సిదావతం శంకరరెడ్డి సోమవారం సాయంత్రం 5.30 గంటల సమయంలో అరుణాజ్యూట్ మిల్ వద్ద లారీ పార్కింగ్ చేసి ఇంటికి వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం వచ్చి చూడగా పార్కింగ్ చేసిన స్థలంలో లారీ కనిపించలేదు. దీంతో వెంటనే రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

సర్జరీలు సీహెచ్‌సీలోనే చేయండి

● చినమేరంగి వైద్య సిబ్బందికి డీసీహెచ్‌ఎస్ ఉషశ్రీ ఆదేశం



వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఉషశ్రీ

చినమేరంగి (జియ్యమ్మవలస): సకల సదుపాయాలు ఉన్నాయి. సర్జరీలన్నీ ఇక్కడే నిర్వహించాలని చినమేరంగి సీహెచ్‌సీ సిబ్బందికి జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ జి.ఉషశ్రీ ఆదేశించారు. మంగళవారం ఆమె ఈ సీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేశారు. ఐపీ బిల్డింగ్ ప్రారంభం అనంతరం, ఏ గదిలో ఏవీ ఏర్పాటు చేశారో పరిశీలించారు. సూచనలు, సలహాలు, ఇస్తూ విధిగా అమలు చేయాలని వైద్యాధికారులు సీహెచ్ కమలకుమారి, టి.శ్రీకాంత్, అనీస్‌షల్మాలకు ఆదేశించారు. ఆసుపత్రి మధ్యలోని ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రదేశంలో ప్రతి శనివారం క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించాలని సూచించారు. కొత్తగా ఈ సీహెచ్‌సీకి నలుగురు స్టాఫ్‌నర్సులను నియమించామని, సిబ్బంది కొరత క్రమేపీ పోతుందన్నారు. చిన్న పిల్లల డాక్టర్ నియామకానికి ప్రతిపాదన ఉందని, కలెక్టర్ అనుమతి రాగానే నియమిస్తామని తెలిపారు. ఐవీ, యాంటీ బయోటిక్స్ ఇన్‌పేషెంట్లకు మాత్రమే ఇవ్వాలని, వేరొకరికి ఇవ్వొద్దని స్పష్టం చేశారు. హెచ్‌డీఎస్, అన్‌టైడ్ ఫండ్ ఉంటే త్వరగా ఆక్సిజన్ సిలిండర్లు కొనాలని డాక్టర్ శ్రీకాంత్‌కు ఆదేశించారు.

ఆరోగ్యమిత్ర ఉద్యోగి కాడా..?

బయోమెట్రిక్ వేసేందుకు కంప్యూటర్ గదికి వచ్చిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఉషశ్రీ నెట్ పనిచేయకపోవడంతో కొంత అసహనానికి లోనయ్యారు. హాజరుపట్టిక తెప్పించి పరిశీలించారు. ఆరోగ్యమిత్ర దివాకర్ పేరు లేకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అతడు ఇక్కడి ఉద్యోగి కాడా? అని వైద్యాధికారి శ్రీకాంత్‌ను నిలదీశారు. వెంటనే హాజరు వేయాలని, అవసరమైతే తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.నాగభూషణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్సిటీ బాధిత రైతులకు త్వరలో ఇళ్ల పట్టాలు

●ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస రూరల్: గిరిజన యూనివర్సిటీకి భూములు కోల్పోయిన తమ్మన్నమెరక, జోడిమెరక, అప్పన్నదొరపాలెం రైతులకు త్వరలోనే ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం ఆమె.. ఇళ్ల స్థలాలకు రెవెన్యూ అధికారులు సేకరించిన భూములను పరిశీలించి, పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ వర్సిటీ ఏర్పాటుకు 178 మంది రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారన్నారు. వీరందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. వీరికి సాగు భూమి ఇస్తున్నామని చెప్పారు. పూర్తి హక్కు కల్పిస్తూ రైతులకు పట్టాలు మంజూరుచేస్తామని స్పష్టం చేశారు. 152 కుటుంబాలకు 2.5 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరుచేస్తామన్నారు. అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, ఎల్.కోట జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ ఉగ్గిన అమ్మతల్లి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రాంప్రసాద్, మండల శాఖ అధ్యక్షుడు కోళ్ల శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు బంగారు రమేష్, నేతలు దుర్గా ఉమేష్, సుంకరి చంద్రరావు, అన్నంరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి తదితరులు

ఉద్యోగ భద్రతకు ప్రభుత్వ భరోసా

●జీవోల విడుదలపై ఉద్యోగ సంఘాల హర్షం



జె.మురళి, ఎన్జీవోల జిల్లా ఉపాధ్యక్షుడు

కొత్తవలస: ప్రభుత్వ జీవోలతో గ్రూప్-4, నాన్ గెజిటెడ్ అధికారులు, గజిటెడ్ అధికారులకు ఉద్యోగ భద్రత లభించిందని ఎన్జీవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జె.మురళి అన్నారు. సీపీఎస్ ద్వారా పరిధిలోకి వచ్చేవారికి రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ, డెత్ గ్రాట్యుటీ, కారుణ్య నియామకాల కనీస విద్యార్హతలో సడలింపు, ఉద్యోగం అవసరం లేదనుకునేవారికి చెల్లించే పరిహారంలో భారీ పెంపు జీవోలు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. సీపీఎస్ పరిధిలోని ఉద్యోగులకు రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ, డెత్ గ్రాట్యుటీ దేశంలో ఎక్కడా లేదని, మన రాష్ట్రంలోనే ప్రత్యేకంగా అమలు చేస్తున్నారన్నారు.

వర్క్‌షాప్‌లతో నైపుణ్యం మెరుగు

జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్, హాజరైన విద్యార్థులు

విజయనగరం రూరల్ : ఇంజినీరింగ్‌లోని ఆయా సబ్జెక్టులపై ఎప్పటికప్పుడు నిర్వహించే వర్క్‌షాప్‌లతో విద్యార్థుల్లో నైపుణ్యం మెరుగుపడుతుందని జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కళాశాలలోని సమావేశ మందిరంలో ఫెర్రో ఎల్లాయిస్ టెక్నాలజీపై ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ఉద్యోగావకాశాలు కూడా అనేకం ఉన్నాయన్నారు. ఇటువంటి వర్క్ షాపులకు విద్యార్థులు హాజరవ్వడంతో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్వామినాయుడు మాట్లాడుతూ వర్క్‌షాపులకు హాజరవ్వడంతో నూతన ప్రాజెక్టు తయారీ విధానం, విభిన్న రకాలైన ఉత్పత్తులను సులువుగా తయారు చేయడం నేర్చుకోవచ్చన్నారు. ఈ వర్క్‌షాపులో మెటలాజికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విజయనగరం-నెల్లిమర్ల మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్

నెల్లిమర్ల : ఫుట్‌బాల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో తామస్‌పేట ఫుట్‌బాల్ మైదానంలో బుధవారం విజయనగరం టౌన్ స్పోర్ట్స్ క్లబ్, ఎన్‌ఆర్‌ఎఫ్‌సీ(నెల్లిమర్ల) జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ చైర్మన్ రంగారావు దొర, అధ్యక్షుడు సన్నిబాబుదొర, నెల్లిమర్ల జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, జిల్లా కార్యదర్శి పొట్నూరు శ్రీను హాజరు కానున్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఇన్‌చార్జి పీడీ

రికార్డు తప్పనిసరి

డ్వామా ఇన్‌చార్జి పీడీ రామచంద్రరావు

లక్కవరపుకోట : ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ప్రతి పనికి రికార్డు తప్పనిసరిగా ఉండాలని డ్వామా ఇన్‌చార్జి పీడీ కె.రామచంద్రరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఎల్.కోట ఉపాధి హామీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రికార్డుల పరిశీలనకు త్వరలోనే జిల్లాకు కేంద్ర కమిటీ రానుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో కూలీలకు పనులు కల్పించడం లేదని తెలిపారు. ఈ పథకంలో 121 పాఠశాలల క్రీడా మైదానాలు, 412 శ్మశాన వాటికల అభివృద్ధి, 187 పంచాయతీ భవనాల పనులు చేపట్టినట్టు చెప్పారు. ఆయన వెంట ఏపీడీ శ్రీహరి, ఏపీవో విజయలక్ష్మి ఉన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోండి

●రైతులకు వ్యవసాయ శాఖ జేడీ లీలావతి సూచన

●రసాయన ఎరువులు వాడవద్దని హితవు

●నీలంరాజుపేటలో పొలం పిలుస్తోంది పరిశీలన



పొలం పిలుస్తోందిలో మాట్లాడుతున్న జేడీ లీలావతి

నెల్లిమర్ల: ప్రభుత్వ రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ జీఎస్ఎన్ లీలావతి అన్నారు. మంగళవారం ఆమె సారిపల్లి పంచాయతీ పరిధిలోని నీలంరాజుపేటలో నిర్వహించిన పొలం పిలుస్తోంది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సూక్ష్మ లోపాలు గల భూములను గుర్తించి రైతులకు పత్రాలు అందించామన్నారు. సూక్ష్మ లోపాల నివారణకు శతశాతం రాయితీపై జింక్, జిప్సం అందిస్తున్నామన్నారు. సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం ఇచ్చి, రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. రసాయన ఎరువులు అధిక మోతాదులో వాడకంతో భూసారం క్షీణించి, తెగుళ్ల సోకి దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వరికి ఉపయోగపడతాయన్నారు. సాగునీరు వృథా చేయకుండా తగినంత నీటిని వాడుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి నాట్లు వేస్తే, సమయం ఆదాయే కాకుండా ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. రైతులు అంతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. పొలం గట్లపై కంది సాగు మంచి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో చీపురుపల్లి ఏడీఏ వేణుగోపాల్, ఏవో ఎం.సూరినాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కలిశెట్టి సీతారామ్, రైతులు పాల్గొన్నారు.

కరాటేలో జరజాపుపేట బాల, బాలికల ప్రతిభ

నెల్లిమర్ల: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జరజాపుపేట సత్య కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు కోచ్ కాళ్ల మహేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 19 నుంచి మూడురోజుల పాటు విశాఖలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో 17 మంది బాల, బాలికలు పతకాలు సాధించినట్టు చెప్పారు. వీరిలో కావ్య, మాధురి, రాణి, పార్వతి, లక్ష్మి, శ్రీవల్లి, బాలురు ప్రణవ్, పునీత్, రాజు, గౌతం, శివ, నాగరాజు, రమేష్, అప్పలరాజు, ఆనంద్ ఉన్నట్టు తెలిపారు. పతకాలు సాధించిన వారిని ప్రిన్సిపాల్ విద్యశ్రీ, ఏవో కె.సంతోష్ అభినందించారు.



పతకాలతో విద్యార్థులు

సెల్‌లో వివరాలు తెలుసుకుంటున్న రైతు

సాగుకు...



సాంకేతికత తోడు!

● రైతులకు యాప్‌ల ద్వారా సేవలు ● నేరుగా ప్రభుత్వ సాయానికి అవకాశం ● కిసాన్, ఫార్మర్ కాల్ సెంటర్ల ద్వారా సమాచారం

విజయనగరం : ఆరుగాలం శ్రమించే అన్నదాత కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కడం గగనమవుతోంది... పెట్టిన పెట్టుబడులు రాక రైతన్న సతమతమవుతున్నాడు.. ఈ సమస్యల సుడిగుండం నుంచి లాభాల బాట పట్టించాలన్న ఆలోచనతో వ్యవసాయ శాస్త్రవేత్తలు నూతన సాంకేతికతతో ముందుకువచ్చారు. ప్రత్యేక వెబ్‌సైట్లు, మొబైల్ ఫోన్ల ద్వారా ఉచిత కాల్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. కిసాన్ సువిధ, కృషి విజ్ఞాన్ పోర్టల్ వంటి యాప్‌ల ఆవిష్కరణతో సాగుకు సాంకేతికత జోడించారు. దీని ద్వారా సేద్యానికి సంబంధించిన ప్రతి విషయాన్ని రైతు నేరుగా తెలుసుకునేందుకు వీలుంటుంది. ప్రభుత్వం అందించే రాయితీలు, పథకాలు తదితర విషయాలు కూడా ఇట్టే తెలుసుకోవచ్చు. దీంతో పాటు కిసాన్ పోర్టల్‌లో సెల్ నెంబర్ నమోదు చేస్తే.. నేరుగా మొబైల్‌కే సంక్షిప్త సమాచారం వస్తుంది. తద్వారా తమ ప్రాంతంలోని వాతావరణం, వ్యవసాయశాఖ అందించే రాయితీలు తదితర వివరాలు తెలుసుకోవచ్చు.



అన్నీ యాప్‌ల్లోనే..

వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల ఫోన్ నెంబర్లు ఈ యాప్‌ల్లో ఉంటాయి. రైతులు నేరుగా వారితో మాట్లాడే అవకాశం ఉంటుంది. వాతావరణ సూచనలు, చేపల పెంపకం, ఉద్యాన పంటలు తదితర వాటిపై సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. కాగా ఇందులోనే యాజమాన్య పద్ధతులను కూడా క్రోడీకరించారు. వరి, మొక్కజొన్న, అరటి, పెసర, మినప, కూరగాయలు వంటి వాటిపై యాజమాన్య పద్ధతులు, విత్తన ఎంపిక నుంచి ఫలసాయం చేతికొచ్చే వరకు ఉన్న పరిస్థితులు తెలుస్తాయి. ఆధునిక యంత్రాల వివరాలు ఇందులో పొందుపరిచారు.

ఒక్క కాల్‌తో... సందేహాలు నివృత్తి..

రైతులకు విస్తృత సేవలందించేందుకు, వారి సందేహాలను వెనువెంటనే వాడుక భాషలో సమాచారం అందించేందుకు కాల్‌సెంటర్లను ఏర్పాటు చేశారు. 18001801551 నెంబరుకు ఒక్క ఫోన్ చేస్తే చాలు సాగులో ఉన్న సమస్యలపై సమాధానం తెలుసుకోవచ్చు. రైతులకు నేరుగా సాంకేతిక సలహాలు అందించేందుకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ శాఖ నుంచి ఇద్దరు అధికారులు ఉంటారు. వీరి సూచనలు పొందేందుకు 1100, 1800425, 1110 నెంబర్లకు ఫోన్ చేస్తే యాజమాన్య పద్ధతులు తెలుసుకోవచ్చు.

కిసాన్ సువిధ యాప్ వినియోగం ఇలా..

ఈ యాప్ కావాలనుకుంటే ఆండ్రాయిడ్ ఫోన్ తప్పనిసరి. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలంటే మొబైల్‌లోని ప్లేస్టోర్‌లోకి వెళ్లి కిసాన్ సువిధ అని టైప్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం సెల్‌ఫోన్ నెంబరు, ఈ మెయిల్ అడ్రస్ నమోదు చేయాలి. వివరాలు పొందుపరచగానే మొత్తం ఐదు అంశాలు తెరమీద ప్రత్యక్ష్యమవుతాయి. కాకపోతే ఇన్‌స్టాల్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఇంటర్‌నెట్ ఉండాలి.

పొలం గణాంకాలు ఇలా..

ఈ యాప్‌లో ఏ రకమైన పంట ఎంత విస్తీర్ణంలో వేయాలి... మొక్కమొక్కకు ఎంత దూరం ఉండాలి... ఎరువులు వినియోగం, విత్తనం నాటే విధానం తదితర సమచారం వివరంగా ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలో ఉన్న ఏరువాక, కృషి విజ్ఞాన్, వరి పరిశోధనా కేంద్రాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. కాగా పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ, అభ్యుదయ రైతుల విజయాలతో కూడిన వీడియోలు కనిపిస్తాయి. దీంతో సాగులో మరింత మందుకు సాగేందుకు వీలుంటుంది.



● ఏడు ఖండాల్లోని శిఖరాలపై జాతీయ జెండా ఎగురవేస్తా..
● మల్లిమస్తాన్‌బాబు స్ఫూర్తితోనే ప్రయాణం...
● ఎవరెస్ట్ ఎక్కేందుకు మళ్లీ ప్రయత్నిస్తా...
● అక్టోబర్‌లో ఎల్‌బ్రష్ పర్వత ప్రయాణం
● 'ఆంధ్రజ్యోతి'తో కిలిమంజారో పర్వతారోహకుడు రమణ

'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.. మహాపురుషులవుతారు' అంటూ ఓ సినీగీత రచయిత అన్నారు. కృషి ఉంటే అసాధ్యం కూడా తలవంచాల్సిందేనని, పేదరికం ప్రతిభకు అడ్డుకాదని, సాధనతో ఎదైనా సాధ్యమేనని కిలిమంజారో పర్వతారోహకుడు గొర్లె రమణ నిరూపించాడు. ఎవరెస్ట్ పర్వతం ఎక్కే క్రమంలో అవరోధం ఎదురవడంతో పూర్తి చేయకుండా వచ్చేసినా మళ్లీ ప్రయత్నిస్తానంటున్నాడు. ప్రపంచ పర్వతారోహకుడు మల్లిమస్తాన్‌బాబు స్ఫూర్తితో పర్వతారోహణ ప్రయాణం సాగిస్తున్నట్టు చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలో తన ప్రయాణంలో మజిలీలు 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నాడు.

- మెంటాడ



'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతున్న పర్వతారోహకుడు రమణ

శిఖరమే లక్ష్యం!

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రశ్న: పర్వత ప్రయాణం ఎలా సాగింది?

జవాబు : కిలిమంజారో పర్వతారోహణ సాఫీగా సాగింది. 19,341 కిలోమీటర్లు ప్రయాణించి 600 చదరపు అడుగుల మన జాతీయ పతాకాన్ని అక్కడ ఎగురవేశాం.

ప్ర : స్ఫూర్తి ఇచ్చిందెవరు?

జ : నా 18వ ఏటే ప్రపంచంలో ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం ఎక్కాలని సంకల్పించుకున్నాను. పుస్తకాల్లో ఎవరెస్టు శిఖరం గురించి చదివినప్పుడల్లా ఆ శిఖరాన్ని అధిరోహించాలనిపించేది. డైట్‌కు ప్రిపేర్ అవుతున్న సమయంలో ప్రపంచ పర్వత శిఖరాల అధిరోహకుడు మల్లిమస్తాన్‌బాబు దక్షిణ అమెరికాలోని ఆండీస్ పర్వతం ఎక్కుతుండగా మంచు తుపాన్‌కు కొట్టుకుపోయి అమరుడయ్యారు. అప్పటినుంచి ఆయన స్ఫూర్తితో ముందుకెళ్తున్నాను.

ప్ర: ఏఏ పర్వతాలు అధిరోహించారు?

జ: 2016లో నవంబరు, డిసెంబరుల్లో వెస్ట్ బెంగాల్ డార్జిలింగ్‌లో హిమాలయాన్ మౌంట్‌నీరింగ్ ఇనిస్టిట్యూట్ (హెచ్ఎంఐ)లో తర్ఫీదు పొందాను. అదే ఏడాది బీసీ రాయ్ శిఖరం 18 వేల అడుగులు ఎక్కి విజయపతాకం ఎగురవేశాను.

ప్ర : ఎవరెస్ట్ శిఖరం ఎక్కేందుకు ప్రయత్నించారా?

జ : 2017 మార్చి 8న ట్రాన్స్ అండ్ అడ్వంచరస్ సంస్థ ఆధ్వర్యంలో ఎవరెస్ట్ శిఖరం అధిరోహణకు కొంతమంది కలిసి బృందంగా బయలుదేరాం. 8848 మీటర్ల ఎత్తుకుగాను 8200 మీటర్లు చేరుకున్నాం. అక్కడ ఉత్తరప్రదేశ్‌కు చెందిన బృంద సభ్యుడు రవికుమార్ జారిపడి చనిపోయాడు. దీంతో వెనుతిరగాల్సి వచ్చింది. నాకు వెనక్కి రావడానికి ఇష్టం లేదు. ముందుకు వెళ్లేందుకు గైడ్స్(షెర్పా) ఒప్పుకోలేదు. అందుకే ఆశయం నెరవేరలేదు.

ప్ర : ఎవరైనా ప్రోత్సాహం అందిస్తున్నారా?

జ : నేను డైట్‌కు ప్రిపేర్ అవుతుండగా విజయనగరంలో 2007లో భగవాన్ అనే స్నేహితుడు కుదిరాడు. నా ఆశయం తనకు చెప్పాను. కుటుంబ పరిస్థితి వివరించాను. అప్పటినుంచి డైట్ ఖర్చులు భరించాడు. విద్యార్థి యూనియన్ ద్వారా విరాళాలు సేకరించి చదివించాడు. బీసీ రాయ్ శిఖరం ఎక్కేందుకు తర్ఫీదుకు యువజన సర్వీసులశాఖ ద్వారా రూ.2లక్షలు సమకూర్చి నేటికీ ముందుకు నడిపిస్తున్నాడు.

ప్ర : ప్రభుత్వం నుంచి సహకారం ఉందా?

జ : జడ్పీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, పార్వతీపురం ఐటీడీఏ పీవో లక్ష్మీశా కృషితో ప్రభుత్వం ద్వారా రూ.25 లక్షలు ఆర్థిక అందింది.

ప్ర : ప్రస్తుతం ఏం చేస్తున్నారు?

జ : సీతానగరంలో గిరిజన ప్రతిభా పాఠశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాను.

ప్ర : కుటుంబ నేపథ్యం..?

జ : మాది నిరుపేద కు టుంబం. ముగ్గురు అక్కలు, అన్న య్య, నేను అమ్మ, నాన్న ఉన్నారు. బుట్టలు అల్లుకుని కు టుంబాన్ని నెట్టుకొస్తున్నారు.

ప్ర : విద్యాభ్యాసం ఎలా సాగింది?

జ : 5వ తరగతి వరకు ఇద్దనవలసలో ప్రభుత్వ పాఠశాలలో చదివాను. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు సాలూరు ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ సర్కార్ కళాశాలలో చదివాను. విద్యార్థి యూనియన్ నాయకుడిగా పనిచేశాను. డిగ్రీ డిస్టెన్స్‌లో చేశాను. పీజీ మాస్టర్ ఆఫ్ లైబ్రేరియన్ ఆంధ్రాయూనివర్సిటీ లో పూర్తి చేశాను.

ప్ర : పర్వతారోహణలో ఇబ్బందులు పడ్డారా?

జ : ఎవరెస్ట్ శిఖర అధిరోహణలో చాలా ఇబ్బంది పడ్డాను. ఇందుకు ఉత్తర, దక్షిణ రూట్స్ ఉన్నాయి. నేపాల్ మీదుగా ద క్షిణ ప్రయాణం ఉంటుంది. చైనా, టిబెట్ మీదుగా ఉత్తర ప్ర యాణం ఉంటుంది. ఉత్తర ప్రయాణానికి వీసా అవసరం. అందువల్ల దక్షిణ ప్రయాణం చేశాం. ఈ ప్రయాణం చాలా కష్టతరంగా ఉంటుంది. 17కిలోల నుంచి 200 కిలోల బరువు న్న బ్యాగ్‌లతో ప్రయాణిస్తాం. ఎత్తుకు వెళ్తే కొద్దీ ఆక్సిజన్ కొరతవస్తుంది. కృత్రిమ ఆక్సిజన్ వాడతాం. కొందరికి జ్వరం, తల నొప్పి, వాంతులతో ఇబ్బంది పడ్డారు. ఆరోగ్యం సహకరించక ఐదు రోజులు తినడం మానేశాను. ఎంతోమంది చనిపోతుం టారు. దారిలో సుమారు 50 వరకు మృతదేహాలను చూశాను. రాత్రి సమయాల్లో కూడా ప్రయాణం ఉంటుంది.

ప్ర : మీ లక్ష్యం ఏంటి?

జ : ప్రపంచంలో ఉన్న ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాలు అధిరోహించాలని ఉంది. ఎవరెస్ట్, ఎల్‌బ్రష్, విల్‌కిన్‌స్టన్, కిలిమంజారో, ఆండిస్ తదితర పర్వతాలు అధిరోహిస్తాను. అక్టోబర్‌లో ఎల్‌బ్రష్ పర్వత ప్రయాణం ఉంది. దేశానికి నా నుంచి మంచి పేరు వస్తే అంతకన్నా ఇంక ఏముంది ఇదే నా ఆశయ... లక్ష్యం.



గొర్లె రమణ

సెట్విజ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

రింగురోడ్డు : కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన మెంటాడ మండలం ఇద్దనవలస గ్రామానికి చెందిన గొర్లె రమణను యువజన సర్వీస్‌శాఖ (సెట్విజ్) సీఈవో ఎం.సత్యనారాయణ, సిబ్బంది అభినందించారు. మంగళవారం సెట్విజ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఆఫ్రికాఖండంలోని టాంజేనీయా దేశంలో కిలిమంజారో ఎత్తైన పర్వతం అన్నారు. ఈనెల ఆగస్టు 15న 19341 అడుగులు ఎత్తుగల ఈ పర్వతంపైకి చేరుకొని మన జాతీయజెండాను ఎగురవేయడం దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. 2016లో ఇతనికి సెట్విజ్ ద్వారా డార్జిలింగ్‌లో శిక్షణ ఇప్పించామన్నారు. కార్యక్రమంలో సెట్విజ్ మేనేజర్ పి.నాగేశ్వరావు, అకౌంటెంట్ వీవీ అప్పలనాయుడు, గిరిజన విద్యార్థి ఫెడరేషన్ సలహాదారు పి.భగవాన్, జిల్లా అధ్యక్షుడు దాసరి సత్యం, సెట్విజ్ సిబ్బంది పాల్గొన్నారు.



రమణను సన్మానిస్తున్న సెట్విజ్ ప్రతినిధులు



● విద్యార్థులకు జాతీయ ఉపకార వేతనాలు
● రాష్ట్రంలోని 2,165 మందికి చేకూరనున్న లబ్ధి...
● దరఖాస్తుకు గడువు ఈ నెల 31

మైనార్టీలకు 'ఉపకారం'

(కొత్తవలస)

జిల్లాలో మైనార్టీ విద్యార్థులకు శుభవార్త. ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయఉపకార వేతన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఉపకార వేతనం పొందేందుకు దరఖాస్తులను ఈనెల 31వ తేదీలోగా చేసుకోవాలి. ఈ ఉపకార వేతనాలను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సాంకేతిక, సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ అందిస్తున్నారు. 2017-18 సంవత్సరానికి గాను ఈ పథకం కింద కొత్తగా 2,165 మంది విద్యార్థులకు అందించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్త దరఖాస్తులతోపాటు ఇప్పటికే స్కాలర్ షిప్స్ పొందుతున్న విద్యార్థుల ఉపకార వేతనాలను కూడా రెన్యూవల్ చేస్తున్నారు. ఒకటో తరగతి నుంచి ఇంజినీరింగ్ వరకు వృత్తి విద్య, సాంకేతిక విద్య చదువుకునే మైనార్టీలందరూ ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు అర్హులే...

అర్హులు వీరే...

ఈ ఉపకార వేతనాలు పొందేందుకు ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బుద్ధిస్ట్, పార్సీ, జైన్ మతాలకు చెందిన వారు అర్హులుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మతాలకు చెందిన వారు మాత్రమే దరఖాస్తుల చేసుకోవాల్సి ఉంటుంది.

ఒకటి నుంచి టెన్త్ వరకు...

ఒకటివ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వీరికి నగదు ప్రోత్సాహం కింద ఏడాదికి 1 నుంచి 5వ తరగతి వరకు రూ.1000, 6 నుంచి 10వ తరగతి వరకు హాస్టల్ విద్యార్థులకు ఏడాదికి రూ.10 వేలు, డేస్కాలర్స్‌కు రూ.5 వేలు అందిస్తారు. ఈ విద్యార్థుల తల్లితండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.లక్ష లోపు మాత్రమే ఉండాలి. పదో తరగతి తర్వాత ఈ ఉపకార వేతనానికి అర్హత సాధించాలంటే టెన్త్ ఫలితాల్లో కనీసం 50శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. ఇంటర్ చదివే విద్యార్థులకు హాస్టల్/డేస్కాలర్స్‌కు ఏడాదికి రూ.7వేలు, వృత్తి విద్యా కోర్సులు చదివే వారికి రూ.10 వేలు చొప్పున్న అందచేస్తారు. వీరి తల్లితండ్రులు/సంరక్షుల వార్షిక ఆదాయం రూ.2లక్షల లోపు ఉండాలి. ఇంటర్ తర్వాత వృత్తి, సాంకేతిక కోర్సులు వంటివి చదువుకునే విద్యార్థులకు రెండు విధాలుగా ఉపకార వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. హాస్టల్‌లో ఉండి చదువుకునేవారికి నిర్వహణ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10వేలు, కోర్సు ఫీజు రూ.20 వేలు మొత్తం రూ.30 వేలు ఇవ్వనుంది. డేస్కాలర్ విద్యార్థికి నిర్వహణ అలవెన్స్ కింద రూ.5వేలు, కోర్సు ఫీజు కింద రూ.20 వేలు మొత్తం రూ.25 వేలు చొప్పున్న అందిస్తారు. వీరి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉండాలి. ఒక కోర్సు తీసుకున్న తర్వాత మరో కోర్సులోకి మార్పు చేసుకున్నా అనర్హులే! తప్పుడు సమాచారం ఇచ్చి ఉపకార వేతనం పొందినట్టు రుజువైనట్టయితే భవిష్యత్తులోనూ నిర్ధారణ అయితే తీసుకున్న స్కాలర్ షిఫ్ మొత్తాన్ని అభ్యర్థి నుంచి వసూలు చేసి, ఆ వ్యక్తి మరే పథకం కింద ఉపకార వేతనం పొందకుండా అర్హుడిగి గుర్తించి బ్లాక్ లిస్ట్‌లో పెట్టేస్తారు.



చివర తేది ఆగస్టు 31...

జాతీయ ఉపకార వేతనం కింద స్కాలర్ షిఫ్‌ను పొందేందుకు దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకోవాలి. రీరీరీ.టఙజౌజ్భుటఙజీఇటఙౌి.జీ అనే వెబ్‌సైట్‌లో కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు న్యూ యూజర్స్/రిజిస్టర్ వద్ద క్లిక్‌చేసి అభ్యర్థి వివరాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. తర్వాత లాగిన్ టూ అప్లై అనే ట్యాగ్ వద్ద కొత్తవారు, అప్లై ఫర్ రెన్యూవల్ వద్ద రెన్యువల్ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి. విద్యార్థి ఆధార్‌కార్డు, విద్యార్థి సంతకంతో కూడిన ఫోటో, కర్సుకు ముందు గత విద్యాసంవత్సరంలో పొందిన మార్కులు/పాస్‌సర్టిఫికెట్ (రెన్యూవల్ విద్యార్థులు గత సంవత్సరం మార్కులు జాబితా) విద్యార్థి ఇచ్చిన సమాచారం పరిశీలించి ధ్రువపరుస్తూ సంబంధిత విద్యా సంస్థ ప్రిన్సిపాల్ ఇచ్చే సర్టిఫికెట్, విద్యార్థి వ్యక్తిగ డిక్లరేషన్ కూడిన ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రం, వ్యక్తిగత డిక్లరేషన్, మైనార్టీని ధ్రువ పత్రం, విద్యా సంస్థకు చెల్లించిన ట్యూషన్ ఫీజు/కోర్సుఫీజు, హాస్టల్ ఫీజు చెల్లించిన రశీదులు, ఏదైనా జాతీయ బ్యాంక్‌లో అకౌంట్ కలిగిన పాస్‌పుస్తకం కాపీలన్నింటిని స్కానింగ్ చేసి అప్‌లోడ్ చేయాలి. సంబంధిత అధికారులు వీరి అర్హతలు గుర్తించి ఎంపిక చేస్తారు.

ఐదు, ఎనిమిది తరగతులకు పబ్లిక్

● ఉత్తీర్ణత సాధిస్తేనే పైతరగతికి

విజయనగరం: ఇక నుంచి ఐదు, ఎనిమిది తరగతుల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే విద్యార్థులు పై తరగతులకు వెళ్లే అవకాశం ఉందని కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ ఇటీవల అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకుం టున్నట్టు ఆయన తెలిపారు. దీంతో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపునకు పునాదులు పడనున్నాయి. ప్రస్తుత విద్యా విధానంలో డిటెన్షన్ పద్ధతి లేకపోవడంతో ఒకట నుంచి పదో తరగతి వరకు వచ్చేస్తున్నారు. విద్యార్థులకు కనీసం భాష, పుస్తక పరిజ్ఞానం ఉండడం లేదు. దీన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలో మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే పాత విధానమైన డిటెన్షన్ పద్ధతికి శ్రీకారం చుట్టనుంది. ఈ విధానం వల్ల ఖచ్చితంగా 5,8 తరగతులు ఉత్తీర్ణత సాధించాల్సి ఉంది. అప్పుడే పై తరగతులకు వెళ్లే వెసులుబాటు కల్పిస్తారు. దీని వల్ల విద్యార్థులు కచ్చితంగా పాఠాలు నేర్చుకునే అవకాశం ఉండడంతోపాటు ఉపాధ్యాయులు బోధనారీతిలో మెలకువలు పాటించాల్సిన అవసరం ఏర్పడుతుంది.

● **విద్యాహక్కు చట్టంలో మార్పులకు చర్యలు**

విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకూ విద్యార్థుల వయస్సు హాజరు బట్టి పై తరగతులకు పంపిస్తున్నారు. ప్రస్తుతం 5,8 తరగతులకు డిటెన్షన్ విధానం తీసుకొచ్చేందుకు విద్యాహక్కు చట్టంలో మార్పులు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దీంతో చదువు, బోధనలో నాణ్యత పెరుగుతుందన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం.



● జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 2259, ప్రాథమికోన్నత పాఠశాలలు 564, ఉన్నతపాఠశాలలు 379 ఉన్నాయి. వీటిలో 2.35లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అలాగే 600 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో కూడా మరో రెండు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి 5,8 తరగతుల్లో పబ్లిక్ పరీక్షలు పెట్టి పై తరగతులకు పంపించాలని కేంద్రం భావిస్తోంది.

నదుల సంరక్షణ ఉద్యమానికి మద్దతివ్వండి

● కలెక్టర్ వివేక్‌యాదవ్

కలెక్టరేట్: దేశంలోని నదులను కాపాడటానికి చేపట్టిన నదుల సంరక్షణ ఉద్యమానికి ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని కలెక్టర్ వివేక్ యాదవ్ కోరారు. ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో చేపట్టిన నదుల సంరక్షణ ఉద్యమం పోస్టర్‌ను కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గురు జగ్గీవాసుదేవ్ నేతృత్వంలో చేపట్టిన ఈఉద్యమం ద్వారా ప్రజల్లో నదుల సంరక్షణపై అవగాహన ఏర్పడుతుందన్నారు. 2030 నాటికి మన అవసరాలకు కావలసిన నీటిలో 50శాతం మాత్రమే లభ్యమవుతుందని, ఇకనైనా మేలుకొని నదుల పరిరక్షణకు ముందుకురావాలని సూచించారు. దేశానికి నదులే జీవనాడులని తెలిపారు. కొన్నివేల సంవత్సరాలుగా ఉన్ననదులు ఒక్క తరహాలోనే అంతరించబోతున్నాయని, దేశంలో 25శాతం ప్రాంతం ఏడారిగా మారబోతుందని చెప్పారు. ఇప్పటికే గోదావరిలో 20 శాతం, కృష్ణా, నర్మద 60 శాతం, కావేరిలో 40 శాతం నీటి లభ్యత తగ్గిందన్నారు. నదుల సంరక్షణ ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు 8000980009 నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ తాడ్డి జస్వంత్ నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్ర పండగగా టంగుటూరి జన్మదినం

ఆంధ్రరాష్ట్రం మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా జరపాలని ప్రభుత్వం ఆదేశించిందని కలెక్టరు వివేక్‌యాదవ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వేడుకను నిర్వహిస్తున్నామన్నారు.

చేనేత వస్త్ర విక్రయ కేంద్రం ప్రారంభం

చేనేత పరిశ్రమను కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలలో భాగంగా ప్రతి సోమవారం ప్రభుత్వ ఉద్యోగులు చేనేత వస్త్రాలు ధరించాలని కలెక్టరు వివేక్‌యాదవ్ కోరారు. కలెక్టరేట్‌తో పాటు ప్రభుత్వ శాఖలు ఎక్కువగా భవనాల ఆవరణలో చేనేత వస్త్రవిక్రయ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టరేట్ వద్ద ఏర్పాటుచేసిన ఈ కేంద్రాన్ని బుధవారం ప్రారంభిస్తామని చెప్పారు.

సమ్మె సక్సెస్!

● జిల్లా కేంద్రంలో బ్యాంకు ఉద్యోగుల నిరసన ● మూతపడిన బ్యాంకులు
● నిలిచిన రూ.90కోట్ల లావాదేవీలు ● బ్యాంకింగ్ రంగంలో ప్రైవేటీకరణ అడ్డుకోండి - బ్యాంకు ఉద్యోగుల సంఘ నేతలు



విజయనగరంలో మూత పడిన సెంట్రల్ బ్యాంకు

విజయనగరం టౌన్:బ్యాంకింగ్ రంగ పరిరక్షణే లక్ష్యంగా బ్యాంకు ఉద్యోగుల జాతీయ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు విజయనగరం జిల్లా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమ్మె విజయవంతమైంది. జిల్లాలోని 282 బ్యాంకు శాఖల్లో పనిచేస్తున్న 1,563మంది బ్యాంకు ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకులు మూసివేయడంతో జిల్లాలో దాదాపు రూ.152కోట్ల మేర లావాదేవీలు నిలిచిపోయాయి. దీంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. జిల్లా కేంద్రమైన విజయనగరంలో బ్యాంకు ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్‌బీఐ ప్రధాన శాఖ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు పి.సతీష్, మురళీ శ్రీనివాస్, మధుసూదనరావులు మాట్లాడారు. జీతాలు, వేతనాలు పెంపు కోసం తాము సమ్మె నిర్వహించలేదన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికి కాపాడేందుకే సమ్మెకు దిగామని తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసి, వాటిని ప్రైవేటీకరించేందుకే ప్రభుత్వం సంస్కరణల బాట పడుతున్నదన్నారు. అటువంటి సంస్కరణలు ప్రభుత్వ బ్యాంకుల మనుగడకు ప్రశార్థకంగా మిగలనున్నాయని చెప్పారు. బ్యాంకుల నిర్వీర్యానికి చేసే కుట్రను ఉద్యోగులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బ్యాంకులు నష్టాలు బాట పట్టడానికి కంపెనీల నుంచి రావాల్సిన బకాయిలే కారణమన్నారు. ఐదేళ్ల కాలంలో రూ.2.5లక్షల కోట్ల బకాయిలను రద్దు చేయడం అన్యాయమని చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు సూర్యలక్ష్మీ, గుప్తా, సంతోష్, రమణమూర్తి, శ్రీకాంత్‌లతో పాటు బ్యాంకు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విజయనగరంలో ర్యాలీ చేస్తున్న బ్యాంకు యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి

●బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాకలపాటి


బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

దాసన్నపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిపై పూర్తిగా అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాకలపాటి సన్యాశిరాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కేంద్రప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన పత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి అమలయ్యేలా చూడాలన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి పథకాలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. అవినీతిని అంతమొందించేందుకు నోట్లు రద్దు విధానాన్ని ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారని అన్నారు. పట్టణ అధ్యక్షుడు సత్తిఅచ్చిరెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో పథకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, మురళీ రామకృష్ణ, కర్రి గోపాలరెడ్డి, కార్తీక్, కూర్మారావు, ఐ.శ్రీనివాసరావు, రాంబాబు, మోహన్‌రావు పాల్గొన్నారు.

1న మిలీనియం మార్చ్‌లో పాల్గొనండి

గంట్యాడ:సీపీఎస్ విధానం రద్దు చేసే వరకూ పోరాటం చేస్తామని పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు టీఆర్‌కే శర్మ అన్నారు. సెప్టెంబరు 1న తలపెట్టిన మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం గంట్యాడలో సంఘ నాయకులు విలేఖరులతో మాట్లాడారు. సీపీఎస్ విధానంను రద్దు చేయడానికి తమ సంఘం తీవ్ర స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు. సమావేశంలో సంఘ నాయకులు బి.శివప్రసాద్, ఆర్.రామకృష్ణ, సూరిబాబు, వైకుంఠం, శ్రీనివాసరావు, రమణలు ఉన్నారు.


ఎస్సీ వసతి గృహాల్లో ప్రతి ఆదివారం చికెన్ కర్రీ

కలెక్టరేట్:జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతి ఆదివారం చికెన్ కర్రీ అందించనున్నామని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సునీల్ రాజకుమార్ అన్నారు. కళాశాల, ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో చికెన్ కర్రీ వండాలని సంక్షేమాధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వ భవనాలు ఉన్న చోట కూరగాయలు పెంచాలని సూచించామని చెప్పారు. దీనివల్ల విద్యార్థులకు కూరగాయల సమస్య కాస్త తీరుతుందని తెలిపారు.

మట్టి గణపతి విగ్రహాలనే పూజించండి

విజయనగరం రూరల్: కాలుష్య నియంత్రణకు ఈఏడాది వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలకు పూజించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారి టి.సుదర్శనం తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆరుచోట్ల 12వేలు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

నగరంలో భారీ వర్షం



విజయనగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్డుపై నిలిచిన నీరు

విజయనగరం టౌన్:విజయనగరం పట్టణంలో సాయంత్రం గంటపాటు భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. వర్షం కారణంగా పట్టణం పూర్తిగా చల్లబడింది. ఉదయమంతా వేసవిని తలపించే విధంగా ఎండ వుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. మధ్యాహ్నం 4 గంటల నుంచి వాతావరణం క్రమంగా మారుతూ వచ్చింది. సాయంత్రం ఆరు గంటల సమయంలో భారీగా వర్షం కురిసింది. దాదాపు గంట పాటు కురిసిన ఈ వర్షం కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాలు వర్షం నీరు నిల్వ వుండిపోయింది. ముఖ్యంగా అంబటి సత్తర్వు జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్ల ట్యాంకు జంక్షన్, తహసీల్దారు కార్యాలయం నుంచి ఉసిరికల సత్తర్వు, ఏఎంసీ కార్యాలయం వరకూ, బుచ్చెన్నకోనేరు, పూల్‌బాగ్ కాలనీతో పాటు, శివారు కాలనీలు జలమయమయ్యాయి. మున్సిపల్ కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద కూడా వర్షం నీరు భారీగా చేరిపోయింది.





మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_8	M_5	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్న ట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్ట్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగాల్లో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheledn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దార్శనికుడు, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్నర్వేషన్ & కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సైన్స్, గణితం బోధనలో శ్రద్ధ చూపండి

గుమ్మలక్ష్మీపురం: 9, 10 తరగతి విద్యార్థులకు సైన్స్, గణితం విషయాల్లో శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం టిక్కబాయి, పి.ఆమిటి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

పశు వ్యాధుల నివారణకు చర్యలు

● ఏడీ డాక్టర్ ప్రసాద్

గరుగుబిల్లి: పశు వ్యాధుల నివారణకు చర్యలు చేపడుతున్నామని పశు సంవర్ధకశాఖ ఏడీ కె.ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల పరిధిలో కాళ్ళ, నోటి సంచుల నివారణకు 28వ తేదీ నుంచి టీకాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామాలవారీగా ప్రణాళికలు రూపొందించి టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఏడాదికో దూడ కార్యక్రమం సెప్టెంబర్ నుంచి ప్రారంభించనున్నారు. రైతుల్లో అవగాహన లోపం కారణంగా పాడి సంతతి తగ్గుముఖం పడుతుందని, సంపదను పెంచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి నెలలో మొదటి, ఆఖరు శనివారాలు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్టు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో పశుగ్రాసం కొరత ఉందని, దీనికై ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వెలుగు ఆధ్వర్యంలో పెరటి కోళ్ల యూనిట్లు మంజూరయ్యాయన్నారు. గరుగుబిల్లి మండలానికి 20 యూనిట్లు, జియ్యమ్మవలస మండలానికి 300 యూనిట్లు మంజూరయ్యాయని, దీనికి రూ. 81 చెల్లిస్తే 45 కోడి పిల్లలతో పాటు అవసరమైన సామగ్రి ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు.



ఏడీ ప్రసాద్

పౌష్టికాహారం తీసుకోవాలి

జియ్యమ్మవలస: గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె జియ్యమ్మవలసలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. మొదట అంగన్‌వాడీ కార్యకర్త చినతల్లి కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మిగిలిన కేంద్రాలను పరిశీలించారు. గర్భిణులు పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రం పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీవో రాజ్యలక్ష్మి

రాగి పంట సాగు పరిశీలన

డంగభద్ర (జియ్యమ్మవలస): డంగభద్రలో రాగుల సాగును ఐటీడీఏ ఏవో శ్రీనివాసరావు పరిశీలించారు. పంటలో సస్యరక్షణ చర్యలపై ఆయన రైతులకు సూచనలు చేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి మూడడ్ల శ్రావణ్‌కుమార్ బీజే పురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కలుపు నివారణకు తీసుకోవలసిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



చిరుధాన్యాల సాగును పరిశీలిస్తున్న ఐటీడీఏ ఏవో శ్రీనివాసరావు

వేగవంతంగా మరుగుదొడ్ల నిర్మాణాలు

గరుగుబిల్లి: మూడో విడత స్వచ్ఛభారత్‌లో ఎంపికైన గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో జి.పార్వతి తెలిపారు. మండలంలో రాయిందొరవలస, ఉద్దవోలు, పెదగుడబ, చినగుడబ, వల్లరిగుడబ, కొత్తపల్లి, రావుపల్లి, శివ్వాం, గిజబ, ఉల్లిభద్ర పంచాయతీలను ఎంపిక చేశారు. మొదటి విడతలో 2 వేలు, రెండవ విడతలో 1300 వరకు చెల్లించినట్టు ఆమె తెలిపారు. ఇప్పటివరకు 1227 పూర్తికావచ్చాయన్నారు. అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. పూర్తయిన వాటికి జియోట్యాగింగ్ నిర్వహించి నేరుగా మొత్తాలను సంబంధిత లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.



నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్డి

చెత్త బుట్టల పంపిణీ

పెదభోగిల (సీతానగరం): మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ప్రక్కన గల దుకాణాదారులకు చెత్త సేకరణ బుట్టలను పెదభోగిల మేజరు పంచాయతీ మంగళవారం పంపిణీ చేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక భాగంలో సీతానగరం సువర్ణముఖినది ఒడ్డున చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం ద్వారా ఇప్పటికే వర్మీ కంపోస్టును తయారు చేస్తోంది. పొడిచెత్త, తడి చెత్త నిల్వకు వేర్వేరుగా బుట్టలను అందజేసింది. ఇంట్లో వ్యర్థ పదార్థాలను ఈ బుట్టల ద్వారా ప్రతీ రోజూ రిక్షాల ద్వారా సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి చేరవేస్తారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పార్థసారధి, పంచాయతీ ఈవో రమణ, ఇతర సిబ్బంది, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సిబ్బంది, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బుట్టలను అందజేస్తున్న దృశ్యం

మహిళా సంఘాల బలోపేతానికి చర్యలు

● వెలుగు ఏపీఎం భారతి

గరుగుబిల్లి: మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మండల వెలుగు ఏపీఎం కె.భారతి అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిధిలో వ్యక్తిగతంగా స్త్రీనిధి రుణాలు అందించేందుకు దృష్టి సారిస్తున్నామన్నారు. మెట్టు ప్రాంతాల్లో ఉద్యాన పంటలు సాగుకు అర్హులైన వారిని గుర్తించాలన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో వెలుగు సీసీలు సీహెచ్ తిరుపతిరావు, వై.అప్పలనాయుడు, చింతాడ అప్పమ్మ పాల్గొన్నారు.



సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఏపీఎం భారతి

ఎమ్మార్పీకే ఎరువులు అమ్మాలి

సీతానగరం: ఎమ్మార్పీకే ఎరువులను అమ్మాలని గుమ్మలక్ష్మీపురం సబ్ డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.శంకరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని సీతానగరం, బూర్జ, మరిపివలస, కాశాపేట గ్రామాల్లో ప్రైవేటు ఎరువుల దుకాణాలను, పీఏసీఎస్‌లలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కొనుగోలుదారులకు విధిగా బిల్లులు అందజేయాలన్నారు. ఎమ్మార్పీకి అధికంగా అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ధరల పట్టిక చూపేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడు, ఏఈవోలు కిరణ్‌కుమార్, అవినాష్‌లు పాల్గొన్నారు.



దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకులు

హుద్‌హుద్ నష్ట పరిహారంపై ఆడిట్

జియ్యమ్మవలస: హుద్‌హుద్ తుపానులో ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీపై ఆడిటర్లు అమరనాథ్, శ్రీనివాసరావు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆడిట్ చేశారు. అప్పుడు 118 మంది రైతులకు వ్యవసాయంలో రూ. 6,48,900 నష్టం వాటిల్లిందని, ఉద్యానవన పంటల్లో 2469 మంది రైతులకు రూ. 30,05,000లు నష్టం వాటిల్లిందని, ఆయా రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు సంబంధిత అధికారులు నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక ఆధారంగా అడంగల్, 1బిలు ఖాతా నెంబర్లు సరిపోయాయా లేదా అనే దానిపై పరిశీలనకు వచ్చామని ఆడిటర్లు తెలిపారు. ఖాతా నెంబర్లకు వేసిన నష్ట పరిహారం సొమ్ము సరిపోయిందా లేదా అనేది పరిశీలించి తుది నివేదిక ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు, వీఆర్వోలు ఎస్‌కేఎస్ తిరుపతిరావు, గౌరీశంకరరావు, హిమరిక సత్యం ఉన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న ఆడిటర్లు అమర్‌నాథ్, శ్రీనివాసరావు

యాజమాన్య విధానాలతో అధిక దిగుబడులు

సంతోషపురం (గరుగుబిల్లి): ఖరీఫ్‌లో వరికి యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ఏఈవో అమరా శివ అన్నారు. మంగళవారం సంతోషపురంలో పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వేసే సమయంలో శివర్లు తుంచి దూరం దూరంగా నాటాలన్నారు. దమ్ములో అవసరమైన ఎరువులను భూసార పరీక్షల ఆధారంగా వేయాలన్నారు. అధికంగా ఎరువులు ఉపయోగిస్తే దోమ పోటు ఆశిస్తుందన్నారు. రైతులకు అందుబాటులో ఉండే సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే ఆర్థికంగా నష్టం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు చాందినీ, భవానితో పాటు రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏఈవో శివ

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించు తాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపిం చాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిప రంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నా రులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుం టారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభి స్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియ తముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహి తులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాద లకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజ నాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితా లను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందో ళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మన సును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవి క్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమి త్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

మరో అడుగు

విమానాలతో పాటు ప్రయాణికుల విమానాలు కూడా ల్యాండ్ అయ్యేందుకు వీలుగా ఈ విమానా శ్రయాన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన భూములను సేకరించారు. 150 ఎకరాలు మాత్రమే ఇంకా సేకరించాల్సి ఉంది. ప్రభు త్వ భూములు, డీ పట్టా భూములు కూడా సేకరిం చారు.

● రూ. 2260.73 కోట్లతో..

అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణాన్ని రూ 2,260.73కోట్లతో నిర్మించేందుకు ఎయిర్‌పోర్టు అథారిటీ బిడ్‌ను దక్కించుకుంది. విమానాశ్రయం నిర్మాణ సమయంలో వేలాది మంది కార్మికుల అవసరం ఉంది. అలాగే విమానాశ్రయం పూర్తయిన తరువాత కూడా 1,100 మంది ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు. 500 మంది ఉద్యోగులు మరో 500 మంది కార్మికులు, 100 మంది అధికారులతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఇవి కాకుండా పరోక్షంగా వేలాది మంది ఉపాధి పొందేందుకు అవకాశం కలగనుంది.

● పునరావాసం ఇలా ..

విమానాశ్రయ భూ సేకరణలో రైతులకు ఇబ్బం దులు లేకుండా అనుకూలమైన పరిహారం అందిం చారు. అలాగే పునరావాస పునర్‌నిర్మాణ ప్యాకేజీలను కూడా అందించాలని నిర్ణయించారు. నిర్వాసిత గ్రామాలకు పునర్‌నిర్మాణాన్ని చేపట్టేందుకు స్థల సేకరణ చేశారు. విమానాశ్రయ నిర్మాణంలో భోగాపురం మండలంలోని కంచేరు, రావివలస, సవరవిల్లి, గూడెపువలస, కాపుల ఉప్పాడ , అమటాం, రాయవలస, గ్రామాలు పోనున్నాయి. ఈ గ్రామాల్లోని కుటుంబాలకు పునరావాసాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే వేరే చోట ఇళ్ల స్థలాల కోసం స్థలాన్ని సేకరిం చారు.

● విజయనగరానికి 25 కిలోమీటర్లే ..

విజయనగం పట్టణానికి 25 కిలోమీటర్ల దూరంలో గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం జరగనుంది. విశాఖ నగరానికి 45 కిలోమీటర్లు దూరం లో ఉంటుంది. భోగాపురం విమానాశ్రయం అందుబా టులోకి వస్తే విశాఖ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ తగ్గనుంది. అలాగే భోగాపురం విమానా శ్రయంలో సరుకులను రవాణా చేసే కార్గో విమానాలు కూడా దిగనున్నాయి. ఏ380 విమానాలు కూడా దిగేందుకు వీలుగా ఈ విమానాశ్రయానిన తీర్చిదిద్ద నున్నారు. ఏటా 60లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు వీలుగా విమానాలు వచ్చిపోయే విధంగా భారీ స్థాయిలో నిర్మించాలని లక్ష్యంగా పెటట్టుకున్నారు.

ఇదిలా ఉండగా సముద్ర తీరానికి 1.5 కిలోమీటర్ల దూరంలోనే రన్‌వే ఉండడం వల్ల విమానాలు సముద్రంలో దిగిపోతున్న భావన ప్రయాణికులకు కలుగుతుంది. అలాగే విమానాశ్రయంలో దిగిన ప్రయాణికులు గమ్యస్థానం చేరుకునేందుక వీలుగా 1.5 కిలోమీటర్ల దూరంలోనే జాతీయరహదారి ఉంది.

● మంచినీటికి ఇబ్బందులే..

విమానాశ్రయానికి ప్రతీ రోజు 1577 కిలోలీటర్ల(కెఎల్‌డి) నీరు అవసరం ఉంటుందని అంచనా వేశారు. ఇందులో 872 కిలోలీటర్లు మంచి నీరు అవసరం ఉంటుందని అంచనా. అలాగే 675 కిలోలీటర్ల వాడుక నీరు అవసరం ఉంటుందని ఎయిర్ పోర్టు అథారిటీఅంచనా వేసింది. అందుకు అనుగు ణంగా విజయనగరం మున్సిపాలిటీ నుంచి ఈనీటిని తీసుకువెళ్లేందుకు నిర్ణయించారు. అయితే ఇప్పటికే విజయనగరం మున్సిపాలిటీ ప్రజలకు తగినంత నీటిని అందించలేకపోతున్నారు. ఈపరి స్థితిలో విమానాశ్ర యానికి నీరు అందించడం సమస్యాత్మకం కానుంది.

● అనుబంధ పరిశ్రమలు..

అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం వద్ద అనుబంధ పరిశ్రమలు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. విమానయాన తయారీ పరిశ్రమల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విమానయాన పరిశోధన-అభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ప్రయోగశాలను పత్యేకంగా ఏర్పాటు చేస్తారు. అలాగే పౌర విమానయాన సిబ్బంది శిక్షణా కేంద్రం, ప్రయాణీకులకు వినోద కార్యక్రమాల ఏర్పాట్లు చేస్తారు. విమానాశ్రయంలో పని చేస్తున్న సిబ్బంది పిల్లల కోసం పౌరవిమానయాన విద్యా సంస్థ, సమావేశ మందిరం, మల్టీమోడల్ కాంప్లెక్సులు, ఎగ్జిబిషన్‌లు, లాజిస్టిక్ నిర్మాణాలుచేపట్టనున్నారు. వీటి కోసం ప్రత్యేకంగా 600 ఎకరాలు కేటాయించాలని భావిస్తున్నారు.

పెళ్లి కాదనే..

చూస్తున్నారు. పెళ్లిచూపులకు పలువురు వచ్చినా తర్వాత అనుకూలత తెలపడం లేదు. తరచూ ఇలా జరుగుతుండటంతో మానసికంగా ఇబ్బంది పడింది. తనకు ఇక పెళ్లి కాదన్న ఆవేదనతో ఉన్న ఆమె మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు పొలంప నుల్లో ఉన్న సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. సాయంత్రం ఇంటికి చేరిన సమయంలో కుమార్తె వాంతులు చేసుకోవడా న్ని గమనించిన తల్లిదండ్రులు ఏం జరిగిందని ప్రశ్నిం చారు. పురుగు మందు తాగనని చెప్పడంతో వెంటనే ఎస్.కోట సీహెచ్‌సీ తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో వైద్యులు ప్రథమ చికిత్స చేస్తుండ గానే దేవి ప్రాణాలు విడిచింది. తండ్రి సత్తిబాబు ఫిర్యాదుతో ఎస్ఐ మారూఫ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిగురించిన ఆశ

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

తెలుగుదేశం పార్టీ ఎన్నికల వాగ్దానాల్లో చెప్పిన నిరుద్యోగ భృతిని ఆచరణలో పెట్టే దిశగా ఆలోచన చేస్తోంది. ఇన్నాళ్లూ జాప్యం చేస్తూ వచ్చిన ప్రభుత్వం ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకూడదని భావి స్తోంది. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కూడా ప్రధానంగా ఈ అంశంపై చర్చించినట్టు సమాచారం. ఈ వార్తలన్నీ మీడియాలో విస్తృతంగా ప్రచారం అవుతుండడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. తమకు కూడా నెలకు ఎంతకొంత భృతి వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అమలు కోసం ఎదురుచూస్తున్నారు. కాగా అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ఎన్నికల హామీ అమలు చేయకపో వడాన్ని ప్రతిపక్షం ఎత్తిచూపినప్పుడల్లా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను చెబుతూ వచ్చింది. చివరకు నంద్యాల ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగ భృతిని వైసీపీ ప్రధానాస్త్రంగా చేసుకుంది. దీంతో ప్రభుత్వం స్పందించి ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. మరోవైపు సాధారణ ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి. అవసరమైతే ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిరుద్యోగులకు ఇచ్చిన భృతి హామీ నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. కొద్దిరోజుల కిందట మంత్రి వర్గంలో కూడా చర్చకు వచ్చింది. దీనికితోడు ప్రతిపక్షం నేతలంతా నిరుద్యోగుల గోడు పట్టని చంద్రబాబు అంటూ తరచూ విమర్శలు సంధిస్తున్నారు. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో ఈ అంశంపై వారు పదేపదే విమర్శించారు. దీంతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. నిరుద్యోగ భృతిపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని మంత్రి వర్గం భావించింది. త్వరలోనే నిరుద్యోగ భృతి ప్రకటన చేస్తామని ముఖ్యమంత్రి నోట వెలువడింది. అయితే మార్గదర్శకాలు ఇంకా విడుదల కాలేదు. తుది కసరత్తులో ప్రభుత్వం నిమగ్న మైంది.

ఎప్పటి నుంచి భృతి అమల్లోకి వస్తుందన్నది ఇంకా తేలలేదు. అలాగే విద్యార్హతలను బట్టి భృతి ఉంటుం దా! అనేది స్పష్టంచేయాల్సి ఉంది. అలా అయితే పదో తరగతి, ఇంటర్. డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, బీఈడీ, సెకెండరీ గ్రేడ్ ఇలా అనేక విభాగాలు ఉన్నాయి. ఎవరికి ఏ విధంగా భృతి అందిస్తారు అన్నది స్పష్టం చేయాల్సి ఉంది. లేదా టెక్నికల్, నాన్ టెక్నికల్ కేడర్‌లుగా తీసుకుంటారా అన్నది ప్రభుత్వం ఇంకా నిర్ణయించాల్సి ఉంది. అలాగే ఏ కేడర్‌కు ఎంత మొత్తంలో భృతి ప్రకటించాలన్నది కూడా ప్రభుత్వం నిర్ణయానికి రావాల్సి ఉంది. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గుర్తెరిగి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. తర్వాత ప్రభుత్వం ఏదొచ్చినా అమలు చేసేలా మార్గద ర్శకాలు రూపొందించాలి.

విధి విధానాలే తరువాయి

నిరుద్యోగ యువత వివరాలు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో ఉంటాయి. జిల్లా కేంద్రంలోని ఈ కార్యాలయంలో ఎస్సీ, బీసీ, ఓసీ అభ్యర్థులకు చెందిన వివరాలూ అందుబాటులో ఉన్నాయి. గిరిజన నిరుద్యోగులకు సంబంధించిన వివరాలు ఐటీడీఏలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో నమోదవుతున్నాయి. ప్రభుత్వం నిరుద్యోగ భృతి అందించే ప్రయత్నంలో ఉన్న కారణంగా ఉపాధి కార్యాలయాల్లోని సిబ్బంది నిరుద్యోయువతకు సంబంధించిన వివరాలు క్రోడీకరిస్తున్నారు. జాబితా సిద్ధం చేస్తున్నారు. ఇంతరకు రిజిస్టర్ అయిన వారు ఏం చేస్తున్నారనేది కూడా ఆరా తీస్తున్నారు.

కుప్పలు తెప్పలుగా..

ప్రభుత్వం నిరుద్యోగ భృతి అందించేందుకు ఆలోచి స్తున్న నేపథ్యంలో నిరుద్యోగుల్లో ఆశలు పుట్టాయి. ఇప్పటివరకు ఉపాధి కార్యాలయంలో పేరు నమోదు చేసుకోని వారు.. రెన్యూవల్ చేసుకోని వారు కూడా తాజాగా కార్యాలయానికి క్యూ కడుతున్నారు. దీంతో ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం వద్ద రద్దీపెరిగింది. ఇదివరకు ప్రతి రోజు 15 మంది అభ్యర్థులు రావటం గగనంగా ఉండేది. ఇప్పుడు రెండు రెట్లు అభ్యర్థులు హాజరవుతున్నారు. 45 నుంచి 50 మంది మంగళవారం హాజరు కావటం కనిపించింది.

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

ప్రభుత్వం తమకు ఇంతరకు ఎటువంటి ఆదేశాలూ జారీ చేయలేదు. కాని మీడియాలో వస్తున్న విషయాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్హతల వారీగా నిరుద్యోగ యువతకు సంబంధించిన వివరాలు సిద్ధం చేస్తున్నాం. రిజిస్టర్ చేసుకున్న యువతీ యువకుల పేర్లు, రిజిస్ట్రేషన్ సర్వీసు వంటి వివరాలను సిద్ధం చేస్తున్నాం.

- ఆర్‌వీఎస్ఎస్ రామలింగేశ్వరరావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి.

నిరుద్యోగులిలా	జిల్లా కేంద్రం	ఐటీడీఏ
గ్రాడ్యుయేషన్ వరకు	9,328	18000
బీఈడీ	3,086	555
డీఈడీ	1,020	345
డిప్లమో హోల్డర్లు	5,500	90
ఐటీఐ	6,300	200
జీఎన్ఎం/ఏఎన్ఎం	1,500	150


నిరుద్యోగుల్లో కులాల వారీగా తీసుకుంటే బీసీలు 39,740 మంది, ఎస్సీలు 11,180 మంది, ఎస్టీలు 26వేల మంది ఉన్నారు. వీరితో పాటు పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వారు విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. వీరు మరో 2500 మంది ఉన్నారు. జిల్లా కేంద్రంలో నమోదైన వారు 59,650 మంది, ఐటీడీఏ పరిధిలో 26వేల మంది, ఆంధ్రా యూనివర్సిటీలో 2500 మంది మొత్తంగా 88,150 మంది ఇంతవరకు కార్యాలయాల్లో నిరుద్యోగులుగా రిజిస్టరై ఉన్నారు. వీరు కాకుండా ఇపుడు భారీగా నమోదులు జరుగుతున్నాయి.

చికెన్ ధరలు



	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	85	75
విత్‌స్కిన్	140	125
స్కిన్‌లెస్	150	147

కోడి గుడ్లు (నెక్)



విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!



2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటిరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా


- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

```
F I E L K C U S Y E N O H
N P B C A G Z Q T T P F Y
G B N L R Z I Q D A I S Y
P O I F G O Y T E L O I V
R L G D I H C R O L J B Q
H E A E L Q B U G X I B X
H Y W V R O V Q S Q Y L I
Q S F O E A G M P F S Y Y
U L U S L N N I R Q N X A
M R Q W X F D I R O A C S
L T U L I P N E U A P E T
C K V C E X S U R M M X E
D A F F O D I L S D M S R
```

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. స్వభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? :
మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి



వక్తృత్వ పోటీలో విద్యార్థి ప్రతిభ

● రాష్ట్ర విభజన వరమా - శాపమా అంశంపై దివ్యకు ప్రథమం

● నేడు సీఎం చేతులమీదుగా బహుమతి ప్రదానం

మెరకముడిదాం: విజయనగరంలో జూలై నెలలో నిర్వహించిన రాష్ట్ర విభజన వరమా-శాపమా అన్న అంశంపై వక్తృత్వ పోటీలో మెరకముడిదాం మండలం ఉత్తరావల్లి పాఠశాల విద్యార్థిని కర్రి దివ్య ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో ఈమె బుధవారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు నుంచి బహుమతి అందుకోనున్నట్టు ఇన్‌చార్జి హెచ్‌ఎం జి.గౌరీప్రసాద్ విలేఖరులకు తెలిపారు. విద్యార్థిని ప్రతిభపై పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలో 13 జిల్లాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులు అందజేయనున్నారు.



విద్యార్థిని దివ్యతో ఉపాధ్యాయులు, సిబ్బంది

ఎంపీ గీతకు టీడీపీతో సంబంధం లేదు

● విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ జగదీష్, ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం/టౌన్: అరకు ఎంపీ కొత్తపల్లి గీతకు టీడీపీతో ఎటువంటి సంబంధం లేదని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు చెప్పారు. మంగళవారం పార్వతీపురం మున్సిపల్ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడారు. గీత ఎంపీగా ఎన్నికైన తరువాత పార్వతీపురం మున్సిపల్ సాధారణ సమావేశాలకు ఎక్స్‌ఆఫిసియో సభ్యురాలిగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు హాజరుకాలేదని తెలిపారు. కనీసం ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకు రావాల్సి ఉన్నా.. కొంతమంది ప్రతిపక్ష కౌన్సిలర్లు, ఎంపీ గీత వైసీపీతో తెగతెంపులు చేసుకొని, టీడీపీ సన్నిహిత్యంగా మెలుగు తున్నారని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నారని, బడుగు, బలహీన వర్గాలను అన్నివిధాలా ఆదుకుంటున్నట్టు స్పష్టం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా భయపడే ప్రసక్తే లేదన్నారు. అభివృద్ధి పనులకు ఎంపీ గీత నిధులు కేటాయించిన తరువాత మాట్లాడాలని సూచించారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

త్వరలో వసతిగృహాలు ప్రారంభిస్తాం

భోగాపురం: ఏపీ మోడల్ స్కూల్స్‌కు సంబంధించిన రాష్ట్ర మంత్రి అంగీకరించిన వెంటనే మోడల్ స్కూల్స్ వసతిగృహాలు ప్రారంభిస్తామని ఏపీ మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఇంజినీరు సి.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన భోగాపురం మోడల్ స్కూల్, వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో 163 మోడల్స్ స్కూల్స్‌కు గాను 160 మోడల్స్ స్కూల్స్ నిర్వహిస్తున్నారని, ఇప్పటివరకు సుమారు 30 మోడల్ స్కూల్స్‌లో వసతిగృహాలు ప్రారంభించినట్టు తెలిపారు. అలాగే సంబంధిత మంత్రి అంగీకరించిన వెంటనే 109 మోడల్స్ స్కూల్స్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. కొన్ని మోడల్స్ స్కూల్స్ వసతిగృహాల్లో సిబ్బంది నియామకాలు జరగాల్సి ఉందని, ప్రస్తుతం సమస్యలు పరిష్కరించేందుకు పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్స్ కన్వీనర్ కె.అప్పాజీరావు, ఎస్‌ఎస్‌ఏ సీనియర్ అసిస్టెంట్ రంగారావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్ సంధ్య, వైస్ ప్రిన్సిపల్ లోకలక్ష్మి పాల్గొన్నారు.


మోడల్ స్కూల్ వసతిగృహాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఎన్టీఆర్ జలసిరి బోర్లు పరిశీలన

పాతబగ్గాం (గజపతి నగరం రూరల్): నాబార్డు బృందం మంగళవారం సాయంత్రం పాతబగ్గాం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జలసిరి సోలార్ పంపుసెట్లను పరిశీలించారు. నాబార్డు ప్రతినిధి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సభ్యులు పర్యటించి, జలసిరి బోర్లు ఏ విధంగా ఏర్పాటు చేశారు. రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు పూర్తిస్థాయిలో మంజూరు చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే సోలార్ పంపుసెట్లపై ఆరా తీశారు. లబ్ధిదారుడు సంగంరెడ్డి ఆదినారాయణను జలసిరి బోరు వాడకంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు జిల్లా మేనేజర్ హరీష్, అసిస్టెంట్ మేనేజర్ ఎస్.మహంతి, ఏపీడీ చలం, ఈసీ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.


జలసిరి బోర్లను పరిశీలిస్తున్న నాబార్డు బృందం

కరాటే క్రీడాకారులకు ఆర్థిక సాయం

భోగాపురం: ముంబాయిలో ఈనెల 27న జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు మంగళవారం భోగాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్రోతు బంగార్రాజు, నాయకులు ఆర్థిక సాయం చేశారు. ఇటీవల విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో తూడెం పంచాయతీ బసవపాలెం గ్రామానికి చెందిన 19 మంది క్రీడాకారులు పాల్గొని, సత్తా చాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అయితే ముంబాయి వెళ్లేందుకు ఆర్థిక స్థోమత లేదు. విషయం తెలుసుకున్న ఎంపీపీ, నాయకులు రీసు రమణ, సూరప్పారావు, పైల రాము, నరసింహరెడ్డిలు కలిసి రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, కరాటే పోటీలో రాణించి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుంకర అప్పారావు, కోచ్ కామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎంపీపీ బంగార్రాజు, నాయకులు

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరం

● కలెక్టర్ వివేక్ యాదవ్ ● ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన

దాసన్నపేట: మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బందికి మరింత అవగాహన అవసరం అని కలెక్టర్ వివేక్ యాదవ్ చెప్పారు. పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి ఆహ్వానం మేరకు నెల్లిమర్ల మండలం సారిపల్లి వద్ద ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రానికి మంగళవారం కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బందికి ఇస్తున్న శిక్షణలో భాగంగా ఈ ప్రాంతంలో ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శిక్షణపై అవగాహన, పట్టుదల ఉన్న ప్రిన్సిపాల్ శిఖామణి సేవలు అభినందనీయమన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో సిబ్బంది శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ, ఫైరింగ్ రేంజ్ పీటీసీ శిక్షణార్థులకు, జిల్లా సిబ్బందికి అన్నివిధాలా అనుకూలంగా ఉంటుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి మాట్లాడుతూ, ఫైరింగ్ రేంజ్‌కు స్థలం అండిగిన వెంటనే కేటాయించిన కలెక్టర్ వివేక్ యాదవ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్తిరాజు, డీఎస్పీ పవన్‌కుమార్, ట్రాఫిక్ డీఎస్పీ రాజారావుతో పాటు సీఐలు, ఆర్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వివేక్ యాదవ్

గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3.60 కోట్లు

కలెక్టరేట్: కురుపాం, సాలూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి రూ.3.60 కోట్లు ఉపాధి నిధులు మంజూరు చేస్తూ.. మంగళవారం కలెక్టర్ వివేక్ యాదవ్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఒక్కో భవనానికి రూ.15 లక్షలు కేటాయించారు. కురుపాం నియోజకవర్గంలో కొమరాడ మండలం వన్నాం, ఉలిపిరి, చోళపదం పాలెం, కొమరాడ, జీఎల్ పురం మండలం గుమ్మలక్ష్మీపురం, పి.అమిటి, లక్కగూడ, బాలేశు గ్రామాలకు, కురుపాం మండలంలో గుమ్మ, నీలకంఠాపురం, గరుగుబిల్లి మండలంలో బీవీ పురం, దళాయివలస, కింకిడివరం, లఖనాపురం, జియ్యమ్మవలస, మండలంలో తురకనాయుడువలస, గవరంపేట, కుందరతిరువాడ, పెదమేరంగి, కుదుమ, లఖనాపురం, సాలూరు నియోజకవర్గంలో మెంటాడ మండలం పెదమేడపల్లి, మక్కువ మండలం కన్నంపేట, వెంకటభైరిపురం, పాచిపెంట మండలం పనుకువలస గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు చేశారు.

మూడేళ్లలో ఈఎస్ఐ విస్తృత ప్రగతి

మెరకముడిదాం: మూడేళ్లలో ఈఎస్ఐ విస్తృత ప్రగతి సాధించిందని, బీమాదారులకు మరిన్ని సేవలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఈఎస్ఐ బ్రాంచి మేనేజర్ పుచ్చల రమేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మెరకముడిదాంలో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఈఎస్ఐ బీమాదారుల సంఖ్య 2.3 కోట్లు నుంచి 3.10 లక్షలకు పెరిగిందని, సేవలు పొందుతున్నవారు 7.89 కోట్లు జనాభా నుంచి 12.2 కోట్లకు చేరిందన్నారు. నూతన ఈ-బిజ్ పోర్టల్ ద్వారా ఈఎస్ఐ సేవలు ప్రారంభించేందుకు సంస్థల నమోదు మరింత సులభతరం చేశామని, 11 ఈఎస్ఐ ప్రాంతాల్లో టెలీమెడిసిన్ సేవలు ప్రారంభించామని, దీనికి బీమాదారుడి గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉంటుందని తెలిపారు. అభియాన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమం ద్వారా ఈఎస్ఐ పరిధిలో బెడ్‌సీట్స్ వారంలో 7 రోజులు 7 రకాల రంగుల్లో వినియోగిస్తున్నట్టు చెప్పారు. అలాగే వయో వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక ఓపీ ఏర్పాటు చేశామని, 40 ఏళ్ల దాటిన కార్మికులకు ప్రతి ఏడాది వైద్యసేవలు అందిస్తున్నామని, 2016-17లో తెలంగాణలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు కార్మికుల పిల్లలకు ప్రత్యేక కోటాలో సీట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు.

ఇటీవల కాలంలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

చలో ఢిల్లీ వాల్ పోస్టర్ విడుదల

తెర్లాం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు యూటీఎఫ్ నాయకులు మరిశర్ల సింహాచలం నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మార్సీ భవనంలో చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధానం రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల న్యాయ సమ్మత కోర్కెలను పరిష్కరించాలన్నారు. 2006 డీఎస్సీ ఉపాధ్యాయులకు రావాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్‌లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శ్రీధర్, తవిటినాయుడు, గౌరీశంకర్ తదితరులు ఉన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణకు ప్రయత్నాలు

● ఆంధ్రాబ్యాంకు ఉద్యోగ సంఘం నాయకుడు సతీష్

బొబ్బిలి: బ్యాంకింగ్ సంస్కరణల ముసుగులో బ్యాంకులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తిప్పికొట్టాలని ఆంధ్రాబ్యాంకు ఉద్యోగ సంఘం నాయకుడు సతీష్ పిలుపునిచ్చారు. అఖిత భారత బ్యాంకు ఉద్యోగుల పిలుపు మేరకు మంగళవారం పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు సమ్మె పాటించారు. ఈ సందర్భంగా బ్యాంకుల వద్ద ధర్నా చేసి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించేందుకు కుట్ర జరుగుతుందని, ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతి ఒక్కరూ పోరాటాలు చేసేందుకు ముందు కురావాలన్నారు. ఎన్‌టీఏల వసూళ్లకు పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సులు అమలు చేయకుండా, రూ.13 లక్షల కోట్లు మొండి బకాయి వసూళ్లు చేసేందుకు తగిన చట్టాలు నిబంధనలు అమలుచేయాలని కోరారు. మొండి బకాయిల రద్దు, పునఃవ్యవస్థీకరణకు వ్యతిరేకిస్తున్నాం. అత్యంత ప్రమాదకరమైన ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు భద్రత కరువవు తుందని, బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వీర్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీలు, తొలగింపులు తదితర విషయాలు ఎఫ్‌ఆర్‌డీఐ చట్టంలో ఉంటాయని, ఇది అమలైతే ఉద్యోగులకు భద్రత కరువవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్, ఆంధ్రాబ్యాంకు, యూటీఐ బ్యాంకుల యూనియన్ నాయకులు మురళీ, శ్రీను, మోహన్, హైమావతి, చంద్రశేఖర్, సీఐటీయూ నాయకుడు రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రా బ్యాంకు ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

● ఖాతాదారుల ఇబ్బంది

రామభద్రపురం: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం, నష్టాల్లో ఉన్న బ్యాంకుల మూసివేత, నిరార్థక ఆస్తుల రైట్ ఆఫ్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మెలో భాగంగా మంగళవారం రామభద్రపురంలో గల బ్యాంకులు మూతపడ్డాయి. దీంతో ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన వారు నిరాశతో వెనుదిరిగారు. కోట్లాది రూపాయల లావాదేవీలు నిలిచిపోయాయి.



మూతపడిన స్టేట్ బ్యాంకు

నల్ల బెల్లం ధ్వంసం

పార్వతీపురం టౌన్: సారా తయారీకి ఉపయోగించే 2,268 కే జీల నల్ల బెల్లాన్ని ధ్వంసం చేసినట్టు ఎక్సైజ్ సీఐ ఎస్‌వీ జయ్‌కుమార్ తెలిపారు. పార్వతీపురం పట్టణ శివారులో రాళ్లగెడ్డ వద్ద మంగళవారం నల్ల బెల్లం బస్తాలను నీటిలో కలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలం ఒడిశాకు వ్యానులో 2,268 కేజీల నల్ల బెల్లం అక్రమంగా రవాణా అవుతుందన్నారు. గరుగుబిల్లి మండలం ఖడ్గవలస వద్ద వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. బెల్లాన్ని రవాణా చేస్తున్న కురుపాంకు చెందిన పొట్నూరు మధుసూదనరావు, వ్యాన్ డ్రైవర్ కె.కృష్ణకుమార్‌లను అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు.

మట్టి విగ్రహాల పంపిణీ

కృష్ణాపురం (బొబ్బిలి రూరల్): కృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు చుక్క శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఇప్పటికే పర్యావరణం కలుషితం కావడంతో సకాలంలో వర్షాలు కురవక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మట్టి విగ్రహాలకు పూజ చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. మట్టి విగ్రహాలతో పూజలు చేసుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాబా, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

ఆధునిక పద్ధతులతో అధిక లాభం



పెంట, కొండకెంగువ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తెర్లాం: ఆధునిక పద్ధతుల ద్వారా వరిపంట సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని ఆత్మ పీడీ ఆశాదేవి తెలిపారు. మంగళవారం కుసుమూరులో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో 25 ఎకరాలలో ఆధునిక పద్ధతుల ద్వారా వరిసాగు చేయాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించిన రైతులను మిగిలిన రైతులకు వివరించాలన్నారు. ముఖ్యంగా మిత్రపురుగులను సంరక్షించాలన్నారు. పీఎంకేఎస్‌వై పథకం ద్వారా రైతులు తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు సాగుచేసుకోవాలన్నారు. చెరకు వంటి పంటలను డిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేసుకుంటే ఎకరాకు 40 నుంచి 45 టన్నులు ఉత్పత్తి సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వ్యవసాయ ఉప సంచాలకురాలు భానులత, ఏవో బొత్స శ్రీనివాసరావు, ఆత్మ డీపీఎం జయలక్ష్మి, ఏటీఎం దివ్య, రైతులు పాల్గొన్నారు.

రామభద్రపురం: ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఖరీఫ్ వరి పంట ఆశాజనకంగా లేదని, వరినాట్లు వేసుకునే రైతులు మెలకువలు పాటించాలని రైతు శిక్షణ కేంద్రం ఏవో చంద్రకళ తెలిపారు. పొలం పిలుస్తోందిలో భాగంగా మంగళవారం కొండకెంగువ, ముచ్చెర్లవలస గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరినారు పోసి 60 రోజులు దాటిపోయిందని, ముదురు ఆకును నాటుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరు నుంచి ఎనిమిది మొనలు తీసుకుని దగ్గర దగ్గరగా నాటుకోవాలన్నారు. వ్యవసాయాధికారి అనురాధపండా మాట్లాడుతూ, వరినాట్లు వేసుకునే రైతు జింకును దమ్ములో వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సురేష్, పుష్పలత, ఎంపీఈవో గణపతి పాల్గొన్నారు.

పెంట(బొబ్బిలి రూరల్): ఖరీఫ్ సీజన్‌లో వరుసలో వేసిన వరిపంటతో అధిక దిగుబడి సాధించవచ్చునని ఏవో ఎం.శ్యాంసుందరరావు తెలిపారు. మంగళవారం పెంట గ్రామంలో ఖరీఫ్‌లో వరి అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరిలో కలుపు నివారణకు కొనేవీడార్ వినియోగించాలన్నారు. అదే విధంగా అజొల్లా వరి పంటకు వినియోగిస్తే యూరియా వాడకం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బి.జోగినాయుడు, ఎంపీఈవోలు నూకరాజు, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రాజు

సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమిద్దాం

రామభద్రపురం: ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా ఉన్న కంట్రీబ్యూటరీ పింఛన్ పథకాన్ని రద్దు చేసే వరకు ఉద్యమించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేసీ రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల భవిత కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల జీవితానికి భద్రత లేని సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, మండల నాయకులు రవికుమార్, రామారావు, బలరాంనాయుడు పాల్గొన్నారు.

అదనపు ఆదాయంపై అవగాహన సదస్సు


సదస్సులో మాట్లాడుతున్న సుజిత్ రెడ్డి

బొబ్బిలి రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ట్రాన్స్‌క్విక్ ఆర్గనైజర్ సుజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ డీలర్లకు అదనపు ఆదాయంపై డివిజన్ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎటువంటి డిపాజిట్ లేకుండా అదనపు ఆదాయం వనరులపై వివరించారు. సెల్ రీచార్జ్, మనీ ట్రాన్స్‌ఫర్, ఆర్టీసీ కొరియర్, న్యూస్‌పేపర్, టీవీ, మూవీ, అడ్వర్‌టైజ్‌మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై..

బొబ్బిలి రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమాజంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దళిత, బహుజన శ్రామక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్ తరాల సంక్షేమంపై సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2015లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, ఇందులో ముఖ్యంగా 17 లక్ష్యాలపై కేంద్ర ప్రభుత్వం సంతకం చేసిందన్నారు. ముఖ్యంగా పేదరికం నిర్మూలన, ఆకలి, ఆహార భద్రత, పౌష్టికాహారం పెంపుదల, సుస్థిర వ్యవసాయం, ఆరోగ్యకరమైన జీవితాన్ని సంక్షేమాన్ని పెంపొందించేలా చేయడం వంటి వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు అల్లాడ భాస్కరరావు, కోమటిపల్లి ఎంపీటీసీ పెంకి కల్పన, ఎంఈవో సీహెచ్ లక్ష్మణరావు, ఏపీఎం ఈశ్వరరావు, అల్లూరి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిట్టిబాబు

గ్యాస్ సమాచారం

ఈనెల 20న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 21న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- ఆనందో బ్రహ్మ
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- ప్రేమించే పనిలో ఉన్నా
శ్రీలక్ష్మి	- నేనే రాజు నేనే మంత్రి

మెట్ట కాలనీలో పారిశుధ్య పనులు

చీపురుపల్లి: పట్టణంలోని సంగువారి మెట్టకాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ మీసాల సరోజిని, జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడులు ఆదేశాల మేరకు పనులు చేస్తున్నట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. 40 మంది పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, 11 మంది ఉపాధి సిబ్బందితో కలిసి మంగళవారం పనులు చేపట్టారు. కాలనీలో 300 వరకు నివాసాలు ఉన్నాయి. అయితే పట్టణానికి శివారు ప్రాంతం కావడంతో పిచ్చి మొక్కలు, అపారిశుధ్యం మధ్య జీవనం సాగిస్తున్నామని గతంలో స్థానికులు టీడీపీ మండల అధ్యక్షుడు ఎంపీటీసీ రౌతు కామునాయుడుకి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించి ప్రజాప్రతినిధులు పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

ఆర్ఎంపీ, పీఎంపీల కష్టాలకు చెల్లు

గరివిడి: ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందని చీపురుపల్లి నియోజకవర్గం టీఎన్, సీపీపీ ప్రతినిధులు వి.రమేష్, సీహెచ్ పవన్‌కుమార్, కె.రమణ, డి.రమణ తెలిపారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు అందజేసి, చట్టపరమైన హక్కులు కల్పిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు. ప్రభుత్వం గుర్తింపు కోసం 40 ఏళ్లగా పోరాటాలు చేస్తున్నా.. సమస్యలు పరిష్కారం కాలేదని, తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పడం హర్షణీయమన్నారు. టీడీపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో 65 వేల మంది ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు మేలు చేకూరుతుందని వారు తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం

చీపురుపల్లి: మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవతమైంది. నెల్లిమర్ల మిమ్స్ వైద్యులు హాజరై, 680 మందికి వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజశేఖర్, ప్రియాంక, పార్థసారధి, లావణ్య, జ్యోతిర్మయి, శ్రీవిద్య, రజిత, సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు, ప్రతినిధులు రెడ్డి రమణ, ఎస్వీజీ శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సీతారామరాజు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదినం

చీపురుపల్లి: సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శులు ఎస్వీజి శ్రీనివాసరావు, కింతలి మధు తదితరులు పట్టణంలో బాపూజీ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

బదిలీ హెచ్‌ఎంకు సన్మానం

మెరకముడిదాం: బైరిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి, బదిలీపై వెళ్లిన గ్రంధి ఈశ్వరరావుకు మంగళవారం పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవమైన వృత్తి అని, ఒక వ్యక్తి ఎంతటి ఉన్నతమైన స్థానంలో ఉన్నా.. విద్య నేర్పిన గురువును గుర్తుపెట్టుకుంటారన్నారు. పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించిన ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరావుకు సర్పంచ్ కెంగువ ధనుంజయ, ఎంపీటీసీ పప్పల కృష్ణమూర్తి, బాదం శ్రీరామ్మూర్తి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నల్ల బెల్లం ధ్వంసం

పార్వతీపురం టౌన్: సారా తయారీకి ఉపయోగించే 2,268 కేజీల నల్ల బెల్లాన్ని ధ్వంసం చేసినట్టు ఎక్సైజ్ సీఐ ఎస్వీ జయ్‌కుమార్ తెలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలం ఒడిశాకు వ్యానులో 2,268 కేజీల నల్ల బెల్లం అక్రమంగా రవాణా అవుతుందన్నారు. గరుగుబిల్లి మండలం ఖడ్గవలస వద్ద వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు.

'గడిగెడ్డ' నుంచి సాగునీరు విడుదల

● రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే కిమిడి మృణాళిని

గుర్ల: ఫకీరుకిత్తలి గ్రామ సమీపంలో ఉన్న గడిగెడ్డ రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే కిమిడి మృణాళిని తెలిపారు. మంగళవారం ఆమె రిజర్వాయర్ నుంచి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నలుమూలల మండుటెండలో కాలిబాట తిరిగారు. ప్రాజెక్టు పరిస్థితులను, భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూముల ఆక్రమణ, కాలువల, రోడ్ల పరిస్థితులపై ఆరా తీశారు. ఈ ప్రాంతాన్ని సుందరంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటున్నట్టు తెలిపారు. అలాగే రిజర్వాయర్‌లో నీటి సామర్థ్యం పెంచాలని అధికారులకు సూచించారు.

గడిగెడ్డ అభివృద్ధి పనులతోపాటు వాగులో మట్టిని తవ్వించాని ఎమ్మెల్యే ఆదేశించారు. తోటపల్లి కాలువ నీటిని గడిగెడ్డకు చానల్‌కు మళ్లించేందుకు మంత్రితో మాట్లాడినట్టు తెలిపారు. కొండవాగులు ఆహ్లాదకరమైన కొండలు, పచ్చని చెట్లు, వాటర్ ఫాల్స్ ఉండడంతో ఈ ప్రాంతం పర్యాటకకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. అలాగే రిజర్వాయర్‌లో మత్స్య సంపద పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువల మరమ్మతులు, గెడ్డవాగు పెంపు, గట్టుపై రోడ్డు, కాలువులకు ఇరువైపులా రోడ్లు, మొక్కలు నాటటం, కాటేజీల సౌకర్యం తదితర వాటికి నివేదిక తయారు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

అనంతరం రిజర్వాయర్‌లో పూడికతీత పనులు చేపట్టాలని రైతులు కోరగా, దీనికి ఎమ్మెల్యే మృణాళిని స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు, నాయకులు కిరణ్‌కుమార్, పైల బలరాం, జమ్ము చినప్పలనాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే తనయుడు

గడిగెడ్డ రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు కిమిడి నాగార్జున ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నాయకులతో, రైతులతో సందడిగా గడిపారు. యువతకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు నాగార్జున తెలిపారు. పేదలకు అన్యాయం జరగకుండా ఆదుకుంటామని, రాజకీయాలు ముఖ్యం కాదని పేదలకు సేవ చేయడం తమ కుటుంబాలకు అలవాటు అన్నారు. కలవిడిగా తిరిగి రైతులను పరిచయం చేసుకుని, కష్టసుఃఖాలను అడిగి తెలుసుకున్నారు.



రిజర్వాయర్ ప్రాంతంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మృణాళిని, ప్రజాప్రతినిధులు

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

గుర్ల: వరి సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి ఎం.అనురాధ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగళ్లవలస, గుజ్జంగివలస గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దమ్ములో ఎకరాకు 10 కేజీల చొప్పున జింకు, సల్ఫేట్ వేసుకోవాలన్నారు. నీటి శాతం హెచ్చు, తగ్గుదల నిత్యం పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పొట్నూరు కూర్మారావు, గిరిప్రసాద్, నవీన్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: అధికారులు సూచనల ప్రకారం ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తే రైతుకు మేలు చేకూరుతుందని ఏవో కె.ఉమామహేశ్వరి తెలిపారు. మంగళవారం గెడ్డపువలస గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యవసాయ ప్రోత్సాహానికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీపై విత్తనాలు, యూరియాలు, పనిముట్లు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లంక గౌరి, రైతులు అప్పలనాయుడు, పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.



నాగళ్లవలసలో రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రోడ్డుకు మరమ్మతులు

గరివిడి: పట్టణంలో బీపీ కాలనీలో గల ప్రధాన రహదారి మరమ్మతు పనులు మంగళవారం సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వాకాడ శ్రీను, ఎస్ఎంఎస్ ఫెర్రో అల్లాయిస్ డైరెక్టర్ వాకాడా గోపిలు ప్రారంభించారు. ఇటీవల రోడ్డు దుస్థితిని స్థానికులు సహాయ్ స్వచ్ఛంద సంస్థ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన వాకాడ రూ.30 వేలు సొంత నిధులు వెచ్చించి, పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఉప్పు శ్రీను, కాలనీవాసులు ప్రకాశరావు మాస్టారు, కారు పెంటరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గరివిడి: కొండలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం గ్రామ సర్పంచ్ తాడ్డి భారతి సొంత నిధులతో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎంఈవో రామారావు మాట్లాడుతూ, దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్‌కేపీ కుమార్, నాయకుడు రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ భారతి, ఉపాధ్యాయులు

రూ.6.15 కోట్లతో మార్కెట్ యార్డు ఆధునికీకరణ

● ఏఎంసీ చైర్మన్ పేరిచర్ల సీతారామరాజు

చీపురుపల్లి: చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును రూ.6.15 కోట్లతో ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు ఏఎంసీ చైర్మన్ పేరిచర్ల సీతారామరాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. చీపురుపల్లి ఫైర్ స్టేషన్ వెనుక 7.49 ఎకరాల స్థలం కేటాయించారని, అన్ని హంగులతో నూతన మార్కెట్ యార్డు భవనం నిర్మిస్తున్నట్టు చెప్పారు. భవనం, గిడ్డంగుల నిర్మాణానికి సంబంధించి ఇంజినీరింగ్ అధికారులు చేసిన ప్లానింగ్ నివేదికను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్‌కు పంపించినట్టు తెలిపారు. ప్రస్తుతం దళారుల ప్రమేయం లేకపోవడంతో రైతులు లాభాలు పొందుతున్నారని, జీఎస్టీ వల్ల ఏఎంసీకి నష్టం వచ్చిందన్నారు. కార్యాలయం, చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది కొరత ఉందన్నారు. అనంతరం రైతు బజారును పరిశీలించారు.



రైతు బజారులో కూరగాయలు పరిశీలిస్తున్న చైర్మన్

డిగ్రీ అధ్యాపకుల నిరసన

చీపురుపల్లి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు మంగళవారం నిరసన తెలిపారు. దీనిలో భాగంగా 7వ పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని కోరుతూ విధులకు నల్లబ్యాడ్జీలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తాతారావు మాట్లాడుతూ, ఏఐఎఫ్‌యూసీటీవో ఆదేశాల మేరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యామని, పీఆర్సీ వేతన సంఘ సిఫార్సులు అమలు చేయాల్సి ఉన్న ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.



నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోగ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- ఆనందో బ్రహ్మ
విష్ణు	- ఫిదా
నటరాజ్	- ప్రతి క్షణం

ఆంధ్రజ్యోతి 13
బుధవారం 23 ఆగస్టు 2017
గజపతినగరం
। గజపతినగరం । దత్తిరాజేరు । బొండపల్లి । గంట్యాడ

మట్టి ప్రతిమలనే వినియోగించండి

దత్తిరాజేరు: వినాయక నవరాత్రుల్లో మట్టి విగ్రహాలనే వినియోగించాలని పెదమానాపురం, ఎస్.బూర్జివలస ఎస్ఐలు నాయుడు, రమేష్ నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షణకు అందరూ మట్టి గణపతులనే పూజించాలని తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా యువత ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రామాల్లో వినాయక ఉత్సవాల్లో బాణాసంచా సామగ్రిని పేల్చరాదని ముందస్తు అనుమతులు లేకుండా భారీ ఊరేగింపులు చేయరాదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు.

వర్షాలు పడక.. సాగు సాగక..!

● చుక్క చుక్క నీటిని ఒడిసి పట్టినా వర్షాధార గ్రామాల్లో తీరని కష్టాలు ● నాట్లు వేసుకునేందుకు అన్నదాత అవస్థలు

(గంట్యాడ) : చుక్క చుక్క నీటిని ఒడిసి పట్టినా వర్షాధార గ్రామాల్లో నాట్లు వేసేందుకు అన్నదాతలు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎక్కడ గొయ్యిలో నీరు ఉంటే అక్కడ నుంచి నీటిని తోడి ఉబాలు చేసేందుకు తరలిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మండలంలోని వర్షాధార గ్రామాల్లో పరిస్థితి చాలా విచిత్రంగా ఉంది. వర్షాలు పూర్తిస్థాయిలో కురవకపోవడంతో రైతులు నాట్లు వేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు వేసుకున్న నారు ముదిరిపోవడం, మరోవైపు నాట్లు వేసుకోవడానికి సమయం దాటిపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. గత నాలుగు రోజులు క్రితం అరకొరగా వర్షాలు కురవడంతో దమ్ము పెట్టుకోవడానికి నీరు చాలని పరిసితి. వరి నారు మడిలో నీరు ఉంటే దమ్ము మడిలో లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. ఈ పరిస్థితిలో కాస్త ఆర్థికంగా ఉన్న రైతులు ఎక్కడో చెరువులు, కాలువల్లో ఉన్న చుక్క చుక్క నీటిని ఆయిల్ ఇంజన్లతో తోడించి ఉబాలు వేసుకుంటున్నారు. పోనీఉబాలు వేసినా ఈ ఎండకు ఎండిపోతున్నాయి. మండలంలోని మొత్తం 5,800 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. ఇప్పటి వరకూ 1621 హెక్టార్లలో నాట్లు వేసుకున్నారు. ఇదంతా తాటిపూడి ఆయకట్టు కింద గ్రామాల్లో నాట్లువేసినట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. వర్షాధార గ్రామాల్లో 126 హెక్టార్లలో నాట్లు వేసుకోవడం జరిగింది. వరి నారు పోసుకుని దాదాపు 40 రోజులు కావస్తుంది. సాధారణంగా వరి నారు వేసుకున్న నెలరోజులు తరువాత నాట్లు వేసుకుంటే నారు ముదిరిపోతుంది. ఇది ఉడిస్తే దిగుబడి తగ్గుతుంది. ఈ నేపథ్యంలో ముదిరిన నారుతో నాట్లు వేసుకోవాలా? వద్దా అన్న గందరగోళంలో ఉన్నారు. మరోవైపు చెరువుల్లో కూడా చుక్క నీరు లేకపోవడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఈ నెలాఖరు వరకు నాట్లు వేసుకోవడానికి సమ యం ఉన్నట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నా రు. వారి లెక్క ప్రకారం ఇంకా వారం రోజులు మా త్రమే గడువు ఉంది. ఈలోగా వర్షాలు కురుస్తా యా? లేదా అనేది వరుణుడిపై ఆధారపడి ఉంది.


రామవరంలో ముదిరిన వరి నారు


నరవలో నాట్లు కోసం సిద్ధం చేసిన పొలాలు

ఇసుక దందా చేస్తే చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బి. శేషగిరిరావు

లోగిస(గజపతినగరంరూరల్): నిబంధనలు అతిక్రమించి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ బి. శేషగిరిరావు హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం మండలంలోని లోగిస గ్రామంలో వీఆర్వోలు, కార్యదర్శులు, పోలీసులతో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణాల కోసం ట్రాక్టరు ఇసుకను 3క్యూబిక్ మీటర్లు రూ.1500లకే విక్రయించాలని అంతకుమించి వసూళ్ళ చేస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలోని నదీపరివాహక ప్రాంతాల్లో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, పోలీసులు ఉంటారన్నారు. అనుమతులున్న ఇసుక రీచ్‌ల నుంచే ఇసుకను తరలించాలని తెలిపారు. అలాగే పంపుసెట్టు, వంతెనల వద్ద నుంచి ఇసుకను తరలిస్తే రూ.లక్ష జరిమానాతో పాటు రెండేళ్ల జైలుశిక్ష విధించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇసుకను నిల్వ చేసినట్లయితే ఇసుకతో పాటు దానికి సంబంధించిన స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమ్మనమ్మ, ఆర్ఐ, సంజీవరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల విలీనానికి నిరసనగా బంద్

గజపతినగరంరూరల్: జాతీయ బ్యాంకుల్లో కొన్ని ప్రైవేటు బ్యాంకులను విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మంగళవారం పట్టణంలో గల పలు ప్రభుత్వ బ్యాంకులకు చెందిన చెందిన ఉద్యోగస్తులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో బ్యాంకులు మూతపడడంతో ఖాతాదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఎస్‌బీఐలో కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు విలీనం చేయాలని ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని బ్యాంకు సిబ్బంది డిమాండ్ చేశారు.

పెంటశ్రీరాంపురానికి బస్సు సౌకర్యం


డిపో మేనేజరును కలిసిన పెంటశ్రీరాంపురం గ్రామస్తులు

గంట్యాడ : పెంటశ్రీరాంపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపటానికి ఆర్టీసీ ఎస్.కోట ఇన్‌చార్జి మేనేజరు వేణుగోపాలరావు చెప్పారని పెంటశ్రీరాంపురంకు చెందిన గుల్లిపల్లి జైపాల్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం డిపోలో కలిసి తమ సమస్యను విన్నవించామని దీంతో ఆయన స్పందించారు. ఎస్.కోట నుంచి పెంటశ్రీరాంపురం వచ్చి అక్కడ నుంచి విజయనగరంకు వెళ్తుందని తెలిపారు. ఒక ట్రిప్ విశాఖపట్నంకు కూడా తిరుగుతుందన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం బస్సును ఏర్పాటు చేశారని తెలియజేశారు.

అనుమతులు లేని వాహనాలు నడిపితే చర్యలు


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

గజపతినగరంరూరల్: ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా పాఠశాలలకు సంబంధించిన వాహనాలు నడిపితే చర్యలు తప్పవని సాలూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి పి.వి.గంగాధరరావు అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో పట్టణంలో గల పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సంబంధించిన వాహనాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి వాహనాల కాలపరిమితి, లైసెన్సులు, ఇన్సూరెన్స్ తదితర రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి.వరప్రసాద్, వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను అలవర్చుకోండి

ఎంపీడీవో ఎం.ప్రకాశరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బొండపల్లి : క్షేత్రస్థాయి సిబ్బంది సాంకేతికతను అలవర్చుకోవడం ద్వారా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు దోహదపడుతుందని ఎంపీడీవో ఎం. ప్రకాశరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఐదు మండలాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు జియోట్యాగింగ్ యాప్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకుంటే ఆయా రంగాలలో రాణించగలరని ఆయన స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల పారదర్శకంగా జరిగేందుకు జియో ట్యాగింగ్ యాప్ సహాయపడుతుందని శిక్షణ, మెళకువలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవిబాబు, బొండపల్లి, గజపతినగరం, దత్తిరాజేరు, మెంటాడ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

జల వనరులను కాపాడుకుందాం


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తాడ్డి జస్వంత్‌నాయుడు

గజపతినగరంరూరల్: నదులు, జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక దంత వైద్యుడు తాడ్డి జస్వంత్ నాయుడు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యార్థులకు, అధికారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నదులకు ఇరువైపులా కిలోమీటరు దూరంలో మొక్కలను నాటి ప్రకృతిని పరిరక్షించడంతో పాటు నదుల్లో గల జలవనరులను పరిరక్షించేలా ఈషా ఫౌండేషన్ సంస్థ శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

పట్టణంలో పారిశుధ్య పనులు

గజపతినగరంరూరల్: జీరోవేస్ట్ గ్రామ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీలో ఈవో సుగుణాకరరావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువీధుల్లో ఉన్న తడిచెత్త, పొడిచెత్తలను డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ చెత్తద్వారా వర్మీ కంపోస్టు ఎరువులను తయారుచేసి ఆ ఎరువులను కిలో 15 రూపాయలకు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి చెత్తను సేకరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

గజపతినగరంరూరల్: మాజీ కేంద్రమంత్రి, సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అభిమానులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు సబ్బి బంగార్రాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రేమసమాజంలో వేడుకలు నిర్వహించారు. పిల్లలకు పెన్నులు, స్వీట్లు పంచిపెట్టారు.

శ్రీవరి సాగుతో అధిక దిగుబడులు


వరినాట్లు నాటుతున్న దృశ్యం

దత్తిరాజేరు: శ్రీవరి సాగుద్వారా ఖరీఫ్‌లో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారిణి కె.గోవిందమ్మ తెలిపారు. సోమవారం ఇంగిలాపల్లి రైతు గవిడిశ్రీను పొలంలో వరుసలో వరినాట్లు వేయించారు. మొక్కల మధ్య దూరం సమాంతరంగా ఉండడంతో సూర్యరశ్మి గాలి వెలుతురు సక్రమంగా తగిలి వరి దుబ్బు ఏపుగా పెరుగుతుందన్నారు. చీడపీడల ఉధృతికూడా తక్కువగా ఉంటుందన్నారు. 3-5 రోజుల మధ్య కలుపు నివారణకు ఫైరజోసల్ఫాన్ 80-12 గ్రాములు 20 కిలోల ఇసుకలో చల్లితే కలుపును నివారించవచ్చన్నారు. వ్యవసాయాధికారుల సలహాలతో కలుపుమందులు ఎరువులు వినియోగించడం వల అధిక ఉత్పత్తి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వంట పాత్రలు పంపిణీ

బొండపల్లి : మండలంలోని కొండకిండాం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి సర్పంచ్ ముంజేటి పార్వతి కొనుగోలు చేసిన వంటపాత్రలను మంగళవారం జడ్పీటీసీ బాలాజీ, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణలు పంపిణీ చేశారు. గొట్లాం సెక్టారు సూపర్ వైజర్ వైవి గాయత్రి దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి డోల శంకరరావు, ముంజేటి గణపతిరావు, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషిచేయండి

నెల్లిమర్ల : నేషనల్ అచీవ్‌మెంట్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని మండల విద్యాశాఖాధికారి ఎ.కృష్ణారావు సూచించారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాల విద్యార్థులను ఏ కేటగిరీలోనికి తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. గుణాత్మక విద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు.

మట్టి ప్రతిమలే మేలు

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ


వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నెల్లిమర్ల : వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమల వినియోగంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని రామకృష్ణ సేవా సమితి ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ కన్వీనర్, జరజాపుపేట ఏపీజీవీబీ మేనేజర్ తిరుమలరాజు జగన్నాథరాజు అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరజాపుపేట, తామస్‌పేట, కొండపేట, కొండగుంపాం, నెల్లిమర్ల ప్రాంతాల్లో 2000 మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలను వినియోగించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రంగులు, రసాయనాలు పూసిన వినాయక ప్రతిమల నిమజ్జనం వల్ల చెరువులు, వాగులు, వంకలు, నదులు, వాతావరణం కలుషితమై ఎన్నో జీవ జాతులకు ప్రాణహాని ఏర్పడుతుందన్నారు. మనుషులకు కూడా కంటివ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు రంగులు, రసాయనాలు పూయని మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని కోరారు. దీనిపై యువకులు, విద్యావంతులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జగన్నాథరాజు సూచించారు. కార్యక్రమంలో జరజాపుపేట మాజీ సర్పంచ్ నల్లి సూరిబాబు, రిటైర్డ్ ఎంఈవో ఆరిపాక కృష్ణమాచారి, ఉపాధ్యాయుడు మద్దిల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు ఆదిరాజు

కాంగ్రెస్‌లోకి 40 కుటుంబాలు

నెల్లిమర్ల : మండలంలోని పూతికపేట గ్రామంలో వైసీపీకి చెందిన 40కుటుంబాల వారు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు సమక్షంలో మంగళవారం వీరంతా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తూలుగు నారాయణ కుటుంబానికి చెందిన తూలుగు వైకుంఠంనాయుడు, తూలుగు సీతంనాయుడుల ఆధ్వర్యంలో వీరంతా కాంగ్రెస్‌కు జై కొట్టారు. ఈ సందర్భంగా వైకుంఠంనాయుడు, సీతంనాయుడు మాట్లాడుతూ పూర్వీకుల నుంచి తమ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చాయని, గత సర్పంచ్ ఎన్నికల ముందు వైసీపీలో చేరామని, సర్పంచ్ పనితీరు నచ్చక తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరామని వివరించారు. కార్యక్రమంలో మొయిద సన్యాసిరావు కూడా పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించండి


వ్యాపారులకు సూచనలిస్తున్న హైవే అధికారులు

పూసపాటిరేగ : జాతీయరహదారికి చెందిన స్థలాల్లోని ఆక్రమణలు రెండు రోజుల్లో తొలగించాలని సంబంధిత అధికారులు మంగళవారం సూచించారు. కొద్దిరోజుల క్రితం హైవే వెంబడి ఆక్రమిత స్థలాలను గుర్తించి మార్కింగ్ చేయటం జరిగిందని, ఈ పరిధిలో అందరూ రెండు రోజుల్లో తొలగించాలని వారు తెలిపారు. ముఖ్యంగా పూసపాటిరేగ జంక్షన్‌లో చాలామంది హైవే స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు పెట్టుకున్నారన్నారు. వీరందరూ ఖాళీ చేయాలని చెప్పారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న కూడళ్లలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకుగాను ఆక్రమణలు తొలగిస్తున్నట్టు తెలిపారు. పూసపాటిరేగ జంక్షన్‌తోపాటు ఇతర చోట్ల కూడా ఆక్రమణలను తెలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకుగాను వీరందరికీ రెండు రోజుల గడువు ఇచ్చినట్టు తెలిపారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణ

కోనయ్యపాలెం (పూసపాటిరేగ): కోనయ్యపాలెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు వరిపంటపై యాజమాన్య పద్ధతులను ఎంఈవో ఎ.శ్రీనివాస్ తెలిపారు. వరిలో సూక్ష్మపోషకాల లోపం కారణంగా రైతులు ఎదుర్కొనే సమస్యలు, వీటి నివారణ మార్గాలను రైతులకు తెలిపారు. అలాగే వరి మడుల్లో కాలిబాటల వల్ల కలిగే ప్రయోజనాలు, ఇవి ఏ విధంగా అమర్చుకోవాలనే విషయాలపై వివరించారు. మండలంలో ఎరువులు, విత్తనాలు బయోమెట్రిక్ విధానం ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు. వరిలో కార్యక్రమంలో సూక్ష్మపోషకాలైన జింక్, జిప్సం, బోరాన్‌లను శతశాతం రాయితీపై రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలక్ష్మి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

గో సంరక్షణ అందరి బాధ్యత

భోగాపురం : గో సంరక్షణకు ప్రతీ ఒక్కరూ బాధ్యత వహించాలని ఏపీ గోసంరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం తహసీల్దారు లక్ష్మారెడ్డి అధ్యక్షతన జంతు సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవధ నిషేధం, గోవులను వాహనాల్లో తరలిస్తే ఎటువంటి నిబంధనలు పాటించాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అంతకు ముందు గోసంరక్షణకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రామారావు, ఎస్ఐ సుంకర అప్పారావు, పశువైద్య అధికారి రామరాజు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత సాధనలో చిట్టి గురువులు కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో కృష్ణారావు

నెల్లిమర్ల : అక్షరాస్యత సాధనలో చిట్టి గురువులు కీలకం కావాలని మండల విద్యాశాఖాధికారి ఎ.కృష్ణారావు అన్నారు. మంగళవారం సారిపల్లి ఉన్నత పాఠశాలలో చిట్టి గురువులు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత సాధనలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని సూచించారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను అక్షరాస్యులుగా మార్చాల్సిన బాధ్యత చిన్నారులపైనే ఉందని చెప్పారు. సారిపల్లి గ్రామాన్ని శత శాతం అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దడంలో చిన్నారులతో పాటు ఉపాధ్యాయులు, విద్యావంతులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నెల్లిమర్ల సీహెచ్‌సీ ఛైర్మన్ బోనుమహంతి ఆదినారాయణ, రామతీర్థం పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు సారిపల్లి బాబూరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రాము, ఉపాధ్యాయులు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

సారిపల్లి ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం తీరు తెన్నులను ఎంఈఓ కృష్ణారావు పరిశీలించారు. వంటలను పరిశీలించారు. ఆహార పదార్థాలను తిని రుచి చూశారు. పాఠశాలలో విద్యార్థులందరూ మధ్యాహ్న భోజనం తినేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని సూచించారు. వంట చేసే స్థలంలో పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు.

ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్ఐ సునీత

కోనాడ(పూసపాటిరేగ): మండలంలో కోనాడలో మంగళవారం స్థానిక ఎక్సైజ్‌శాఖ అధికారులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ ఎస్ఐ సునీత మాట్లాడుతూ బెల్టుషాపుల నిర్వాహణ చట్టరీత్యా నేరమని, వీటిని ఎవరైనా నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా బెల్టు షాపులను నిర్వహిస్తే వెంటనే తమకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన దుకాణాల్లోనే మద్యం విక్రయాలు నిర్వహించాలన్నారు. బెల్టు షాపులను ప్రోత్సహించే మద్యం దుకాణాలపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కొత్తకొప్పెర్లలోని ప్రభుత్వ మద్యం దుకాణంవద్ద రోడ్డుపైనే వాహనాలను పెద్ద ఎత్తున నిలుపుదల చేయటం వల్ల ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు దంగా భూలోక, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సినిమాలు

నెల్లిమర్ల	
సాయిసుభద్ర :	లై
శ్రీనివాస :	జయ జానికి నాయక
పూసపాటిరేగ	
శ్రీసాయికృష్ణ :	నక్షత్రం
భోగాపురం	
శ్రీగోపాలకృష్ణ :	జయ జానికి నాయక


శిక్షణ ఇస్తున్న మాధురి

సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌పై శిక్షణ ముగింపు

కొత్తవలస: నరపాం కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌పై నిర్వహిస్తున్న శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఏపీ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణకు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీఆర్‌కే నరసింహరాజు, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్, ఐటీకి చెందిన మాధురి, కేఆర్‌జె కెన్నడీ హాజరయ్యారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

● పేదలకు ఎమ్మెల్యే సూచన

శృంగవరపుకోట: ధర్మవరం, సంతగైరమ్మపేట, మామిడిపల్లి, కాపుసోంపురం, ఎస్.కోట గ్రామాల్లో ఇళ్ల స్థలాలకు పేదలు దరఖాస్తులు చేసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సూచించారు. మంగళవారం ఆమె పుణ్యగిరి రోడ్డులోని సర్వేనెంబర్ 147లో స్థలాన్ని తహసీల్దార్ ఎం.అరుణకుమారితో కలిసి పరిశీలించారు. భూ వివరాలను సర్వేయర్ సన్యాసయ్య, ఆర్ఐ సన్యాసినాయుడు.. ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ ఇళ్లు అనే నినాదంతో పనిచేస్తోందన్నారు. ఎస్.కోట పరిధిలోని పేదలు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్నందున వారికి స్థలాలను కేటాయిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు.


పుణ్యగిరిరోడ్డులోని సర్వేనెంబర్ 147లో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

ఎస్టీ కళాశాల బాలుర వసతిగృహం సందర్శన

ఎస్.కోటని గిరిజన బాలుర వసతిగృహాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మంగళవారం సందర్శించారు. బియ్యం పరిశీలించారు. అందులో ధాన్యం, రాళ్లు ఎక్కువగా కనిపించడంతో వసతిగృహ సంక్షేమాధికారికి ఫోన్ చేశారు. ఇతను సెలవులో ఉన్నట్లు చెప్పగా, బియ్యాన్ని శుభ్రం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం జ్వరంతో బాధపడుతున్న ఇద్దరు విద్యార్థులను పరామర్శించారు. వసతిగృహం శుభ్రతగా లేకపోవడంతో.. పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.

కార్యక్రమాల్లో ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మి, సర్పంచ్ అంబటి లక్ష్మి, వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, బుగత వెంకటేశ్వరరావు, జీఎస్ నాయుడు, రాయవరపు చంద్రశేఖర్, కొఇదం మల్లేశ్వరరావు, బర్మాకాలనీ సాయి తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న బీమా తక్షణసాయం అందజేస్తున్న ఏపీఎం

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత

వేపాడ: సోంపురం గ్రామానికి చెందిన గొర్రుపాటి తమ్మినాయుడు (56)సోమవారం మృతిచెందగా.. ఆయన కుటుంబసభ్యులకు చంద్రన్నబీమా తక్షణసాయం రూ.5,000ను మంగళవారం అందజేసినట్లు వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ తెలిపారు. మిగతా పరిహారం నామినీ ఖాతాకు జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మురిపిండి గంగరాజు, మాజీ సర్పంచ్ పెదరామునాయుడు, వీవో ప్రెసిడెంట్ వెంకటలక్ష్మి, బీమామిత్ర తదితరులు పాల్గొన్నారు.

రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

కొత్తవలస: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని ఎంపీపీ పి.రాజన్న చెప్పారు. త్వరలోనే జాబితా అధికారికంగా విడుదల చేస్తామన్నారు.


అప్పన్నపాలెంలో చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

చిన్నారులకు ఎంఆర్ టీకాలు

కొత్తవలస రూరల్: వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని అప్పన్నపాలెం, తుమ్మికాపల్లి, చీడివలస, రామలింగపురం, వీరభద్రపురంలోని అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు ఎంఆర్ టీకా మంగళవారం వైద్య సిబ్బంది వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి వీవీబీ సుబ్రహ్మణ్యం, మాజీ వైస్ ఎంపీపీ తిక్కాన చినదేముడు, వైద్య సిబ్బంది ఎల్.సత్యారావు, ప్రసాద్, మనోరమ, శేషుకుమారి, ఏఎన్ఎంలు నాగమణి, అప్పలకొండ, కళావతి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, రేపు న్యాయవాదుల విధుల బహిష్కరణ

కొత్తవలస: కొత్తవలస కోర్టులో బుధ, గురువారాలలో విధులను బహిష్కరిస్తున్నట్లు న్యాయవాద సంఘం అధ్యక్షుడు కె.మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఏఎస్ గిరిబాబు తెలిపారు. హైకోర్టు ఈనెల 4న జారీ చేసిన సర్క్యులర్‌పై నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు మంగళవారం మేజిస్ట్రేట్‌కు వినతిపత్రం ఇచ్చామన్నారు.

నేడు వినాయక మట్టి విగ్రహాల పంపిణీ

కొత్తవలస: కొత్తవలసలోని బి.పేరిందేవి ఆసుపత్రి (శేఖర్ మెడికల్స్) వద్ద మట్టి వినాయక విగ్రహాలను, వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని పంపిణీ చేస్తున్నట్లు వాకర్స్ క్లబ్ ప్రతినిధి కె.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు.

ఎస్ఎఫ్ఐ గోడ పత్రిక విడుదల

కొత్తవలస రూరల్: విజయనగరంలో సెప్టెంబరు 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు కె.సన్యాసిపాత్రుడు, ఆర్.శ్రీను కోరారు. ఈ మేరకు మంగళవారం వారు కొత్తవలసలో గోడపత్రిక విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమావేశాలకు వివిధ జిల్లాల ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో జ్యోత్స్న, స్వాతి, రామలక్ష్మి, వినయ్‌భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

మొక్కలు నాటండి..పర్యావరణాన్ని పరిరక్షించండి

●ఎంపీపీ దాసరి లక్ష్మి


వల్లంపూడిలో మొక్క నాటుతున్న ఎంపీపీ లక్ష్మి

వేపాడ: మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని ఎంపీపీ దాసరి లక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె వల్లంపూడిలోని దబ్బిరాజుచెరువు గట్టుపై వెలుగుసంస్థ సమకూర్చిన మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చెట్లను నరికివేయడంతో కాలుష్యం పెరిగి మానవ మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, మానవాళిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సర్పంచ్ శానాపతి తాతారావు మాట్లాడుతూ మొక్కలు వృక్షాలుగా పెరిగే వరకు వాటిని కాపాడే బాధ్యతను చూసుకోవాలన్నారు. వెలుగు ఏపీఎం వెంకటరమణ మాట్లాడుతూ గుడివాడ, కుమ్మపల్లి, వీకేఆర్ పురం గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.లక్ష్మి, వేపాడ మాజీ సర్పంచ్ గుమ్మడి భారతి, నిరుజోగి ముత్యాలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఎన్నికల పరిశీలకురాలిగా ఎమ్మెల్యే

శృంగవరపుకోట: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల పరిశీలకులుగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని టీడీపీ అధిష్ఠానం నియమించింది. దీంతో బుధవారం ఎమ్మెల్యే అక్కడకు వెళ్లనున్నారు. 29, 30 వార్డులను తాను పర్యవేక్షించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ వార్డుల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానన్నారు.

ఎస్సీలంటే అంత చులకనా?

శృంగవరపుకోట రూరల్: దళితులంటే ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమో మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలే చెబుతున్నాయని దళిత సంఘాల నియోజకవర్గ ప్రతినిధి అతవ ఉదయ్‌బాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన శివరామరాజు పేటలో విలేఖరులతో మాట్లాడారు. బాధ్యత కలిగిన మంత్రి దళితుల ఆత్మగౌరవం దెబ్బతినేవిధంగా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఆ మంత్రిని వెంటనే తొలగించాలని కోరారు. దళితుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు మానుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, రానున్న ఎన్నికల్లో తమ ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆయన వెంట గ్రామస్థులు, దళిత సంఘాల నాయకులు ఉన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఉదయ్‌భాస్కర్

మట్టి విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన

వేపాడ: సోంపురం జడ్పీ పాఠశాలలో మంగళవారం రంగుల వినాయక విగ్రహాలతో కలిగే నష్టాలనే అంశంపై విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. అనంతరం మట్టి విగ్రహాలతో కలిగే లాభాలపై ఉపాధ్యాయులు వారికి అవగాహన కల్పించారు. మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకరరావు, ఉపాధ్యాయుడు రవిశంకర్ పాల్గొన్నారు.


వ్యాచరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

టీడీపీ నేతల అండతోనే గంజాయి రవాణా

●వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం


విలేఖరులతో మాట్లాడుతున్న రొంగలి జగన్నాథం

శృంగవరపుకోట: తెలుగుదేశం నేతల అండతోనే ఎస్.కోట కేంద్రంగా గంజాయి రవాణా జరుగుతోందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ఆరోపించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గంజాయి రవాణా, భూ కుంభకోణాలతో ఎస్.కోట ఇమేజ్ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు.. సర్పంచ్‌లను డమ్మీలను చేసి.. జన్మభూమి కమిటీల పేరిట.. అనర్హులకు సంక్షేమ పథకాలను కేటాయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు దుళ్ల మహేష్, జగ్గుబాబు, షేక్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

చెరకు తోటచుట్టుల్లో రైతులు బిజీ

వేపాడ: వేపాడ మండలంలోని వివిధ గ్రామాల రైతులు చెరకు తోట చుట్టుల్లో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది వర్షాలు అనుకూలంగా ఉండడంతో చెరకు పంట ఆశాజనకంగా ఉంది. బానాది, ఎం.సింగవరం పెదగుడిపాల, భర్తవానిపాలెం, వల్లంపూడి, వేపాడ, వీలుపర్తి, దబ్బిరాజుపేట, ఆతవ తదితర గ్రామాల్లో చెరకు సాగు జరుగుతోంది. పంట కూడా ఏపుగా వస్తోంది. చుట్టులు వేసుకుంటే ఈదురు గాలులకు తోటలు పడిపోకుండా ఉంటాయని రైతులంటున్నారు.


సీతంపేటలో చెరకు తోట చుట్టు చేపడుతున్న రైతులు

సినిమాలు

శృంగవరపుకోట
శ్రీశ్రీనివాస--------------------లై
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస
శ్రీజయ-------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా-----------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి
జ్యోతి----------------ఆనందోబ్రహ్మ

బ్యాంకులు బంద్ : నిలిచిన ఆర్థిక లావాదేవీలు



బంద్ కారణంగా మూతపడిన స్టేట్‌బ్యాంకు

సాలూరు: బ్యాంకులను ప్రైవేటీకరణ చేసేలా ప్రభుత్వం సంస్కరణలు చేపడుతోందని నిరసిస్తూ మంగళవారం జాతీయ బ్యాంకుల అధికారులు బంద్ నిర్వహించారు. దీంతో పట్టణంలో సుమారు ఐదుకోట్ల రూపాయల మేర లావాదేవీలు నిలిచిపోయాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం సంస్కరణల బాట పడుతోందని, ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం

● మున్సిపల్ చైర్‌పర్సన్ విజయకుమారి



పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

సాలూరు: పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి అన్నారు. మంగళవారం డబ్బివీధి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన పౌష్టికాహారాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి అని తెలిపారు. ప్రస్తుతం జంక్‌ఫుడ్స్‌పై అందరూ మొగ్గుచూ పుతున్నారని, వాటి వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, హెచ్ఎం యు. విశాలాక్షి, నిమ్మాది తిరుపతిరావు, కౌన్సిలర్లు శ్యామల, మంగమ్మ, యుఎల్‌బీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ర్యాలీ



ర్యాలీలో చేస్తున్న తపాలా ఉద్యోగులు

సాలూరు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పట్టణ ప్రధాన రహదారిలో గ్రామీణ తపాలా ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలు, కమలేష్ చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలని, 8గంటల పని కల్పించి, గ్రామీణ తపాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. టార్గెట్ల పేరుతో వేధింపులకు గురిచేయొద్దని, పింఛన్ మంజూరు చేయాలని గ్రామీణ డాక్ సేవకులు కోరారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ

● వెలుగు ఏపీడీ సావిత్రి

పాచిపెంట: గిరిజనులు మొక్కలు పెంపకంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని వెలుగు ఐటీడీఏ ఏపీడీ కె.సావిత్రి అన్నారు. మంగళవారం మండలంలో గల గొట్టూరు పంచాయతీ కొత్తవలస గ్రామంలో గిరిజనులకు ఉచితంగా మామిడి మొక్కలు పంపిణీ చేశారు. మండలంలో గల కూనాం బందవలస, కుంతాం, గరిసిగుడ్డి, కొత్తవలస గ్రామాల్లో 24.60 ఎకరాల్లో మామిడి మొక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు 21 మంది రైతులకు 2070 మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కడియం నుంచి జీడి మొక్కలు కూడా తెప్పించి 23 ఎకరాల్లో వేయనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో సుందరరావు, మామిడి మొక్కల నర్సరీ సహాయ కులు సుబ్బరాజు, వెలుగు ఏపీఎం జయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారికి సన్మానం



వైద్యుడిని సన్మానిస్తున్న దృశ్యం

మెంటాడ: జిల్లా ఉత్తమ అధికారిగా ఎంపికైన చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నసీరుద్దీన్‌ను మంగళవారం పీహెచ్‌సీలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. రోగులకు మెరుగైన సేవలందించి 24 గంటలు అందుబాటులో నసీరుద్దీన్ ఉంటున్నారని ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ గెద్ద అన్నవరం కొనియాడారు. ఈ సందర్భంగా దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో చల్లపేట సర్పంచ్ శిరిపురం గురునాయుడు పల్లి సింహాద్రి, ఆరోగ్యమిత్ర జి.ప్రదీప్ యుడిసి పైడన్న పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిపై అవగాహన అవసరం

● వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు ప్రకాశ్



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పాచిపెంట: వరి విత్తనోత్పత్తులపై రైతులకు అవగాహన అవసరమని విజయనగరంకు చెందిన వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.ప్రకాశ్ తెలిపారు. మంగళవారం మండలంలో గల చెరకుపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనోత్పత్తి పథకంపై అవగాహన కల్పించారు. ఎంటీయు 1084, వరిరకం విత్తనోత్పత్తి పథకంలో భాగంగా 25 ఎకరాలు సాగు చేయడం జరిగిందన్నారు. వరిపంటలో వివిధ దశలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో ఏవో బి.గోవిందరావు, ఏఈవో ఆర్.హేమలత, ఎంపీఈవోలు విజయ్, లిఖిత, రైతులు పాల్గొన్నారు.

ముదురు నారు నాట్లు దగ్గరగా వేసుకోండి

మెంటాడ: వర్షాభావం వలన వరి నారు ముదిరితే వరినాట్లు దగ్గరగా వేసుకుంటే మంచి దిగుబడి వస్తుందని మండల వ్యవసాయాధికారి ఎల్.రాజశేఖర్ అన్నారు. మంగళవారం గుర్మువలసలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనారు ముదిరిపోతే వాడవలిసిన ఎరువుల కన్నా 10 నుంచి 20శాతం ఎరువులు మోతాదు మించి వాడాలన్నారు. విచక్షణా రహితంగా ఎరువులు వాడకూడదన్నారు. వరిగట్లపై వేసుకునే కందులకు జింకు సల్ఫేట్ రాయితీపై అందించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఈవో లోకేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో గిరిజనులకు ఆర్థిక స్వావలంబన

● వెలుగు ఏపీడీ సావిత్రి



కోడిపిల్లలను పరిశీలిస్తున్న ఏపీడీ సావిత్రి

సాలూరు రూరల్: పెరటికోళ్ల పెంపకంతో గిరిజనులకు ఆర్థిక స్వావలంబన కల్పించడానికి ప్రభుత్వం ఈ పథకం ఏర్పాటు చేసిందని వెలుగు ఏపీడీ జి. సావిత్రి అన్నారు. మంగళవారం బుట్టిగానివలస సమీపాన చొక్కాపు సీతమ్మ నిర్వహిస్తున్న పెరటి కోళ్ల పెంపకం యూనిట్‌ను ఆమె పరిశీలించారు. పెరటి కోళ్ల పెంపకంతో పౌష్టికాహారం వృద్ధితో పాటు గిరిజన మహిళలకు స్వయం ఉపాధికి దోహదం చేస్తుంద న్నారు. లబ్దిదారులతో 810 రూపాయలు కట్టించి 45 కోడిపిల్లల యూనిట్ అందించాలని ఏపీఎం జయమ్మ ను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో సీసీ పడాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సర్వేకు సిద్ధం కండి

సాలూరు రూరల్: జాతీయ సర్వేకు సంసిద్ధులు కావాలని పాచిపెంట ఎంఈవో పల్లి జోగారావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం సాలూరు మండలంలో మామిడిపల్లి, కందులపథం, కురుకూటి, కొత్తవలస, తోణాం, బాగువలస, బోరబంద పాచిపెంట మండలంలో పి. కోనవలస, కొత్తవలస, పాంచాళి, మాతుమూరు, సరాయివలస, వేటగానివలస, బడ్నాయికవలస, పి. కోనవలస గిరిజన గురుకుల స్కూల్ కాంప్లెక్స్‌ల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అవుట్ కమ్ అంశంపై టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి. కోనవలస స్కూల్ కాంప్లెక్స్‌లో ఆయన మాట్లాడారు. పుస్తక ఆధారంగా పాఠం బోధించడంతో ఆ పాఠం విద్యార్థికి పూర్తిగా అవగాహన అయ్యేలా శ్రద్ధ చూపాలన్నారు. ఇందుకు టీఎల్ఎం వినియోగించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ కె. శంకరరావు, ఉపాధ్యాయులు జీజే రత్నాకర్‌బాబు, ముత్యాలు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు శ్రద్ధగా చదవాలి

● ఐటీడీఏ డీడీ నారాయణుడు

సాలూరు రూరల్: విద్యార్థినులు శ్రద్ధగా చదవాలని ఐటీడీఏ డీడీ నారాయణుడు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడారు. ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థినులకు చదువుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. చదువుపై ధ్యాస పెంచాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. నిర్వహణ సజావుగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడు ఏవీ రమణను ఆదేశించారు. విద్యార్థుల భోజన, ఆరోగ్య విషయాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

ప్రకృతి వ్యవసాయం మేలు

● ఎఫ్‌టీసీ ఏడీ విజయ

సాలూరు రూరల్: ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగుబడులతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎఫ్‌టీసీ ఏడీ కె.విజయ పిలుపునిచ్చారు. మంగళవారం కందులపథంలో సాలూరు ఏడీ వి. వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రసాయనిక అవశేషాలు ఉండవన్నారు. భూసారం తగ్గదన్నారు. మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అంకితభావంతో పాఠశాల అభివృద్ధి

సాలూరు రూరల్: ఉపాధ్యాయుల్లో అంకితభావమే పాఠశాల అభివృద్ధికి దోహదం చేస్తుందని కందులపథం గ్రామ పెద్ద మద్ది బుచ్చయ్య అన్నారు. మంగళవారం బదిలీ అయిన ఉపాధ్యాయులు బొడెల విజయకుమార్, జి. సుజాత, బి. శరత్ సంతోష్‌లను గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఆ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల పనితీరును కొనియాడారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన పూజలు చేస్తున్న చైర్‌పర్సన్

సాలూరు: పట్టణంలోని పెదకోమటిపేటలో కాలువ అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి మంగళవారం శంకుస్థాపన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని అన్నివార్డులను సందర్శించి ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. లక్షలాది రూపాయల నిధులు కేటాయించి కాలువ, రోడ్లు, కల్వర్టుల అభివృద్ధి పనులు చేయిస్తున్నామన్నారు. కాలువ నిర్మాణానికి ముందుగా ఆక్రమణలు తొలగించి, మురుగు సమస్య లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.ఎం.నాయుడు, డీఈ సుధాకర్, కౌన్సిలర్ వాడాడ శోభారాణి, నిమ్మాది చిట్టి పాల్గొన్నారు.

పన్నులు చెల్లించకుంటే స్థలాలు స్వాధీనం

● మున్సిపల్ రెవెన్యూ అధికారి లక్ష్మి

సాలూరు: ఖాళీ స్థలాలకు పన్నులు చెల్లించకుంటే వాటిని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుంటుందని రెవెన్యూ అధికారి లక్ష్మి స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకున్నట్లు బోర్డులను ఏర్పాటు చేశారు. ఖాళీ స్థలాలను గుర్తించి స్థల యజమానులకు నోటీసులు జారీచేశామని, వారు స్పందించక పోవడంతో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ త్రినాధ, బిల్లు కలెక్టర్లు ఉన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 16న గ్యాస్‌బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, మామిడిపల్లి, పాచిపెంట వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	నేనే రాజు నేనే మంత్రి
శ్రీలక్ష్మి..	ఆనందో బ్రహ్మ
శ్రీరామ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	ఫిదా
సూర్యమహల్ ...	ప్రతిక్షణం

రూ.1500కే ట్రాక్టర్ ఇసుక

విజయనగరం రూరల్: ఇంటి నిర్మాణాలకు అవసరమైన ఇసుక తక్కువ ధరకు అందేలా చూస్తున్నామని తహసీల్దార్ తాడ్డి గోవిందరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ట్రాక్టర్ ఇసుక రూ.1500కే అందిస్తామన్నారు. విజయనగరం పట్టణానికి సంబంధించిన ఇంటి నిర్మాణదారులకు గజపతినగరం, గుర్ల, రీచ్‌ల నుంచి ఇసుక పొందవచ్చన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణాలకుఇసుక కావాల్సిన వారు పట్టణానికి సంబంధించి పురపాలక కమిషనర్ నుంచి లెటర్‌ను, గ్రామీణ ప్రాంతాల్లో కావాల్సినవారు తహసీల్దార్ నుంచి అనుమతి పత్రాన్ని పొంద వచ్చని చెప్పారు. ఇసుకను ఎక్కడైనా డంప్ చేసి అధిక రేట్లకు విక్రయించినట్టయితే రూ.లక్ష జరిమానాతో పాటు జైలుశిక్ష విధిస్తామన్నారు.



మాట్లాడుతున్న గోసంరక్షణ సమాఖ్య ప్రతినిధులు

అనధికార మాంస విక్రయాలపై చర్యలేవీ?

● గోసంరక్షణ సమాఖ్య పట్టణ అధ్యక్షుడు తంగేటి

దాసన్నపేట: పట్టణంలో అనధికార మాంసం విక్రయాలు ఎక్కువగా ఉన్నాయని, వాటి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గోసంరక్షణ సమాఖ్య పట్టణ అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నపల్లివీధిలోని సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ అధికారులు అలసత్వం వల్ల ఎక్కడకక్కడ ఈ షాపులు వెలుస్తున్నాయని, వాటి వ్యర్థాలను చెరువుల గట్లపై, కాలువల్లో పడేస్తున్నారన్నారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ దీనిపై పట్టించుకోవడం లేదని చెప్పారు. సమాఖ్య ప్రధానకార్యదర్శి రెడ్డిపల్లి రవిశంకర్ మాట్లాడుతూ పట్టణంలో సగానికిపైగా మాంసం దుకాణాలకు లైసెన్సులు లేవన్నారు. గుడి, బడి పక్కనే మాంసం విక్రయాలు చేస్తున్నారని తెలిపారు. త్వరలో బూత్ కమిటీలు ఏర్పాటు చేసి ఇటువంటి షాపులపై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సమావేశంలో సమాఖ్య ప్రతినిధులు ఎం.బాలకృష్ణ, ఎస్.పాపారావు, షకీల్, సి.బాలకృష్ణ, విద్యాసాగర్, నారాయణ స్వామీజీ, చంద్రశేఖర్, శ్రీను, బి.పైడితల్లి పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

దాసన్నపేట: ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి రేణుసింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు ముస్లిం మహిళలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని ఇచ్చేలా ఉందన్నారు. ఈ తీర్పు చారిత్రాత్మకమైనదని అభివర్ణించారు. ప్రధాని నరేంద్రమోదీ ముస్లిం మహిళలకు సమానత్వం కల్పించేలా ఈ ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసే విధంగా కృషి చేశారని తెలిపారు.

ఐఎంఐఎస్ వెబ్‌సైట్‌పై అవగాహన

విజయనగరం రూరల్: ఉపాధిహామీ క్షేత్రసహాయకులకు వారి ట్యాబ్‌ల్లో ఐఎంఐఎస్ వెబ్‌సైట్ పొందుపర్చి వినియోగించే విధానంపై మంగళవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్‌కార్యాలయంలో ఏపీడీలు ఇందిరారమణ, సత్యనారాయణలు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాల్లో దేశవ్యాప్తంగా విజయనగరం జిల్లా 489వ ర్యాంకులో ఉందన్నారు. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందని చెప్పారు. పూర్తయిన వారి వివరాలు వెబ్‌సైట్‌లో వెంటవెంటనే ఉంచాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారికి బిల్లులు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో భోగాపురం, విజయనగరం, నెల్లిమర్ల, డెంకాడ, గంట్యాడ మండలాలకు చెందిన ఉపాధి క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీలు

80 అడుగులు!



విస్తరించనున్న నాతవలస రహదారి

● విజయనగరం - నాతవలస రోడ్డు విస్తరణ
● భోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రత్యామ్నాయ రహదారి
● రూ.1.52 కోట్లు కేటాయింపు ● అక్టోబరులో పనులు ప్రారంభం

విజయనగరం టౌన్: భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రక్రియ ముందుకు కదులుతోంది. విజయనగరం పట్టణం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకి ఏ విధంగా రోడ్డు కనెక్టివిటీ పెంచాలన్న దానిపై మున్సిపాలిటీ ఇప్పటికే ఒక ప్రణాళిక సిద్ధం చేసింది. తక్కువ సమయంలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకునే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు రెండు రహదారులు ఏర్పాటు చేయాలని తొలుత నిర్ణయించారు. ఓ రహదారి విషయమై ఆర్అండ్‌బీ ఏర్పాట్లు చేస్తుండగా, రెండో రహ దారికి సంబంధించి మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పట్టణం మధ్యలోంచి ఈ రోడ్డును భోగాపురం ఎయిర్‌పోర్టునకు వెళ్లే నాతవలస రోడ్డుకి కలపడం ద్వారా ఆ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంలో మున్సిపల్ అధికారులు ఉన్నారు.

ఈ నేపథ్యంలోనే విజయనగరం నుంచి నాతవలస రహ దారికి సంబంధించి దాసన్నపేట రింగురోడ్డు, ఎఫ్‌సీఐ గొడౌన్ మీదుగా మున్సిపల్ పరిధి వరకూ కూడా 80 అడుగులతో విస్తరించాలని నిర్ణయించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం 150 అడుగుల వరకు రోడ్డు విస్తరించాల్సి ఉన్నప్పటికీ, తొలి దశలో 80అడుగులకు పరిమితమైంది. ఇందుకుగాను బీటీ రోడ్డు కోసం మున్సిపాలిటీ రూ.82 లక్షలు, సీసీ కాలువల నిమిత్తం రూ.70 లక్షలు కలిపి మొత్తంగా రూ.1.52 కోట్లు కేటాయించింది. రోడ్డు నిర్మాణంతో పాటు భూసేకరణ, నిర్మాణాల తొలగింపు, షిఫ్టింగ్ ఆఫ్ యుటిలిటీస్ (విద్యుత్ స్తంభాలు, కేబుల్స్, పైపులైన్లు) తదితరమైనవి మున్సిపల్ నిధుల నుంచే వ్యయం చేయనున్నారు.



విజయనగరం-నాతవలస రహదారి

త్వరలో పనులు ప్రారంభం

మున్సిపాలిటీ అభివృద్ధి చేయనున్న నాతవలస-విజయనగరం 80 అడుగుల రోడ్ల విస్తరణ పనులు అక్టోబరు నెలలో ప్రారంభం కానున్నట్టు తెలిసింది. అక్టోబరు 2న పట్టణంలోని పలు పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు వున్న నేపథ్యంలో అదే రోజు ఈరోడ్డు పనులకు శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. దాదాపు ఆరేడు నెలల కాలంలో ఈ రోడ్డు పూర్తయ్యేలా ఇప్పటికే ఒక ప్రణాళిక పూర్తయింది. భోగాపురం ఎయిర్‌పోర్టు కనెక్టవిటీకి విజయనగరం-నాతవలస రహదారిని విస్తరిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

గ్రీవెన్స్‌సెల్ వినతుల పరిష్కారానికి ప్రాధాన్యం

● మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

విజయనగరం టౌన్: మున్సిపల్ గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చిన వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ చెప్పారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌సెల్‌లో పలు వినతులు స్వీకరించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొత్త ఎల్‌ఈడీలు ఏర్పాటుతో పాటు, ప్రస్తుతమున్న ఎల్‌ఈడీలు వెలగకపోవడం, రోడ్లు, కాలువలు ఏర్పాటు, పార్కు స్థలాలకు ప్రహరీ నిర్మాణం తదితర సమస్యలపై ప్రజలు వినతులు ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో ఎల్‌ఈడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్నారు. కొత్త ఎల్‌ఈడీలు అవసరమైన చోట వేయనున్నామని తెలిపారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో పార్కులు, మున్సిపల్ స్థలాలకు ప్రహరీలు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రజాసమస్యలు తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారానికి గ్రీవెన్స్‌సెల్ ఉపయోగపడుతుందని కమిషనర్ కనక మహాలక్ష్మీ అన్నారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారుచేసి, పాలకవర్గం అనుమతితో వాటిని పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీఆర్‌వోలు శోభన్‌బాబు, హరిదాసు, సరోజిని, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



వినతులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

దాసన్నపేట: మెగాస్టార్ చిరంజీవి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు కె.హెచ్.వి.ఎ.నాయుడు అన్నారు. మంగళవారం చిరంజీవి 62వ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్నిథియేటర్లలో అభిమానుల నడుమ కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. పూల్‌బాగ్‌కాలనీ, పీవీజే నగర్‌లో 100మందిపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ ఎంతో మంది ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఎర్రి నాయుడు, పత్తిగళ్ల వెంకటరావు, బి.అప్పలనాయుడు. ఎస్.శ్రీను, బి.లోక్‌నాథ్, సంతోష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సమాచారం

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విజయనగరం టౌన్: పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం కోట వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలుగు యువత ప్రతినిధులు జి.సురేంద్ర, పి.మహేష్, పి.పైడిరాజులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, జడ్పీచైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే గీత, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ఎస్ఎన్ఎం రాజు, వీఎస్ ప్రసాద్‌లు పాల్గొంటారని మంగళవారం పేర్కొన్నారు. పట్టణవాసులు మట్టి విగ్రహాలనే పూజించాలని వారు కోరారు.

గుట్కా విక్రయదారుడి అరెస్టు

విజయనగరం క్రైం: పట్టణంలోని వన్ టౌన్ పరిధిలోని డక్కినివీధి వద్ద ఖైనీ, గుట్కాలు విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. డక్కినవీధికి చెందిన వాసు గత కొంత కాలంగా ఖైనీలు గుట్కాలు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి రూ.5వేలు విలువ చేసే ఖైనీలు, గుట్కాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే పోలీసుల దృష్టికి తీసుకువస్తే నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

లింగాకర్షక బుట్టలపై రైతులకు అవగాహన

శృంగవరపుకోట రూరల్: మండలంలోని మంగళవారం మండల వ్యవసాయధికారిణి నీలవేణి ఆధ్వర్యంలో చుక్కవానిపాలెం, ఆలుగబిల్లి, చామలాపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఈ మహరాజన్ పాల్గొని రైతులకు లింగార్షక బుట్టల వాడకంపై అవగాహన కల్పించారు. తద్వారా పంటలకు ఆశించే పురుగులను గుర్తించి నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ

జామి: జామిలో మంగళవారం ఘనంగా ముత్యాలమ్మ పండుగ నిర్వహించారు. భక్తులు ఆలయానికి వెళ్లి అమ్మవారికి పూజలు చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. రాత్రి ఘటాలతో అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

● గాజులరేగ, కొత్తపేటలో ఉట్టి సంబరం ● ఉత్సాహంగా పాల్గొన్న యువత ● ఆకట్టుకున్న రాధాకృష్ణుల వేషధారణలు

విజయనగరం టౌన్:పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారంతో ముగిశాయి. ఈనెల 14న ప్రారంభమైన వేడుకలు తొమ్మిది రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. గాజులరేగలోని యాదవవీధి, కొత్తపేట యాదవవీధిలో ఉట్టి సంబరం నిర్వహించారు. గాజులరేగ యాదవవీధిలో మధ్యాహ్నం 4.30గంటలకు వేడుకలు ప్రారంభమయ్యాయి. యాదవ సం ఘ నాయకులు మన్యాల కృష్ణ, ముచ్చి రామ లింగస్వామి, పల్లా అప్పలస్వామిలు శ్రీకృష్ణుని విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించి, ఉట్టి సంబరం జరిగే ప్రాంతానికి వెళ్లి ప్రారంభించారు. గంటసేపు యువత ఈ సంబరంలో పాల్గొన్నారు. అలాగే కొత్తపేట యాదవవీధి కోదండ రామాలయం వద్ద కూడా ఉట్టి సంబరం నిర్వహించారు. బొట్ట తమ్మయ్య కుమార్ యాదవ్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కొయ్యాన సన్యాసిరావు, బొట్టకుమార్, తదితరులు పాల్గొన్నారు.




కొత్తపేటలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న యాదవ సంఘ నాయకులు, గాజులరేగలో ఉట్టి కొడుతున్న యువత

గ్రామీణ వైద్యుల గుర్తింపుపై హర్షం

దాసన్నపేట:గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్స అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను ప్రభుత్వం గుర్తిస్తూ జీవో జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘ ప్రతినిధులు జి.చిరంజీవి, ఆర్.సూర్యనారాయణలు తెలిపారు. జీవో జారీ చేసిన సందర్భంగా పైడితల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఐ.గోపి, ఎ.ఎన్ శర్మ, నాగరాజు, పి.సంతోష్, ఎస్.గోపి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ



మొక్కలు నాటుతున్న సంస్థ సభ్యులు

దాసన్నపేట: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వ్యాట్ సంస్థ జిల్లా అధ్యక్షుడు నీటిపల్లి పృథ్వి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుద్‌హుద్ తుఫాన్ వల్ల జిల్లాలో మొక్కలు, చెట్లు నేలకొరిగాయన్నారు. దీనివల్ల వాతావరణంలో సమతుల్యత లోపించిందని చెప్పారు. అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మద్దిల సోంబాబు, సభ్యులు జయశ్రీ, శ్రావణి, ప్రసాద్, రోహిత్, భార్గవ్, పద్మ, కుమార్, యశ్వంత్, గురునాధ్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయజానకి నాయక, లై, అనబెల్

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	30,150-00
22 క్యారెట్లు	27,740-00
వెండి కిలో	40,500-00

ప్రణాళిక ప్రకారం క్రీడలు నిర్వహించండి

● డీఈవో అరుణకుమారి

కలెక్టరేట్:ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం క్రీడలు నిర్వహించాలని డీఈవో ఎస్.అరుణకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యాయామ ఉపాధ్యాయులు, డైరెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు ఆటలాడించాలన్నారు. గ్రిగ్స్‌కు వెళ్లవల్సిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని కోరారు. క్రీడల్లో జిల్లాకు మంచి పేరుతీసుకుని రావాల్సిన బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. క్రీడలు వల్ల విద్యార్థుల్లో మానసిక వికాసం పెరుగుతుందన్నారు. ఈ నెల 24 నుంచి వచ్చే నెల 6వ తేది వరకూ వివిధ క్రీడాపోటీలకు సంబంధించి ఎంపికలు ఉన్నాయని, అందుకు క్రీడల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను తయారు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా క్రీడా అధికారి, డిప్యూటీ డీఈవో, సిబ్బంది పాల్గొన్నారు

డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

దాసన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరంకుశ ధోరణి విడనాడి విభజన చట్టంలో అంశాలపై దృష్టి సారించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తానని హామీలిచ్చి విస్మరించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి కల్పిస్తానని హామీ ఇచ్చి మరిచారని తెలిపారు. సెప్టెంబరు 24,25 తేదీలలో నెల్లూరులో మహాసభలు నిర్వహిస్తున్నామని, జిల్లాల నుంచి నాయకులు, సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసభల్లో నిరుద్యోగం, విభజన చట్టంలో అంశాలు ప్రత్యేక హోదా, నిరుద్యోగ భృతి, యూత్ పాలసీ, పరిశ్రమల్లో ఉద్యోగాలు వంటి అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ మహేష్, కె.రామస్వామి, పి.మోహన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డీవైఎఫ్ఐ నాయకులు

విలీనానికి వ్యతిరేకంగా బ్యాంకుల మూసివేత

శృంగవరపుకోట:బ్యాంకుల్లో వాటాను ప్రభుత్వం విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ బ్యాంకులు మంగళవారం సమ్మె బాట పట్టాయి. దీంతో ఎస్.కోటలో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమ్మెలో బ్యాంకుల సంఘ కార్యదర్శి వెంకటేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

లక్కవరపుకోట : ఉద్యోగుల సమ్మెతో లక్కవరపుకోట లోని బ్యాంకులు మూతపడ్డాయి. వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు.

రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి

శృంగవరపుకోట రూరల్: రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె ధర్మవరంలో శ్మశానం అభివృద్ధి పనులకు పూజలు చేశారు. అంగన్‌వాడీలకు వంటపాత్రలు, గ్యాస్ స్టవ్‌లను అందించారు. ఈసందర్భంగా ఆమెను ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పేదలు గ్రామపెద్ద లగుడు తిరుపతి ఆధ్వర్యంలో కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మోడల్‌కాలనీ నిర్మించి త్వరలోనే అందజేస్తామని హామీ ఇవ్వండంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఈవోను నియమించాలని వినతిపత్రం అందించగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వెంకన్న, వైస్ ఎంపీపీ రమణాజీ, సర్పంచ్ గొర్లె దేముడు, నేతలు రాయవరపు చంద్రశేఖర్, ఇందుకూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల నిరసన

శృంగవరపుకోట : పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు మంగళవారం బ్లాక్‌డేను పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూజీసీ వేతన సవరణ జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొనగా, వీరికి విద్యార్థులు మద్దతిచ్చారు.

ఇళ్లకు దరఖాస్తు చేయండి

జామి: మండలంలో ఇళ్లు లేని పేదలు దరఖాస్తులు అందజేయాలని తహసీల్దార్ ఆనందరావు తెలిపారు. ఈ దరఖాస్తులు వీఆర్వోలకు నేరుగా అందజేయవచ్చన్నారు. వాటిని పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు. దరఖాస్తులను ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయంలో నింపుతామని జామి చైతన్య వేదిక సంస్థ అధ్యక్షుడు బూసర్ల రమణా తెలిపారు.

రూ.1500కే ట్రాక్టర్ ఇసుక

విజయనగరం రూరల్:ఇంటి నిర్మాణాలకు అవసరమైన ఇసుక తక్కువ ధరకు అందేలా చూస్తున్నామని తహసీల్దార్ తాడ్డి గోవిందరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ట్రాక్టర్ ఇసుక రూ.1500కే అందిస్తామన్నారు. విజయనగరం పట్టణానికి సంబంధించిన ఇంటి నిర్మాణదారులకు గజపతినగరం, గుర్ల, రీచ్‌ల నుంచి ఇసుక పొందవచ్చన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణాలకుఇసుక కావాల్సిన వారు పట్టణానికి సంబంధించి పురపాలక కమిషనర్ నుంచి లెటర్‌ను, గ్రామీణ ప్రాంతాల్లో కావాల్సినవారు తహసీల్దార్ నుంచి అనుమతి పత్రాన్ని పొంద వచ్చని చెప్పారు. ఇసుకను ఎక్కడైనా డంప్ చేసి అధిక రేట్లకు విక్రయించినట్టయితే రూ.లక్ష జరిమానాతో పాటు జైలుశిక్ష విధిస్తామన్నారు.



మాట్లాడుతున్న గోసంరక్షణ సమాఖ్య ప్రతినిధులు

అనధికార మాంస విక్రయాలపై చర్యలేవీ?

● గోసంరక్షణ సమాఖ్య పట్టణ అధ్యక్షుడు తంగేటి

దాసన్నపేట: పట్టణంలో అనధికార మాంసం విక్రయాలు ఎక్కువగా ఉన్నాయని, వాటి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గోసంరక్షణ సమాఖ్య పట్టణ అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నపల్లివీధిలోని సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ అధికారులు అలసత్వం వల్ల ఎక్కడకక్కడ ఈ షాపులు వెలుస్తున్నాయని, వాటి వ్యర్థాలను చెరువుల గట్లపై, కాలువల్లో పడేస్తున్నారన్నారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ దీనిపై పట్టించుకోవడం లేదని చెప్పారు. సమాఖ్య ప్రధానకార్యదర్శి రెడ్డిపల్లి రవిశంకర్ మాట్లాడుతూ పట్టణంలో సగానికిపైగా మాంసం దుకాణాలకు లైసెన్సులు లేవన్నారు. గుడి, బడి పక్కనే మాంసం విక్రయాలు చేస్తున్నారని తెలిపారు. త్వరలో బూత్ కమిటీలు ఏర్పాటు చేసి ఇటువంటి షాపులపై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సమావేశంలో సమాఖ్య ప్రతినిధులు ఎం.బాలకృష్ణ, ఎస్.పాపారావు, షకీల్, సి.బాలకృష్ణ, విద్యాసాగర్, నారాయణ స్వామీజీ, చంద్రశేఖర్, శ్రీను, బి.పైడితల్లి పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

దాసన్నపేట:ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి రేణుసింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు ముస్లిం మహిళలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని ఇచ్చేలా ఉందన్నారు. ఈ తీర్పు చారిత్రాత్మకమైనదని అభివర్ణించారు. ప్రధాని నరేంద్రమోదీ ముస్లిం మహిళలకు సమానత్వం కల్పించేలా ఈ త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసే విధంగా కృషి చేశారని తెలిపారు.

ఐఎంఐఎస్ వెబ్‌సైట్‌పై అవగాహన

విజయనగరం రూరల్:ఉపాధిహామీ క్షేత్రసహాయకులకు వారి ట్యాబ్‌ల్లో ఐఎంఐఎస్ వెబ్‌సైట్ పొందుపర్చి వినియోగించే విధానంపై మంగళవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్‌కార్యాలయంలో ఏపీడీలు ఇందిరారమణ, సత్యనారాయణలు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాల్లో దేశవ్యాప్తంగా విజయనగరం జిల్లా 489వ ర్యాంకులో ఉందన్నారు. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందని చెప్పారు. పూర్తయిన వారి వివరాలు వెబ్‌సైట్‌లో వెంటవెంటనే ఉంచాలన్నారు. మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తి చేసిన వారికి బిల్లులు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో భోగాపురం, విజయనగరం, నెల్లిమర్ల, డెంకాడ, గంట్యాడ మండలాలకు చెందిన ఉపాధి క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీలు

80 అడుగులు!

● విజయనగరం - నాతవలస రోడ్డు విస్తరణ
● భోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రత్యామ్నాయ రహదారి
● రూ.1.52 కోట్లు కేటాయింపు ● అక్టోబరులో పనులు ప్రారంభం



విస్తరించనున్న నాతవలస రహదారి

విజయనగరం టౌన్:భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రక్రియ ముందుకు కదులుతోంది. విజయనగరం పట్టణం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకి ఏ విధంగా రోడ్డు కనెక్టివిటీ పెంచాలన్న దానిపై మున్సిపాలిటీ ఇప్పటికే ఒక ప్రణాళిక సిద్ధం చేసింది. తక్కువ సమయంలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకునే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు రెండు రహదారులు ఏర్పాటు చేయాలని తొలుత నిర్ణయించారు. ఓ రహదారి విషయమై ఆర్‌అండ్‌బీ ఏర్పాట్లు చేస్తుండగా, రెండో రహ దారికి సంబంధించి మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పట్టణం మధ్యలోంచి ఈ రోడ్డును భోగాపురం ఎయిర్‌పోర్టునకు వెళ్లే నాతవలస రోడ్డుకి కలపడం ద్వారా ఆ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంలో మున్సిపల్ అధికారులు ఉన్నారు.



విజయనగరం-నాతవలస రహదారి

త్వరలో పనులు ప్రారంభం

మున్సిపాలిటీ అభివృద్ధి చేయనున్న నాతవలస-విజయనగరం 80 అడుగుల రోడ్ల విస్తరణ పనులు అక్టోబరు నెలలో ప్రారంభం కానున్నట్టు తెలిసింది. అక్టోబరు 2న పట్టణంలోని పలు పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు వున్న నేపథ్యంలో అదే రోజు ఈరోడ్డు పనులకు శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. దాదాపు ఆరేడు నెలల కాలంలో ఈ రోడ్డు పూర్తయ్యేలా ఇప్పటికే ఒక ప్రణాళిక పూర్తయింది. భోగాపురం ఎయిర్‌పోర్టు కనెక్టవిటీకి విజయనగరం-నాతవలస రహదారిని విస్తరిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఈ నేపథ్యంలోనే విజయనగరం నుంచి నాతవలస రహ దారికి సంబంధించి దాసన్నపేట రింగురోడ్డు, ఎఫ్‌సీఐ గొడౌన్ మీదుగా మున్సిపల్ పరిధి వరకూ కూడా 80 అడుగులతో విస్తరించాలని నిర్ణయించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం 150 అడుగుల వరకు రోడ్డు విస్తరించాల్సి ఉన్నప్పటికీ, తొలి దశలో 80అడుగులకు పరిమితమైంది. ఇందుకుగాను బీటీ రోడ్డు కోసం మున్సిపాలిటీ రూ.82 లక్షలు, సీసీ కాలువల నిమిత్తం రూ.70 లక్షలు కలిపి మొత్తంగా రూ.1.52 కోట్లు కేటాయించింది. రోడ్డు నిర్మాణంతో పాటు భూసేకరణ, నిర్మాణాల తొలగింపు, షిఫ్టింగ్ ఆఫ్ యుటిలిటీస్ (విద్యుత్ స్తంభాలు, కేబుల్స్, పైపులైన్లు) తదితరమైనవి మున్సిపల్ నిధుల నుంచే వ్యయం చేయనున్నారు.

గ్రీవెన్స్‌సెల్ వినతుల పరిష్కారానికి ప్రాధాన్యం

● మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

విజయనగరం టౌన్: మున్సిపల్ గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చిన వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ చెప్పారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌సెల్‌లో పలు వినతులు స్వీకరించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొత్త ఎల్‌ఈడీలు ఏర్పాటుతో పాటు, ప్రస్తుతమున్న ఎల్‌ఈడీలు వెలగకపోవడం, రోడ్లు, కాలువలు ఏర్పాటు, పార్కు స్థలాలకు ప్రహరీ నిర్మాణం తదితర సమస్యలపై ప్రజలు వినతులు ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో ఎల్‌ఈడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్నారు. కొత్త ఎల్‌ఈడీలు అవసరమైన చోట వేయనున్నామని తెలిపారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో పార్కులు, మున్సిపల్ స్థలాలకు ప్రహరీలు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రజాసమస్యలు తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారానికి గ్రీవెన్స్‌సెల్ ఉపయోగపడుతుందని కమిషనర్ కనక మహాలక్ష్మీ అన్నారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారుచేసి, పాలకవర్గం అనుమతితో వాటిని పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీఆర్‌వోలు శోభన్‌బాబు, హరిదాసు, సరోజిని, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



వినతులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

దాసన్నపేట: మెగాస్టార్ చిరంజీవి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు కె.హెచ్.వి.ఎ.నాయుడు అన్నారు. మంగళవారం చిరంజీవి 62వ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్నిథియేటర్లలో అభిమానుల నడుమ కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. పూల్‌బాగ్‌కాలనీ, పీవీజీ నగర్‌లో 100మందిపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ ఎంతో మంది ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఎర్రినాయుడు, పత్తిగళ్ల వెంకటరావు, బి.అప్పలనాయుడు. ఎస్.శ్రీను, బి.లోక్‌నాథ్, సంతోష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సమాచారం

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విజయనగరం టౌన్: పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం కోట వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలుగు యువత ప్రతినిధులు జి.సురేంద్ర, పి.మహేష్, పి.పైడిరాజులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, జడ్పీచైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే గీత, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ఎస్ఎన్ఎం రాజు, వీఎస్ ప్రసాద్‌లు పాల్గొంటారని మంగళవారం పేర్కొన్నారు. పట్టణవాసులు మట్టి విగ్రహాలనే పూజించాలని వారు కోరారు.

గుట్కా విక్రయదారుడి అరెస్టు

విజయనగరం క్రైం: పట్టణంలోని వన్‌టౌన్ పరిధిలోని డక్కినివీధి వద్ద ఖైనీ, గుట్కాలు విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. డక్కినవీధికి చెందిన వాసు గత కొంత కాలంగా ఖైనీలు గుట్కాలు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి రూ.5వేలు విలువ చేసే ఖైనీలు, గుట్కాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే పోలీసుల దృష్టికి తీసుకువస్తే నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.